
ఓం.

పండ్రెండు రాజుల కథలు.



అను

శ్రీ కృష్ణ బోధామృతము



గ్రంథకర్త:

వేదుల సత్యనారాయణశర్మగారు.



ప్రకాశకులు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్కుడిపో,

రాజమండ్రి.

మొదటికూర్పు.

1936

 [వెల 0-8-0

రాజమహేంద్రవరమున
శ్రీ ప్రభాసీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

వి ష య సూ చి క





పన్నెండు రాజులకథలు

ఇది చాలాపురాణ ప్రసిద్ధమగు పన్నెండుకథలుగల నైతిక గ్రంథము. ఇందలివస్తువు జనలోకముల హృదయాకర్షమైన భారతసంహితనుండి పరంపరాయమానముగా వచ్చుచున్న అమూల్యమైనైతిహాసకవృత్తిమైయున్నది. నరనారాయణులనఁదగు శ్రీకృష్ణపార్థులు స్వేచ్ఛావిహారులై యున్నపట్ల నిందలి కథావృత్తాంతమర్జునునకు కృష్ణభగవానుఁడు వాక్రుచ్చినట్లు దాహృతమైనది. శ్రీకృష్ణుడు మృషామానవవేషధారియగు పరమాత్మస్వరూపముగాను. పూర్వ బదరీవనవాసయోగ్యుఁడగుఁ బార్థుడు కేవలయోగముఁబ్రచాలించి ప్రకృతిశృంగారమున కియ్యకొను జీవాత్మస్వరూపమనియు మనము గ్రహించుకొన్న యెడల నిందు దాహృతమైయున్న కథావృత్తాంతమ తయు జీవాత్మ పరమాత్మసంబంధమగు కేవలవైరాగ్యోపదేశమనియుఁ బాఠకులకు బోధపడగలదు. దీనికే యచలసిద్ధాంతమని యుద్వైతశాస్త్రమనియు వేశ్వరతత్త్వనామధేయములున్నవి. నావిష్ణుః పృథ్వీపతీసర్వంవిష్ణుమయం జగత్తనియు ఇందలి పార్థభగవానుల వ్యక్తిస్వరూపములు రెండు జ్ఞానాత్మ పరమైయభేద్యవస్తువగు పరమార్థసిద్ధినిసుశకు ప్రబోధించుచున్నవి. జనసామాన్యమీయోగార్థము సంగ్రహించినిత్యనైమిత్తికకర్మానుష్ఠానముల కృతార్థులైనంత రపలించుము మోక్షసామ్రాజ్యమును సాధింతురుగాకయని నమ్ముచున్నాము పరమహంసలు క్షీరనీరముల వివరించు సూక్ష్మజ్ఞాన సంపన్నమగుటచే పాఠకమహాశయులు తమవిజ్ఞానా పూర్వకగా నిందలి శృంగారవైరాగ్యోపపత్తిని విచక్షించి తమవిద్యాభిభిలాషనుఁదీర్చి కొందురని పరిపూర్ణాభిప్రాయముతోఁ దీనిఁబ్రకటించియున్నాము. దేశభాషాభిమానులెల్లరీయత్నము మాసాహసమైయైనను మమ్మాదగురీతి ప్రోత్సహింతురని విశ్వసించి జనలోకమునకు సులభసాధ్యమగునట్లే కోరియందజేయుచున్నాము. బ్రహ్మకృపాహి కేవలమ్!

ఇట్లు

పాఠకవిధేయులు, ప్రకటన కర్తలు.

సుభద్రాసన్మానము.

(ధర్మయోగము)

తొల్లి ద్వాపరయుగంబున నిహాలోకంబునకు ద్వారములనఁదగి పరమార్థ సిద్ధికాలవాలములగు రెండుపట్నములు సూర్యచంద్రులట్లు విరాజిల్లుచుండును, ఇంద్రప్రస్థపురంబు సకలధర్మకోవిదులును విజ్ఞానమూర్తులునగు పంచపాండవులకు నివాసమై పురాణవిశిష్టినిగాంచిన పురవరము, ద్వారకానగరము విజ్ఞానాత్ముండును పరమేశ్వరస్వ స్వరూపహేతువును, హేతుజాతుండునగు శ్రీకృష్ణభగవానుని జన్మస్థానమై ముముక్షువులగు సాధువులకును. పరమార్థులగు దైవితానేకంబునకును సేవ్యమానమై భాగవతాత్మకమైన యైహిక తీర్థరాజమై తనరారుచుం చుండును. పరావతారుడగు కృష్ణభగవానుని జననీజనకులై పూజ్యతంగాంచిన పురాణదంపతులగు దేవకీదేవియు వసుదేవుండును నొక్కశుభ ముహూర్తంబున వచ్చి గోగోపరివేష్టితుండును సాధుజనానందసంధాయికుండును రుక్మిణ్యాది యిష్టభార్యా సుభోల్లాసియునగు నిజకుమారుని పూర్వసంసారికుసింగాంచి పితృపూజలంది సంతుష్టాంతరంగులై విశ్రమించియున్నతరిని శ్రీకృష్ణ భగవానుని నుద్దేశించి యిట్లువక్కాణించిరి "పుత్రా! మునిజనస్తోత్రపాత్రా! పాండవమధ్యముండగు పార్థుండు నిజసోదరుల ప్రతిజ్ఞా పరిపాలన మొనర్చి ధర్మనివృత్తిమొనర్చ యోగివేషంబున భూప్రదక్షిణము చేయుచు మార్గమధ్యమున మనపట్నము విచ్చేయుటయు నత్తరి నీస్నేహవశమున మనమందిరమున విడియించి నిజసోదరిచే పాదపూజలంది యీయుత్తమాంగిని కామించి భవదీయాజ్ఞానుసారముగా గుణభద్రియగు నిజసోదరియగు సుభద్రాదేవిని మక్కువబట్టి యర్థాంగ లక్ష్మిగా గ్రహించి మనయనుమతార్థముగా సింద్ర

పవిత్రమగు స్వస్థలికి దోడ్కొని పోవుటయు నింతకుబెద్దకాలపు వృత్తాంతమైనదికదా?

పరమాత్మస్వరూపముగు నీకన్ననో యైహికార్యములన్న నొక్కటే ధర్మచింతగాని సేరిమవిచక్షణ వితర్కింపవు మేమన్ననో కేవలమకికాంగులగు మూర్ఖాత్ములము కడుంగడువృద్ధులము కావునసంసారేచ్ఛ లేమముబట్టి యైహికముల వైపు దిగలాగుచున్నవి, పితృవాక్యపరిపాలనా దక్షుడవు కావున నీవృద్ధజననీ జనకుల నల్పసంతోషమున దీర్పనధిక సమర్థుండవు సుభద్ర తుదియాడుపుట్టువగుటచే నామెక్షేమము రసిసింతసింపమాహ్వాదయు మంపొంగి యపేక్షించుచున్నది. కావున నీవెట్లు మాకోర్కెచెల్లించి మమ్ముకృతార్థులం జేయుదువుకదా! అనిసుభద్రా దేవినిగాంచిరా దేవకీదేవి వసుదేవురీశ్వరు హెచ్చరించరి జననీజనకుల మన్నించి శ్రీకృష్ణుడు వారినుచిత సత్కారంబుల దేర్చి పంపించెను.

తదుపరి శ్రీకృష్ణ భగవాను డిట్లు తర్కించెను జీవియైహికార్థియగుటయే దుస్తరము. అంమజ్ఞానాజ్ఞాన విచక్షణాయుత్తమగు మానవజన్మ దుర్లభము పశువులు సహితము దారేషణ ధనేషణ పుత్రేషణమను నీషణత్రయమునేర్పి యైహికమగుజన్మ పావనముగా ప్రకృతి సాలభ్యమగు ప్రేమనుయ్యాలనూగి పరమానందము నొందుచుండెను గదా ఈశ్వరార్థినై నిజప్రేమలతలనలవరించి ఈమెహికకల్పతరువు జగత్తంతటవ పిపనద్దెశించు నాయిట్రియపరసంభాషణ డిష్టసల్లాపంబుల సంసారి కృత్యముల కాలక్షేపమొనర్చుట నొకచిద్విలాసమే యైనది కదా! ఈనిరతానందమునకు మూలమగుబంధు మర్యాదల స్వజనసంతృప్తి మొనర్పకుండుట బహుళదోషమేయగును పితృదేవోభవా మాతృదేవోభవా! ఆచార్యదేవోభవాయని పెద్దల యాదేశ మెట్లుదిక్కరింప నగును కావున మర్యాదార్థము తక్షణమే బయలు వెడలినా ముద్దుల

తో యోగక్షేమ వృత్తాంతంబుల నరయుట యేప్రధాన కర్తవ్యము.

అట్లు నిశ్చయించి తగునిష్టబంధువులతో పరివారంబుతో సేవసాయుక్తుండై యొక్క శుభ ముహూర్తంబున నుషఃకాలమున యదుశేఖరుండు ప్రయాణసన్నద్ధుండై పల్లెల పక్కణంబుల జనసీమల మునివాటికల యోగ్యాశ్రమముల విద్యానిలయంబులఁ బెక్కు దర్శించుచు నదీనదంబుల వనదుర్గమప్రదేశంబుల దాటుచు నంగలి ప్రకృతి సౌందర్యమున కబ్బురపాటందుచు ఘోరరాక్షసుల నుక్కడించుచూ, దుష్టవనమృగంబులఁ జెనలాదిచెదరొనర్చుచూ, సాధుయోగుల నిక్కట్లు బాపి యాశీర్వాదములందుచూ కతిపయదినప్రయాణంబుల నింద్రప్రస్థపురబాహ్యప్రదేశ ముత్సాహగతిని సమీపించెను.

ఆవృత్తాంతమింతపూర్వము వేగులు దెలుపవిని పురభేరులు పెనువిజయ ధ్వానములొనర్చెను. కాళహాలు ఢమరుకలని నాదము భూనభోంతరాళములఁ బ్రతిధ్వనించుచుండెను. పట్టణమాతయు మంగళతోరణములతో నలంకృతమయ్యెను. పురంధ్రులు సేసబ్రాలు జల్లుచుండిరి పాండవులా మంగళతూర్యరావముల సందడిని పురస్కరించుకొని సోదరులైదుగురు ద్రౌపదియు రథారూఢులై పరమాత్మస్వరూపమునకు సిద్ధస్వాగతమివ్వ బయలువెడలి యెదురేగి రాజోచిత సత్కారముల నిష్టసంతృప్తియొనర్చి శ్రీకృష్ణుని నిజపురంబునకుఁ దోడ్తెచ్చి యొకదివ్య మందిరంబున విడియించి సంతృప్తులైరి.

యాదవేయుఁడు పాండవులొసంగు మర్యాదలకమితానంద సంభరితాంతరంగుడై యుచితాసనాసీనుండై యున్నతరి తనమ్రోల గౌరవపురస్సరముగా నిలిచియున్న పాండవవీరుల మనమరలగాంచి బావా! ధర్మజా! అజాతశత్రుండవు. ధర్మమార్గానువర్తివి. నీపురజనంబునట్లనే సోదరులు గుణసంపన్నయగు ద్రౌపదియు కుంతీమతల్లియుఁ దక్కంగల యిష్టబంధువులు నాజ్ఞానువర్తులై నైతికతత్పరులై భవదీయచిత్తంబున

లరింతురేకదా! ఈతిబాధలులేక మీప్రజాసేవ్యము తృప్తికరమేయని యిష్టసల్లాపంబుల ధర్మరాజుతో ముచ్చటించి వాకొనిచ్చెను.

పాండవాగ్రజుండు భగవానుని పాదారవిందములకు బ్రణమిల్లి. ఓపరతత్త్వవేది! త్రిజగదధీనా! భవదీయులెరుంగని యర్థములే చతుర్దశ భువనంబుల వేరుగలవే! అయిన మానవస్వభావులపైన అల్పదయావిశేషమువర్షించి మాయుత్తరోత్తరజన్మ సార్థకమొనర్ప చెలిమైచుట్టమవై మహాప్రియుండవై మాకులపావనంబొనర్ప సంకల్పించు మహాతత్త్వవేది మ్రోల నైహికార్థినగు జనసామాన్యుండనేనెట్లు విశేషించి వక్కాణింప నేర్తును. భవదీయ దివ్యదర్శనభాగ్యంబున మాపూర్వకృత పాపలేశములు పరిహారమయ్యెను. మాపురజనుల పూర్వపుణ్యములు పండినవి. మీపాదపద్మములు యోగిజన హృదయపూతములై నేడు మాగృహసీమనలరారి పవిత్రభూతమొనర్చియున్నవి మహాత్ములూరక రారుగదా! అని సవినయముగా సదుత్తరమిచ్చి సుగంధపుష్పమాల్యాది లేపనంబులనతిథి సత్కారంబుల నొనర్చ సేవకుల నియోగించుటయును పాండవోత్తముల బంధుమర్యాదకిచ్చమెచ్చి యీశ్వరుండగు భగవానుం డిట్లని యెను!

పాండవాగ్రణీ! మేనమరదులారా! మీరెరింగినట్లు జ్ఞానకృతమునంగాక నురుక కంతయుగ్గడింప నగత్యమేల్పము భక్తితాత్పర్యతములెచ్చట తాండవించునో యట్టిదికదా చిద్విలాసమునకావాసముగా హృదయార్పితమగు స్వార్థమెచ్చట పరమార్థమునకై యవ్యాజము వినియుక్తమైన దోర్దైవాంశ సంభూతమచ్చట మెరుపుకాంతివలె నిపురుగప్పిననిప్పువలె వికసించుచుండునే యుండును మరియు సజ్జనహృదయంబులకెన్నటికి యభయమే మంత్రజపముగాక యద్భావంతద్భవతి యని వారిచిత్త ప్రతిబింబితమగు సున్నితపరమార్థమే సుజనహృదయములనెల్లప్పుడు జ్ఞానజ్యోతిర్మయాకారముగా వికాసము నొందుచునే

యున్నది మరియు నాపేర్మి నెచ్చెలియగు నర్జునుఁడు యోగతత్త్వ మెరుగునుగదా అని యిష్టసల్లాపంబు లొనర్చుటయుఁ గ్రమ్మరి పాండవ మధ్యమునుగాంచి పరిహాసముగా! నోయీ! తీర్థార్థవేదీ! నీవు క్షేత్ర మహాత్త్వములను స్వానుభవమొనర్చి తరించిన సిద్ధాత్ముండవు. ఏతత్ఫలముగా నిచ్చమెచ్చికదా మాతోఁబుట్టువు సుభద్రాదేవి నిన్నుఁ జేపట్టి కృతార్థురాలైనది. మాపితృవ్యులు భవదీయులగుటచే నింతకువచ్చు కారణమైనది అమ్మా! సుభద్రా! అక్క ద్రౌపదియు నత్తగారింటి యతతీ యుఁజిత్తమలరార భర్తృహృదయానువర్తినియై పతిసేవక హృదయరంజక కార్యములొనర్చి పారమార్థిక చింతనుండి బావల మఱదులఁదోలి యిల్లాండ్రిఁ బ్రేముఁడిగంతవేకదా!

పుట్టినింటికి మెట్టినింటికి వన్నెదెచ్చు నిల్లాలికి నిమొక్క ప్రదక్షిణ మొనర్చుట యీవిశాల మహీతలమెల్ల గ్రుమ్మరి పుణ్యతీర్థములు సేవించి ప్రసిద్ధదైవతా దర్శనమొనర్చు నంతటి మహాపుణ్యఫలసంధాయకము. అట్టియుత్తమ నారీత్వము నలవరించుకొని యుండునోకదా అని శ్రీకృష్ణుడు కుశలప్రశ్న పూర్వకముగా తోఁబుట్టువు సుభద్రను పల్కరించెను.

తదుపరి భగవానుండు వెంటఁగొని వచ్చిన దివ్యాభరణముల విశేష వస్త్రనికరంబుల, మణిమయాలంకారముల, పసపుకుంకుమ ఫలంబులనగు సరణసహితముగా సుభద్రాదేవికి సారెలొసంగి కుంతీదేవ్యాదుల కుచితలాంఛనములు సమర్పించి పాండవేయులకు విశేష బహుకృతులు సమర్పించి! ఆర్యా! నాప్రియానుజ సుభద్ర మీయింటికివచ్చి పెద్దకాలమయినది, మిమ్ముగాంచి పోవుటయు గాలవిలంబమ్యెను. కానమీరనుగ్రహించి నామన్నన ననుగ్రహించి మావృద్ధ జననీజనకులహృదయానంద మొనఁగూర్పుఁడుటను అమ్మా! సుభద్రా! మానవతులగు నారీమణులకు బాహ్యములగు వస్త్రరూపములకంటె పతి

వ్రత్యమే యైహికాముష్మిక సుఖసంధాయకము. గుణసంపన్న యగును. నారీరత్నము గతమున సువృత్తమై పూర్వోత్తరములగు దశావిశేషంబులు సహితము నుభయకులపవిత్రమై విరాజిల్లును. అని యుపదేశించి యొసంగెను

అట్లు పాండవుల భాగ్యగతిస్స్వయంవిష్ణుః అని యుధిష్ఠిరద్రౌపదులతో నాపూర్వ దివ్యాన్నంబుల నమృతపంచ భక్ష్యవిశేషంబుల భుజించి రుచుల వర్ణించి సరసగోష్ఠివినోదంబుల నాత్మప్రీతి గావించి సుగంధతాంబూల సత్కారంబులందియుండు నట్టి నర్జునుండేకాంతమ్మున శ్రీకృష్ణ భగవానునిఁ గాంచి నమస్కరించి జ్ఞానానందమయస్వరూపా! మోక్షదీపా! యోగముద్రఁ జాలించి మానవసంసారము నెట్లభిలషించి యుంటివో భవదీయులకు విశదమే కదా! సంసారక్లేశముల మాయావాగురుల లోకవంచకుల దిగద్రింగియున్న యీహీనస్థానమె గ్రీష్మరిలోక ఘోరతమగు శాశ్వతానందము నెట్లు బొంది యిహమును తరింపఁజాలుదునో యెఱింగి కృతార్థుఁడ నయ్యెదను. అని దీనుఁడగా వేఁడెను

శ్రీకృష్ణుఁడంత సంతుష్టాంతరంగుఁడై! వత్సా! హితార్థులగు వారికి ఆత్మస్వరూపమేవి దానముగు గురుప్రకదా! అట్టిదృఢచిత్తుండ వేయగుట నీశ్వరతత్త్వము నన్వేషించి రహస్య మెఱుంగఁగోరితివి. ఆనంద స్వభావమున కిచ్ఛామాత్రమే మోక్షఫలప్రదమగుచున్నది. భ్రమను తిరస్కరించుటయే విశ్వాసమైనది. అట్టిది గురుముఖశబ్దలగ్నమైనది కావున మోక్షమునకు సదుపదేశమే పరమావధియైనది. జ్ఞానశూన్యమగు బోధ జీవమున కంధకారమగ్నమగు నమూల్యవస్తువు. స్వయంప్రకాశమగు చిద్విలాసమంతస్థమైయుండియుఁ బహుప్రాయముఁడు. అజ్ఞాన జడజాతుల యంగవిశేషములవోలె స్వస్వభావమునగును నందమును మూఢుడనుభవింపలేడు. విజ్ఞానవేత్తలు గనులందలి మాలిన్యరత్నముల వలె తమ యాత్మపరిశోధను దీరిచి త్రమునందలి ప్రగాఢప్రేమానంద

ములు సంగ్రహించి యవిజీవికి అమూల్యాలంకారములుగా ధరించి
మోక్షవిజేతలయ్యెదరు. గురుశిష్యన్యాయమైన సద్భావద్వ స్వభావము
మిడియుంచుటచే నీకీపరమార్థము సిద్ధించినది. సిద్ధతత్త్వమునను వైరా
గ్యమేపునాది. కావున భక్తిప్రభావముననుము.

శిష్యా! అర్జునా! ఆనందమోక్షము ద్వాదశాంశలుగా వివరింప
నయ్యెను. ఆత్మనేవిశ్వాశము, పరప్రతిబింబితము, చింతానామకము,
విజ్ఞానాత్మకము, పూజాతిన్మయము, తేజోసంక్షిప్తి, శోద్ధనేవ, నిర్భిన్నము
జాప్యకము, యోగార్థ, సంయోగము' అచలబ్రహ్మానందమను ద్వాద
శవిదాకామతంబుల గుర్తెరింగి క్లేశసంసారి యుహాముతరించి పరమార్థ
వేదియగుచున్నాడు. ఆత్మానాత్మ విచక్షణలేని సన్నిహితమార్గమే
చిదానందమైనది ఆదియహంకారమునుకారసీనమై నిర్విచారసంపత్తు
లకాటపట్టగు దివ్యసూత్రము. జ్ఞానాత్ములగు మహాయోగులీ యచల
ద్వాదశసిద్ధినంది మోక్షప్రాప్తిగాంచిరి. అట్టి యీశ్వరతత్త్వమే నీకుప
దేశార్థము. హేతుబద్ధమగు వాదము వస్తురూపమై యలంకరించునట్లు
నీకీతత్త్వార్థమంతయు ఆకారభవపూర్వకమగు సిద్ధాంతిమొనర్తును.
చరిత్రాత్మకమైన యీగాథార్థంబు గ్రహించి వేదాంతగోష్ఠినిఁ జాలి
యుంచుమానవుఁడుత్తరోత్తరాభివృద్ధిగాంచుటయు. బరంబున నాకరు
ణాదృష్టికిఁ బాత్రుడై యకుంఠితమై కుంఠ పదవీసంపన్నుఁడగుట నిశ్చయ
ము. మదీయోద్దేశ్యంబున నుత్తేజించి కైవల్యప్రాప్తినొందిన ద్వాదశ
మహారాజుల వృత్తాంతమంతయు నాంతముగావిని పాండీవోత్తమా!
నీయడిగినయర్థంబు గ్రహించుటయు గ్రిమ్మగి పరమార్థసిద్ధినొందుట
సత్యము. ఇది మదీయాభీప్సితము కావున సావధానమతివై నానుడులఁ
గడుశ్రద్ధతో నాకొంగ్రహించి తత్త్వార్థసంవేదికమగు మహాత్ములు
సహితము కృతార్థులగుటకీ యాత్మబోధామృతమేసదా పరమసాధ
నము అనుటయు శ్రీకృష్ణభగవానునకుఁ బ్రణమిల్లి పార్థుడిట్లనుకొనెను

విక్రమసింహుడు

శ్రీకృష్ణార్జును లిర్వురు గురుశిష్యసంవాదము లొనర్చుచు నిష్ట సల్లాపములొనర్చి యాత్మబోధామృతము సంసేవింప యోగ్యమగు నేకాంతస్థలముగ నిర్మలయమునా సైకతస్థలములఁ బ్రాపించిరి. సాయం సమయమగుటయు నాయమునోదకంబులఁ బ్రతిఫలించు సాంధ్యసూర్య రాగంబులుసమ్మేళనమై పారమార్థికచింతా మత్తచిత్తులైన శ్రీకృష్ణార్జు నుల మూర్తిప్రతిబింబితమోయన్నట్లు భయచిత్రములగు చింతపర్ణము లాసమయమునఁ దోచుచుండెను. మందపవనములు సుఖానంద సంధా యమై పక్షులకూచి తములతో నేకీభవించి చిత్రగాన సౌలభ్యమొసం గుచుండెను. ఆప్రకృతిని రూపసోత్తమ కాలంబున నాపరమేష్టి మీన మరదింగాంచి ఓయీ! వైరాగ్యోపపన్నమగు ఛాయాపురుషాంశము పక్రమింపనిది యసవ్యకాలమూకొనుము. కృతార్థుండవయ్యెదవు. అని నిశ్చయముగా వాక్రుచ్చుటయుఁ బాండవమధ్యము డమందానంద మందిదేవా! భవదీయోత్తమగాథవిన్నవించినన్ను కృతార్థునొనర్పుము. సావధానచిత్తుండనై యామూలాగ్రముగా విని పరమార్థసిద్ధినందుదు నని వినయ వినమితగాత్రుండై మ్రోలను యమునాసైకతము నాసీను డై యుండెను.

పూర్వము వసుధకలంకారమై సర్వకళల కునికియైన పుణ్యస్థాన మవంతీపురం బొండుపట్టణరాజము వెలయుచుండును దానినిపట్నము గానొనర్చుకొని యద్వితీయాదార్యుండగు సార్థకనామధేయుడు ప్రతా పరుద్రమహారాజు ధర్మవిచక్షణ బద్ధుడై న్యాయపరిపాలన మొనర్చు చున్నాడు. సుశీలపట్టపుమహాదేవి ఆమెసౌందర్యరాశి. సకలవిద్యా చాతుర్య. త్రిలోకసుందరి. అట్టియనుకూల దాంపత్యమునకుఁబసిడికి దావియిచ్చిన భాతియనోన్యాను రాగమత్తమిల్లుటయు వారికిసకల భోగ భాగ్యములు గల్గియుండెను. ఉత్తరగతులొన గూర్చు పుత్రసం తాన మొక్కటిలోపించుటచే నాదివ్యమధునము విచారసాగరమున

మున్ని బహుకాలము తపమొనర్చి కర్మపాపక్షయమై యొక్కపుత్రసంతా నము నిష్టఫలితముగాగాంచి సంతసించిరి. అది యాశ్వగాయత్తమగు టచే నాపట్టికి విక్రమసింహ నామధేయముంచి యథోచిత బాల్యకర్మ లవిధుక్తముగా నిర్వర్తించి పెంచుటయు నాబాలుడుచితవిద్యానైపుణ్య మెరిఁగి దినదిన ప్రవర్ధమానమగుచుండెను. ఒకప్పుడా పట్నమునకు రత్నాలవర్తకులు దూరదేశములనుండివచ్చి నృపాలుసిమోలిల బేరము సాగించుచుండుటయు బ్రతాపరుద్రుండు వారింగాంచి శేఠీ! మీరు గాంచు చిత్రములున్న వక్కాణింపుడని ప్రోత్సహించెను. అంతనా శెట్టి యోజించి నృపోత్తమా! జ్ఞప్తికివచ్చినది. కాశ్మీరదేశాధీశుని ము ద్దులపట్టి మోహాలత సుందిర సురూపసంపదలు వర్ణనాతీతములు, అప్స రోభామినులంగాకట్టి సుందళులంగి నిహాలోకమునం గాంచినదికల్ల ఆమె ప్రతీతి దిగంతవిశ్రాంతమై రాజన్యశిఖామణుల దర్శనమునకు యోగ్య మైనది. అని వర్తకుఁడు మోహాలతరూప మపురూపముగా వివరించు చుండుటయు రాజకుమారుడు యుక్తవయస్కుండా మొలనే చెవుల కింపుగా నా మాటలన్నియు నాలకించుచుండెను. విక్రమసింహునకానా రీలలామయందు మనముహత్తెను.

నాటియర్ధరాత్రమున మేల్కాంచి విల్లమ్ములుధరించి యుచిత ప్రయాణ సన్నాహములతో దండిగెలవు గోరకయే యొంటరిగా ప్ర యాణమై ఘోరారణ్యములు, వనదుర్గమసీమలు మోహావేశపరవశుడై గుర్తించుచుండెను. మార్గమధ్యమున నొక్కయుద్యానవనము దృగ్గో చరమైనది. అందు విశాలనిర్మలివారిపూరంబును బహువర్ణపుష్పవిరా జితంబునగు నొకతటాకము గన్నులపండువొనర్చుచుండెను. అత్తటం బున కొందరు నారీమణులు విగతవస్త్రలై జలక్రీడభోగము ననుభ వించుచుండిరి. వారి రూపవిభ్రమంబు లద్వితీయములై యసామాన్యమాన సాధారణమగుటయు విక్రమసింహుండా తరుణీమణులు మిన్నిటిని

జలకమాడు దైవతములని భ్రమించి నెమ్మనమున నెట్లనగానిమ్ము వర్తకుండు వాక్రిచ్చిన యుత్తమాంగననిందు గాంచిన నాభాగ్యమగును. అనియెంచి తనజాడ తెలియకుండునట్లొకని కుంజపుంజపొంతపొంచి యుండుటయు నాభామినుల వస్త్రములోపాంతమునసే గాన్పించెను. విక్రమసేనుండా వస్త్రములనన్నంటిని నిజాస్త్రకౌశలంబున సంగ్రహించెను. కేళీవిలాసమున మున్జితేలునా లేమలాకృత్యము మోసగింపయత్నించునొక వీరోచిత చేష్టగా గ్రహించి చేయునదిలేక లజ్జావివశలై నిల్చి యొక్కచేటికను వర్తమానించి యంతిపురినుండి నూత్నవస్త్రములదెప్పించి ధరించి యొండొండు ముఖములఁగాంచి నవ్వుకొనుచు మందిరముల కేగిరి. అనుటయు పార్థుండు శ్రీకృష్ణా! ప్రేమవిచ్ఛిన్నుడైన విక్రమసింహుఁడు విఫలమనోరథుడయ్యెనుగదా పాపమాతని యవ్యాజప్రేమ విజయమెట్లు చేకూరెను. తెల్పవేడెదనని ప్రశ్నించుటయు భగవానుడు గ్రమ్మరి యిట్లు ప్రత్యుత్తరంబిచ్చెను.

విక్రమసింహుఁడు గ్రహించిన వస్త్రాలంకారములలో మిగుల సున్నితమైనది మోహనలతదిగా నిశ్చయించి దానిఁగైకొని విక్రమసింహుఁడయ్యో! నాయత్నము సాఫల్యమగుటెట్లు! నాకరగతమగు సుందరాంగి యూరించినట్లు తప్పించుకొన్నది. ఈమెను చేపట్టని భాగ్యమేలనని యుత్సహించి రాజపుత్రుని వేషముమార్చి వృద్ధయుద్ధభటుని వడువున కాశ్మీరునిజేరి మహానుభావా! పెక్కురాజన్యుల సేవించి విక్రమాంకితుండనై విజయోత్సాహకరములగు బహుయుద్ధముల విజయంబుగాంచి నేటికి దైవయత్నమునకు పాటిలేక నిరుపేదనై యుపాధికై తమ్ము వేడుచున్నాను. పౌరుషార్థమగు తమసేవానియమిత మొసఁగినన్ను కృతార్థునిఁజేయ బ్రార్థించుచున్నాను. అని వీనాలాపములాడుటయు మంత్రియాలించి! ఓయీ! మారాజ్యమరిభయ విహీనము. మాసైనికులే పనిలేకున్నారు. మరియు ధనమునకై పావనజీవితార్థముల

వెచ్చించు నాత్మత్యాగులఁ బ్రాప్తికములాశించుటయుఁ బాపకార్య మేయగును. కావున నీదురంతోద్యోగమునకు మాపచ్చిరాజ్యమున తావులేదని కసరికొట్టెను.

విక్రమసింహుఁడు వికలచిత్తుఁడై అయ్యో! ఆనారీలనామఁ జేబట్టెదనన్న శపథము వృధయయ్యెనే కార్యమేమి! అని దీర్ఘాలోచన మొనర్చుచుండుటయుఁ బూర్వము గోదావరీతీరంబున వృద్ధగౌతముని దర్శనభాగ్యమయ్యెను. విక్రముండా మునిసత్తమునితో నిజయత్నమా మూలాగ్రముగా విన్నవించుటయు విని గౌతమసిద్ధయిట్లనియె! ఓయీ రాజకుమారా! సుక్షేత్రమగు వీర్యంబుహరించి జనమాన్యనికరంబుత్ప్రాణపాయమొనర్చు నీమూర్ఖసంసారాతిమేల? సంసారసాగరందుఃఖం అనఁగావినవా! మాయామాన్యామోహంబులఁజిక్కి పరమార్థశూన్యమే లయ్యెదు. నాగురుత్వ స్వీకరించి కొంత పరవిద్యావేత్తవుకమ్ము వైరాగ్యానంతరముగాని భూమీపాలకత్వర్హత లేదు. అనినచ్చెప్పుటయు విక్రమసింహుఁడు వల్లెయని గౌతమీమునిచెంగట నర్థించిబహు వేదాంత తత్వనిరూపణమందుచు శుశ్రూషలొనర్చుచుండెను.

వస్త్రాపహారమై సప్పటినుండియు మోహాలత నెమ్మనముచింతాక్రాంతమై మోహావివశమైనది. ఆహారనిద్రాదులొల్లక అస్త్రయంత్ర కౌశలముగాంచిన నృపోత్తముడెవ్వడో కదాయని దీర్ఘాలోచనమునగ్రశించుచుండుటయు యుక్తవయస్కురాలగు నిజతనమభావమెఱింగి కాశ్మీరుడామెతో! ప్రియకుమారీ! నీచిత్తమన్యాయత్తమగుటుచితకాల మైనది. వలసినరాజన్యుని వరించినన్ను గృతార్థునొనర్పుమనుటయు మోహాలత మాభిప్రాయమునను కొనేను సత్వరంబమోహాలతా స్వయంవరవృత్తాంతము దిగ్దేశమ్ముల ప్రకటితమయ్యెను. వివాహోచిత కార్యాతురులై కాశ్మీరపురీవనంబులు ఆహ్వానితులగు రాజన్యులా శుభముహూర్తము నకెదురుచూచుచుండుటయు మోహాలత నాటి

దివ్యాస్త్రకోవిదుండును పాణివల్లభుండై నన్నేలి కృతార్థురాలనొన ర్చుగాతమ నిజదైవప్రార్థనజేయుచుండెను.

ఈస్వయంవర వృత్తాంతమంతయుఁ బూసగ్రుచ్చినట్లు త్రిలోక సంచారియగు నారదమహాముని గౌతమమహర్షి యాశ్రమమున శుశ్రూషయొనర్చు విక్రమసింహునకెరింగించి ప్రోత్సహించుటయు నృపోనందనుండీశ్వరి సన్నివేశమునకుహర్షించి నారదునకు బ్రణమిల్లి గుర్వాజ్ఞబడసితన యిష్టసిద్ధిబడసి యమోహాలతా స్వయంవరమహోత్సవమునకు వాయువేగమునవచ్చి తనఃణమునకై వేచెను.

స్వయంవరభవన మలంకృతమైనది. మేటిరాజకుమారులు బారులుతీర్చి యాసీనులైరి. మోహాలత నొవ్వకుండ వస్త్రమును బాణ పత్రికమున సంగ్రహించు వీరుని పరిగ్రహించునని కాశ్మీరుడు ప్రతిజ్ఞాపన నొసంగెను. వీరాధివీరులు ద్వేగపూరితులై విల్లమ్ములగ్రహించి ప్రయత్నించి విఫలమనోరథులై చిన్నబుచ్చుకొని పోవుటయు నెట్టకేలకు విక్రమసింహుని వంతువచ్చెను. ఇతఁడు తనపూర్వబాణానైపుణ్యమునకు నార్కాణముగా బాణముగ్రహించి వాడికోలల ప్రేటున మోహాలత మృదులగాత్రంబు నొవ్వకుండ బహుబాణములు వాడి చూపరుల మెప్పించెను. అట్లు విజయశీలుడగు మహావీరుడ గాతగినభర్తయని గ్రహించి మోహాలత యందరిసమక్షమున నాశుభముహూర్తంబున విక్రమసింహుని బరిణయమయ్యెను.

రాజకుమారుడు ప్రియభార్యాయుక్తుడై యత్తమామలకు మ్రొక్కి యాశీర్వాదములందిరాజమందిరంబున మనుగుడుపుసేవలందిన పిమ్మట నూత్నవధూవరులు గురువులయనుమతిపైఁ బుట్టినింటికి బయనమగుటయు గాశ్మీరుడు జామాతనుచితరీతుల సత్కరించి నిజరాజ్యమునకు వీడ్కొనిపెను. రాజకుమారుడు డిష్టసంకల్పసిద్ధుడై తరలి మార్గమధ్యమున గౌతముని దర్శించి గురూపదేశములనందిపర్యాయము

స్వరాజ్యము జేరుకొనుటయు బహుకాలాగత పుత్రదర్శనభాగ్యంబు
న ప్రతాపరుద్రుండును సుశీలయు నానంద భరితులై నూత్న వధూ
వరుల నాశీర్వదించి బహుమానపురస్సరముగా గృహప్రవేశ మొనరించి
రి. పిమ్మట వృద్ధనృపాలుడు నిజరాజ్యమునకంతయు విక్రమసింహుని
పట్టాభిషిక్తునిగా జేసి తాభార్యాసమేతుండై వానప్రస్థాశ్రమస్వీకారము
నర్చెను. గౌతమముని మహోపదేశంబున నిష్టకామ్యమను యోగము
గ్రహించి విక్రమసింహుడు మోహలతాదేవితో గూడియుఁగాతలము
సుప్రతిష్టగా బహుకాలమేలి తుదను సద్విద్యాబోధకుడై నందున వర
మున నవంతక్షేత్రము పరమపవిత్రముగా పారమేష్టి పదవినందెను.

గుణవర్మ మహారాజు కథ

మరునాడు తిరిగి శ్రీకృష్ణార్జునులు యమునాసైకతంబుల
సుఖాసీనులై యుండుటయు పార్థుండు పరమేష్టింగాంచి దయాళూ
నిన్న యిష్టకామ్యసిద్ధింగూర్చి వక్కాణించితిరి. నేడు కామ్యానంద
మెట్టిదియో యానతిమ్ము దీనుడై వేడుటయు యోజించి దయాంతరంగు
డైన భగవానుడోయీ! అందుకో గాథావిశేషమున్నది. శ్రద్ధయై
విని యిందును నాలకింపుమని హెచ్చరించుటయు నిట్లుపక్రమించెను.

తొల్లి కోసలయను దేశంబునకు బర్మనయునండు మహీపాలుం
డు నృపాలుండై న్యాయబద్ధముగా నేలుచుండుటయు నపుత్ర స్వగతి
ర్నాస్తియని సంతాన విచారమొండా భూపాలుని డెందము బాధింప
సాగెను. అతడుత్తమ కార్యారంభుడై దీక్షాచర్యలనిర్వర్తింపించి కతం
బునకర్మపరిపాక వశంబున నొక్క పుత్రుండు బుత్రికయు జనించిరి.
దేవదత్తుండు సుమంగళయు నను ఉచితనామధేయములనిడి యల్లారుముద్దుగా
సాకుచుండుటయు వారిర్వురు నతికాలముననే నిఖిలవిద్యాపారంగతు
లైరి.

ఈశ్వరాయత్తచిత్తుండైన నృపాలుండొక్కయెడ ద్వాదశీపారణ
మొనర్చుచుండుటయు దైవానుగ్రహమున నాఁడు విశ్వామిత్రమహా
ఋషివారియింటి కతిథియయ్యెను. పద్మనయనుండామునిని బహుసత్కా
రముల బూజించి యిభోజష్టనంబుల సత్కరించుటయు విశ్వామిత్రుఁడు
ముందు నూలవాండ్రి పొత్తుగాంచి యున్న నసందర్భమున రాజపురో
హితులు తక్కుంగల శ్రోత్రియ బ్రాహ్మణలోకమంతయు నావ్రతము
నకు భంగమొనర్చి సంకల్పమునకు ప్రతిఘాత మొనర్చిరి. విశ్వామి
త్రుఁడు నిజమార్గానుసారియై తపోలోకమునకు బోయెను.

అప్పటినుండియు మానసలోకమెల్ల నృపాలుని బవబధా ఘో
షించి వర్ణసంకరుండని వంకబెట్టి తిరస్కరించిరి. నృపాలుని సంతానము
నకు వివాహయోగ్యతసహితము దప్పినది. ప్రజాకల్లోలము హెచ్చినందు
న రాజు మతిభ్రష్టుడై కాలధర్మమునొందెను. ప్రతనిధియగు భర్తతో
నాతని భార్యసహితము సహగమనమొనర్చెను. ఆరాజవిశ్వాసంచుర
దేవదత్తుండు రాజ్యముస్వీకరించెను కాని ప్రజానుమత మెరుంగని
రాజ్యమెట్లుసాగును రాజ్యాశేషము విరోధముగానుంటచే దేవదత్తుండు
రాజపదచ్యుతుడై యొక్క యేకాంతస్థలము జేరి సర్వధర్మకోవిదుండగు
నీశ్వరునిగూర్చి దీర్ఘతపస్సానరించుచుండెను. దైవవశముననొకసర్పము
తాకుటచే దేవదత్తుండాకుటీరమున చూడదిక్కుమొక్కు దైవములేక
మరణించెను అనుటయు బార్థుండచ్చెరువంది బావా! ఎంతకష్టము!
పాపము సుమంగళ దిక్కుమాలిన పక్షికదా! అనారీమణి యెట్లుసహిం
నెగ్గినది. అనుటయు పరాత్పరుండిట్లు వక్కాణింప దొడంగెను.

ఓయీ! పార్థా! కష్టసంఘటనములెల్లఆత్మపరీక్షలుగదా! సుమం
గళి భయవిహ్వలమతియై ప్రాణత్యాగమొనర్చుకో నూతిగోతులు
నెమకుచుండెను. స్త్రీసాహసమట్టిదేకదా! ఆమెకను భాతియున్నకత
మున నాయూరనున్న మంజులవాణియనువేశ్య నాటికొక దైవముండ

దాయని యామె నడ్డగించుకొని యిట్లు సముదాయించెను. ఇంతీ! సుమంగళీ! కష్టములు కాపురముండునా! పైగా నాత్మత్యాగమన్న దైవద్రోహముగదా! బలవన్మరణమునంది పుట్టగతులులేక పైశాచిక గణములగు దాపుగదా! కావున నన్ను నమ్మియుండుము. నీయిష్టముచొప్పున దత్తతగొందునని బహుధావేడి యొప్పించి తనయింట నుంచెను.

సుమంగళి కులోన్నతనుగుటచే పరువుమర్యాదల పాటించి మంజువాణిహృదయమునకెక్కునట్లు మాతృవాత్సల్యముతో నుండుటయు నిరుపురనోన్యాన్యను రాగమున గొంతకాలము సుఖముగానుండిరి. ఇట్లు కొంతకాలమగుటయు దైవవశమునను మంగళిగర్భముదాల్చినచిహ్నములు జూపట్టె. మంజువాణి యామెవర్తనమును సందేహించి సుమంగళి నొక్కనాడు నిలువదీసి అహో రాజపుత్రివి నీతిసంజాతవుకదా యిలు జేర్చి మారుడుపుత్రికగా పేర్మిమిడి పాకుచున్నాను. ఎంతవిశ్వాసఘాత ఇట్టి గర్భపరీతమేమి! చెప్పుమని బహుధాశోధించి బాధింపసాగెను. అంత సుమంగళి భీయవిహ్వలయై మాతా నాదురదృష్టము. పోతు టీగయైనగాంచనిపట్ల పరపురుష సంపర్కమెచ్చట నాప్రాణత్యాగము కేయిట్టిబుట్టిదము తటస్థించినదని యెట్లుపెట్టుకొనుటయు నమ్మి వేశ్య మాతా అమ్మా భయమువద్దు. అసత్యముమా వృథాళీతిమానుము. అటులయిన నీకు స్వప్నమేదైన వచ్చెనేమోచెప్పుము. అనుటయు సుమంళి యిట్లనియె జననికేక్కరాత్రి సుందరాంగుడొక్కరుడు నిజ శయ్యజేరి నన్నల్లరిపెట్టినట్లు సర్వాంగములు కసరింతలొనర్చినట్లు వైగ మనించినట్లే మేమోచిత్రముగా స్వప్నమైనది నాటినుండియు నాదేర్ఘవి చారముసకీలుగా నిద్రాహారములు సహితము మందగించి యీభార చిహ్నములు మొలకరించినవి. నమ్మనమ్మకపో ఇదియదార్ధమునినొక్క చెప్పుటయు మంజులవాణి హర్షించి ఓకుమారీ నన్నుచంపుకొన్నట్లు వేకి పవలదు. ఈశ్వర కృపాయత్తచిత్తమగు నీగర్భంబున నవశ్యము

బూర్వ్యుడగు నుత్తముండుద్భవిల్లి లోకశ్రేయము లొనగూర్చునని నిశ్చయముగా జెప్పి యామెనునాటినుండియు గడు సంతోషమున గాంచు చుండెను.

ఇట్లు నవమాసపూర్తి యగుటయు నొక్కపుణ్యలగ్నమున సుమంగళి ప్రసవమై మగశిశువుంగాంచుటయు సంతానహీనయగు మంజులవాణి యామహూర్తంబున రాజోచితరీతి బహువిధధర్మకర్మము లాచరించి యాశిశువు గుణప్రాధాన్యుడగుటచే గుణవర్మయగునని యోజించి నామధేయమిడి కన్నులపండువుగా బెంచి పెద్దవానింజేయుచుండుటయు బాలుడు రాజచిహ్నముల జెలరేగి తోడిబాలకుల నిర్జించి బురుడించుచుండెను. వారీయల్ప సంజాతునకింత పోద్బలమాయని యీతనియునికినిబట్టి రండాపుత్రుండని యెగతాళిజేసి నిసాకారమొనర్చుచుండిరి. గుణవర్మ యంతంతప్రాజ్ఞుడై తల్లికడకేగి మాతా నేను రండీయునదా మాతండ్రియెచ్చట అమ్మనన్మ భోగముతోత్తా! అని ప్రశ్నించుచుండుటయు నదుత్తరమువ్వలేక సుమంగళివిసిగి వేసరి నిరుత్తరయై కన్నీరు మున్నీరుగా విలపించుచుండెను.

ఈయర్థము గ్రహించి గుణవర్మ తల్లితోనిట్లనియె. మాతా మదీయ జనకుల నొనితెచ్చి యిలుబొత్తునంగాక యీమఖముతో నుండజాలనన్న ప్రతిజ్ఞబట్టి యెందేపోయెను. మార్గమధ్యమున మతంగ ఋషి యాశ్రమమున్నది. అచ్చట గుణవర్మ నిద్రించుచుండగా నొక నాగేంద్రమువచ్చి యాబాలకుని మోమున కెండతగులకుండునట్లు సర్వముగొడుగుగా బట్టియుంచెను. మతంగుడాదారిని బోవుచు నాచిత్రముం గాంచునంతలో గుణవర్మ మేల్కాంచెను. ఆపన్నగముదవ్వులకేగియొక నాకాంగనగా మారి యదృశ్యమయ్యెను. మాతంగుడా బాలకుని నిజాశ్రమమున కుంగొంపోయి కుశలప్రశ్నల యోగక్షేమములారసి యాతనితో నిట్లనియె? బాలకా! ప్రస్తుతము వెంతయగమ్రములోభవిష్యతు

లంతపుణ్యములు. నీయదృష్టమున నాయాశ్రయములభించినది. నాది వ్యమంత్రోపదేశంబున శిష్టసంతోషార్థమై యిహపరసాధనముంగాంతువు. నీరాజ్యపారమేష్టితమునకు దగిన మహాయోగమబ్బునట్లు వరమిచ్చెదను. అని యొప్పించుటయు గుణవర్మ తదాది మతంగునిసేవించి నిరంతరశిశ్రూషల నమ్మహాత్ముని యలరించిప్రసన్నతంగాంచిపరమార్థమైన యోగాభ్యాసమున ధనుర్విద్యా విషయమున నద్వితీయసాధనమొనర్చిమితవ్యాపారుడై యమ్మహాత్మునిప్రియశిష్యుండై కాలము బుచ్చుచుండెను. ఆత్మానాత్మ విచక్షణీయమైన పరమహంస ప్రక్రియలన్నియు నమ్మహాముని యుపదేశానుసారము సంగ్రహించి గుణవర్మయనతికాలమున నేగురుని మించినసదభ్యాసనిరతుడై అయిశ్వర్యప్రశస్త తాదిమహితత్త్వముల నవలీలగా గ్రహించుసమర్థుండయ్యెను.

గుణవర్మతల్లి సుమంగళియు మాతామహి మంజువాణియుంద మముద్ధులబిడ్డజాడ తెలియక యింటివద్ద బెంగగొని మంచముపట్టిరి మంజువాణికొక పూర్వపరసుడు మహాధనవంతుడుండెను. అతనిపేరు వసుదత్తుండు ఆతడు ముదిమిన మంజువాణి తగులాట మేనుగించి యుంటనున్న సుందరిని సుమంగళిని తనకుగూర్పుమని నొక్కివక్కాణించెను. మంజువాణి వసుదత్తు గాంచి ఓరీ మదోన్మత్తా! నాపెంపుడుకూతురు నీయదికాదా ఇంతదుర్మార్గమా. గుణవతిజెరబట్టక్రమ్మరిజీవభావమెఱుంగుదువా యని మరి వసుదత్తుని పరిపరివిధముల నదలించెను, అతడు కామాంధుడై పట్టువదలక సుమంగళి తనభార్యయనియు మంజువాణి వేశ్యయగుటచే గురూపదేశమొనర్చి తన కాపురము భగ్నమొనర్చెననియు న్యాయాధికారివద్ద నభియోగము దెచ్చెను.

న్యాయాధికారి సుమంగళీ మంజువాణుల బాహ్యరీతుల సాక్ష్యముపుచ్చుకొనియెను. వైఖరులబట్టిచూడ కులవేశ్యలన్నమాట ఋజువయ్యెను. వసుదత్తుండు తనభాగ్యముపండెగదాయని వారిని నీచప్రశ్న

ముల బరీక్షింపజేసి తాను సభికులు న్యాయాధికారియు బహుళానంద సంభరిత చేతస్కులై యుండిరి. పుణ్యపాపములెరుగని పౌరనారీమణులు కర్తవ్యమునుగానక అపకీర్తిప్రాప్తులైతిమి దైవమాఅని లోలోన దైవప్రార్థన మొనర్చుచుండిరి. ఈచిత్రము లోకవ్యాప్తమగుటయు నిట్టితీర్మానము ముఖస్తమొనర్చుకో మారుమూలలనుండి పలువురువిచ్చేసి సభనలంకరించియుండిరి;

గుణవర్మసహితమట్లు మతంగమహామునియొద్ద సెలవుగొని ప్రయాణాయాసముతీర నచ్చటవిడియుటయు నీవృత్తాంతంబు రచ్చకు వచ్చెను. అయ్యో! నాతల్లియవగుణయైనదే ఈయపవాదనివారింతును గాక అనినిశ్చయించి గుణవర్మ తనమంత్రోచ్చాటన మొనర్చుటయు నాప్రభావంబున నొకదివ్యపురుషుడు సభాస్థాదులెల్లగాంచి కల్లోలింపనటుగన్పట్టెను. అందురు నద్భుతాయత్తచిత్తులైరి. అతడిట్లనియె ప్రియకుమారు నీమంత్రమహిమయిట్టిదికదా నేను నాగేంద్రుండను. మీయమ్మగుణవతి ప్రాణములువిసివి నూతిలోపడనున్నప్పుడా కూపమును వరించిన నాతపోబలమున నామెసౌందర్యమునెంచి వరించి యారేయి దివ్యకాయమున నామెను రమించిన భాగ్యమున దైవాంశసంభూతుడవై నీవు సుపుత్రుడవై జనియించితివి. సుమంగళిదేవి యుత్తమాయిల్లాలుగదా అని యశరీరవాక్కులనుచ్చరించుటయు సభాసూల మాశ్చర్యమగ్నులైరి, న్యాయాధిపతియు వసుదత్తుడు తక్కిన హేళనకారులు లేచితమ యజ్ఞానమునకు మొందికగా లెంపలువేసుకొని మన్ననగొనిరి. నాగపతి దివ్యగాత్రముదాల్చి నిజపుత్రునిభార్యను అత్తగారిని బిగియార కౌగలించుకొని యీపాడుపాపలోకము మనకుదగదు. మానాగలోకము మీపుణ్యము పంటగానేలుదము రండని గొంపోయి యచ్చటనున్న తనసోదరీపుత్రికను 'నాకమణిని' పిలువనంపి ప్రియపుత్రుడు గుణవర్మతో నిట్లనియె! చిరంజీవీ నీవు మాతంగాశ్రమమునను

న్నప్పుడీమెనిన్ను వలచి పట్టియున్నది. ఈమేనరికపుపొత్తుగాంచి నన్నా నందింపజేయుమని యొప్పించి యొకశుభముహూర్తమున వారిరువురకు వివాహమును తొలుదొల్తనే పట్టాభిషేకమహోత్సవము నొనర్చెను. సుమంగళి దుఃఖములంతటితో సంతరించెను.

అట్లు జననీజనకులయు, మాతామహియొక్కయు నాకలోక వాసులయు బ్రియభార్యయగు నాకమణియొక్కయు దయాభక్తివిన యంబుల కాలవాలమై గుణవర్మ నిజగురువగు మాతంగమహర్షి ప్రభా వము ననుసరించి నాకలోకరాజ్యపాలన మొనర్చి బహుఖ్యాతిపొందెను అర్జునా యోగబలమున్న తపోవంతులగు మానవులకు సాధింపరానియు సాధ్యములెందైన గలవే! ఉత్సాహప్రభుమంత్రిశక్తులున్న వాడే పోత్రె మూర్త్యాత్మకుండగు దివ్యాత్ముడగు చున్నాడు. కావున నీవేలయైహి కార్థకిట్లు వాపోవ! అనుటయు నాడుగడు ప్రొద్దయినందున నరనారా యణులు కథాసంపూర్తినొనర్చి విశ్రమింపబోయిరి.

కుముదాకరనృపాలునికథ



పూర్వము కొంకణదేశమునకు గోవిందశర్మయను నృపాలుడుం డెను. ఆయనకు ఇందుమతి యుగళావతియునను నిరువురుభార్యలుండిరి. వారిరువురకు కుముదాకరుండు, విజయసేనుండను నిర్వురు కుమారులు సమవయస్కులుండిరి. సపత్నులగుటచే భార్యలిర్వురు ప్రతినిముషము కలహించినను గోవిందశర్మ లెక్కగొనక యిరువురిబిడ్డల నొక్కరీతి గాంచి విద్యాబుద్ధులు చెప్పించి అందుజేష్ఠుండగుటచే కుముదాకరునకు బట్టాభిషేకమొనర్చి తాసుఖయోగమునుండుటకు నిశ్చయించి శుభ ముహూర్తము నిశ్చయించెను.

ఈవృత్తాంతము విని కళావతి యసహ్యించుకొన్నది. ఒకదీర్ఘా లోచనజేసి హఠాత్తుగా నిజభర్తయగు గోవిందశర్మను జేరిమిగులవిచారింపమొదలుపెట్టెను. విగతభూషణయు, మలినవస్త్రయు విముక్తకేశధమ్మిల్ల యు సురోదనయునగు బ్రియభార్యను సుందరాంగినూరార్చి, రాజిట్లనియెను. కాంతామణీ! ఈదుర్వ్యాచారమేల వెంటనేవివరించి కర్తవ్యమాలోచించి యీవిలాపముదీర్చెదను. నీయిష్టాగము చెల్లించెదనని వాగ్దానమిచ్చుటయును ఆమెయిట్లు వక్కాణించె! నోమహారాజా! కలి కాలము దొర్లితమ యింటనేవుంచివచ్చినది. నోరెత్తరాకున్నది నిన్న సాయంకాలముద్యానవనములో నేనున్నతరింగాంచి నీజ్యేష్ఠపుత్రుండట కామాంధుడై నన్నెన్నోవిధముల బలాత్కరించెను. ఆమొరకు బారి నుండి తప్పించుకొని మానప్రాణములతో నంతిపురంజేరుకొన్న సిగ్గున తమ్ముమోల బ్రదికియుచచ్చివచ్చిచెప్పుచున్నాను. నేనీవ్యధావమానము సహింపను. నన్నుతుదముట్టించి నీప్రియకుమారుని మర్యాదగక్కించు కొమ్ము! అని పడిపడి యేడ్వసాగెను.

గోవిందశర్మ యంతయునిజమునా నిశ్చయించి వెంటనే మంత్రిని సుబుద్ధినిరావించియాదురంతమునంతయుముఖస్తమొనర్చి సచివాగ్రణీ! అట్టిపుత్రుని నేడేతుదముట్టించినగాని నేనన్నమొల్లనని కళావతితో ప్రతిజ్ఞజేసియున్నాను. నీవెల్లవిధముల సమర్థుండవుగాన మదీయాజ్ఞానుసారముగా నాదురంతమునుజెండి నాధర్మమును గాపాడి యామానవతిని దేర్చుము. అని తీవ్రముగా నిర్ణయించి పంపుటయు సుబుద్ధియానంగతి పట్టాభిషేకాతురుడైయున్న కుముదాకరునకు పిడుగుపాటున దెల్పెను. అందలి యాంతర్యమంతయు బూసగ్రుచ్చినట్లు కుముదాకరుండే విన్నవించుటయు నంగీకరించి సుబుద్ధియిట్లు మంత్రోపదేశమొనర్చెను. తండ్రీ! న్యాయమునకు దినములుగావు! నీసత్యమేనిన్ను గాపాడుటనిశ్చయము. కాననాయుపదేశముగైకొనీపుప్రచ్ఛన్నుండవై

యెందే తప్పించుకొని పొమ్ము నేను సాయంత్రమున నిన్ను రక్షించి గోవిందశర్మన్వృథావాదంబును బాపుదును. అంతట నీస్వప్నదర్శి మాతయు దాత్కాలిక సుఖసంపదల నందగలదనుటయు కుముదాకరు డాజ్ఞవడసి వృద్ధబ్రాహ్మణవేషదారియై రాత్రివేళయందు త్రోవలంబట్టి వలసరాజ్యములంబట్టి పారిపోయి ప్రాణములు దక్కించుకొనెను.

సుబుద్ధి గొర్రెనొక్కదానింజంపి యానెత్తురు జూపినృపాలునితో కుముదాకరుండంతరించెనని నమ్మబల్కుటయు కళావతి యల్కమాని యుండెను. అచిరకాలములోనే విజయసేనుడు పట్టభద్రుండై తల్లికి సంతోషమునింపెను. ఆమెయల్క యట్లుహత్యానంతరము మానినది. అంతనర్జునుడు ఖిన్నుడై కృష్ణభగవానునింగాంచి! దయామతీ! మశ్చస్థితమేయిట్లు విజయమునందన్యాయమునకు బాధించు దైవతముండవలదాయని ప్రార్థించుటయు నారాయణుం డిట్లనియె! ఓయీ! మానవ దురంతములు చిత్రవింతమేపులుగదా! తుదకు ధర్మమే విజయతీ! పైకథ సావధానమతివై యాలకింతువుగాక! ఖిన్నమతియై యిట్లు కుముదాకరుండు పోయిపోయి యెట్టకేలకు శుకమహర్షి యాశ్రమముంజేరి యాయరణ్యప్రాంతమునందలి మహావృక్షముల ప్రాప్తకములందు వారినిత్యనైమిత్తికములకువలయు ఫలపుష్పతోయంబుల సంగ్రహించితెచ్చి యిచ్చుచుండెను. ఈతని యిష్టసపర్యలకు శుకమహర్షి యలరి ఓయీ! నీవు బ్రహ్మజ్ఞానివి కాక సామాన్యరాజకుమారుడవు గానేరవు. నీవృత్తాంతము నాదివ్యజ్ఞానమున గ్రహించియుంటిని. నీయాశ్రయమెల్ల విధముల నైహికాముష్మిక సుఖప్రదమైయున్నది. అని యొకదివ్య ముహూర్తమున నాతనిరప్పించి శుచిస్నాతునొనర్చినపిదప యోగపీఠమునిచ్చి యేకాంతముగా నాబాలకుని శ్రతిపుటములో ప్రసన్నముఖ అను పరమేష్టితత్వబోధయొనర్చెను. పిమ్మట కుముదాకరుని యోగనిద్రలేపి పుత్రా ఈసిద్ధిసంకల్పమున నీయిచ్చవచ్చిన దైవప్రసన్నతగల్గును. నీవు దిగ్విజయ

మగును ఇకమహర్షులకు లోకవాక్యములతో నిమిత్తములేదు అయిన
ను నేర్చినంత పరోపకారార్థమిదంశరీరమని సిద్ధాంతులకుపదేశింపకున్న
మాపవిత్రాభంగమగునని నీకుసాయుజ్య వినియోగమిచ్చితిని నీవుకళ్యా
ణప్రదమగును. అనియాశీర్వదించి మన్ననలంది శాకయోగితనప్రియ
శిష్యుని కుముదాకరుని యాశ్రమముబాసి బాహ్యలోకగతు నొనర్చి
వచ్చెను.

అట్లువరంబుగొని కుముదాకరుడు లోకచిత్రములగాంచుచు
మహారణ్యములదాటి వచ్చుచుండగా మధ్యమార్గంబున నాకాశమునం
టియగమ్యమైన యొకమహావృక్షము దృగ్గోచరమగుటయు కుముదాకరుం
డది యధిరోహింప కుతూహలుండై యెక్కిపోయి తుదకొకగుహజేరు
కొనియెను. అందొకసుందరాంగి యేకాంతముననుండి తనగాననైపుణ్య
ముచే నెండుమ్రాకులు చిగుర్చునట్లు హాయిగా పాడుచుండెను. అనో
న్యదర్శనంబున నాయువతీలలామకారాజపుత్రునిపై గాఢానురాగము
కుదిరి వెంటనే లేచివచ్చి ఓయపూర్వసుందరాకారా! నీయనురాగమే
మృత్యువగును. పొమ్ము! బ్రదికియుండిన సుఖములు బడయవచ్చును.
అని విచారముతో బలికెను. కుముదాకరుండపహసించి! ఓనారీలలామా
బద్ధానురాగులకు విఘ్నమెట్లుచేకూరును. నీవిచారవృత్తాంతమేమి? నీది
వ్యగాత్రమేమి? వినిపించినన్ను కృతార్థుని జేయుము. నేనునిక్కృతి జేసినా విశే
షమహత్వమున నిన్ను మెప్పించినప్పుడే నాసాహసము దెలియుదువు
గాని, అనుటయు నామెమృదుమధురస్వరంబున నిట్లనియె! ఓయీ!
నేను తారయను దివ్యాంగనను. యమునాతీరమున నిష్ఠాగమై విహరిం
చుట నీమృగాంకుడనురాక్షసుడు చెరగొని నన్నిచట బంధించియున్నా
డు. పురుషవ్రతి అనునోముబట్టి యారునెలల యుద్యాపనమైనపిమ్మట
నిన్ను గామింతునని మ్రాయనన్నియుంటిని. నేడు శపటగడువు పూర్తి
కాగలదు నాభాగ్యమో నోముఫలమోయున నింతట నీదివ్యదర్శన

మైనది. పైమిక్కిలినిన్ను జేబట్టి సుఖింప నానెమ్మనము. సత్వరించు చున్నది. కావున మృగాంకునితుదముట్టింపుము అనిప్రార్థించెను. అంత కుముదాకరుండిట్లనియె! కాంతామతీ! నాపరిభావము విశదముకాగలదు నేడు మృగాంకుడువచ్చుపర్యంత మీచెంత పొంచియుందును. ఆజాడ దెల్పునట్లు నీయాభరణములు ధ్వనిచేయుదువు. పిమ్మటకర్తవ్యము యోజింతము. అనుటయు సంతసించి తార హర్షించెను. మృగాంకుడు వచ్చి యామెను బలవంతపరచెను. ఆమె నిజాభరణములు ధ్వనింపజేసె ను. కుముదాకరుడు వెంటనేతన శుకప్రోక్తమంత్రజప మొనర్చినంతనే వేనకువేలు శత్రురొక్కుమ్మడివచ్చి మృగాంకుని సంహరించెను. తార విచారము తుదముట్టెను.

అంతవారిర్వురు గాంధర్వవివాహమొనరించుకొని తిరిగి బాహ్య దేశము ప్రవేశించిరి. రాజేంద్రుండు భార్యాసహితుడై వచ్చుచు నిజ శక్తిప్రభావంబున నందందు రాజుల వశీకరణమొనర్చుకొని రాష్ట్రవర్ధ నుండయ్యెను. ఇట్లు కొంకణదేశముచేరుసరికి గోవిందశర్మయు మరణావ స్థలోనుండెను, విజయసేనుని యకృత్యముల రాజ్యశేషముఘోషిల్లి యుద్ధావసన్నాహము లొనర్చుచుండెను. రాజ్యముసంపాదించి యొసం గిన కళావతి ముదుసలిభర్త నేవగించి దుర్వృత్తులకు మరగి యాశ్వికుని పొత్తుజేసికొని గుఱ్ఱముసాలలో సురతక్రీడలొనర్చుచున్న దురంతమెంత యునృపాలునకు ప్రాణగొడ్డమయ్యెను. స్వగృహచ్ఛిద్రములలోనున్న తరి కుముదాకరుండెచ్చటాయని వృద్ధనృపాలుడెదురుచూచుచుండుట యు దైవాదేశమున రాజకుమారుడు ప్రియభార్యాసహితుడై నిజ పురిం బ్రవేశించెను.

అంత ప్రజాశాంతి దేకూరినది. జయమంగళధ్వానములలో న శేశజపవిధేయులు కుముదాకరునకు సుస్వాగతమిచ్చిరి. తన దివ్యశక్తి ప్రభావంబున రాజ్యమాయుత్తమ గుణాఢ్యుని కరగతమయ్యెను,

తండ్రి తనపూర్వకృతప్రారబ్ధమునకు గడు శోషిల్లెను. సుబుద్ధి నిజవృత్తాంతమంతయు విన్నవించి నృపాలునోదార్చెను. అప్పుడు గోవిదశర్మ నెమ్మనమున రంజిల్లుటయు నొక్కశుభముహూర్తంబున ధర్మము వడువున కుముదాకరునకు గాంతామణి తారాదేవికి పట్టాభిషేకమహోత్సవమా కాశీమున దేవదుందుభులు మెరయ బ్రవర్తిల్లెను. విజయసేనుడు మతిభ్రష్టుడై మరణించెను. మదోన్మత్తయగు కళావతికి దగినప్రాయశ్చిత్తమొనర్చి యురిశిక్షవిధించిరి. సుబుద్ధి యథాప్రకారముగా మంత్రిపదవిని స్వీకరించెను. జనాభీష్టప్రదముగా కుముదాకరనృపాలుడు తారాదేవియు భూమండలము ధర్మమార్గమునఁ బాలించుటయు బరమున మోక్షము సాధించిరి. ఇట్టియానందమయాత్మకమగుజన్మ పార్థా! సాధుజనసాంగత్యమునఁగాక లభించుట సులభసాధ్యమే! కర్మపరిపక్వముగాని యే మోక్షపదవియు సంఘటిల్లదుగదా! కావున నాత్మవైరాగ్యమూని పరమార్థసిద్ధికై తపించుటయే మానవకర్తవ్యము అనుటయు బావా! నిక్కవము. ఈనాడు ముగింతము చాలప్రొద్దైనదనుటయు నరనారాయణులు సుఖనిద్రాయత్తులైరి.

విష్ణుదత్తునికథ



తొల్లి భూమికలంకారమగు కాంభోజదేశమునకు హంసధ్వజుండను నృపాలుడేలికయైయుండెను. అతడు పుత్రులులేక తపించుచు కాళికాదేవి దయవల్ల నొక్కసుపుత్రునింగులప్రవర్ధనునిగాంచి తనసంస్థానమున నున్న మహాజ్యోతిషపండితుని మార్తాండుని బహూకరించిరి. యాబాలకుని యంశారూఢచక్రములవేయించి పూతంబగు విష్ణునామధేయముంచెను. మార్తాండున్నివిధముల జక్రముపరిశీలించి యొట్టకేలకు నృపాలునితో నిట్లనియె. ఓహో! రాజా! ఇది ధాగుణవక్ర జాతకము. సర్వగండము లిందిమిడియున్నవి. అట్లని భయమందవద్దు. ఈబాలుడష్ట

వర్షప్రాయుడైన వెనుక నింటనిల్చెనా పితృగండమే కాకరాజ్యభ్రష్టు డవవ్వెదవు. కావున నామితిగమునించి విష్ణుదత్తుని యిల్లు వెడలనడపి తివా క్లేశమువద్దు పిమ్మటనంతవే నీఖ్యాతి నిల్పు చక్రవర్తియగునని గుణితమువేసి గ్రహపటుత్వముల నిర్ధారణమొనర్చెను.

ఈవృత్తాంతమునకు లోనగుందియు హంసధ్వజుండేడేడ్లు గడపెను, అష్టవర్షమాసన్నమగుటయు గుర్తించి రహస్యవర్తనుల గొందరి భటులరప్పించి విష్ణుదత్తుని గొంపోయి దూరారణ్యమున వీడిరానాజ్ఞాపించుటయు వారు రాజాజ్ఞశిరసావహించి యట్లొనర్చిరి. తెల్లవారుటయు రాజకుమారుడు దిక్కులేని ఘోరారణ్యమధ్యమున నుండెను. అయినను బూర్వజ్ఞానియగుటచే నాతడు భీతిల్లక సమీపపార్శ్వమున నేయున్న పాడుదేవాలయములో జేరి యొకచో నాలోచించుచుండెను. అప్పుడొక భిల్లాంగన ఫలపుష్పములుదెచ్చి దైవతమునకిచ్చి 'కాళీదేవి' నాకన్న పుత్రునిచ్చితివా! నీకుముడుపుల నాచెదనని యెంతో ప్రార్థించి యచట కొంతసేపువిశ్రమించెను. అంతలో విష్ణుదత్తుడీవలకువచ్చుటయు నాభిల్లాంగన ముద్దులబిడ్డంగాంచి ఓహో! బాలకా? నీవెవ్వరివాడవు? ఇట్లేలవచ్చితివి? అని బహువిధముల బ్రశ్నించుటయు రాజకుమారుడు నెమ్మనమున వితర్కింప అమ్మా! పూర్వమెవ్వడనైననేమి? నేనిప్పుడీ కాళీదేవిదయవల్ల బయలుపడితిని. అని సమ్మతముగా బల్కుటగ్రహించి భిల్లాంగన నాముద్దులపట్టిని గారాబముగా నెత్తినట్టి సుప్రసన్నమతియగు కాళికిమ్రొక్కి యాయిష్టఫలముతో నిలుజేరెను భిల్లులెల్లరామె యదృష్టమున కాళీప్రసన్నమై సుకుమారుని కుమారునిచ్చెననిహర్షించి యాబాలకు ననేకవిధముల గారవించి నయభక్తులతో సాకుచుండిరి. విష్ణుదత్తుడు వారెల్లరు జననీజనకులు గురువృద్ధాప్తబాంధవులట్ల మనసిచ్చి చనవున మెలంగుచుండుటయు నిట్లు చతుర్దశవర్షములుప్రాప్తించెను.

ఒక్కనాడా విష్ణుదత్తుడు కొందఱు బాలురతో వేటనెపమునబోయి యచ్చటాశ్రమవాసి యగు నగస్త్యమహామునిని సందర్శించెను. ఈబాలకుని ముఖలక్షణమాత్రమున రాజచిహ్నములు గాన్పించుటయును నా త్రిలోకవేది సందేహించి యాతనితో! ఓయీ! నీవృత్తాంతమేమి? నీనామధేయమెట్టిది! అని బహుగా లాలించి ప్రశ్నించెను. అతడు మునికి బ్రణమిల్లి ఆర్యా! ఎవ్వరికైన నవేమి? కర్మ తప్పింప నెవ్వరిసాధ్యము. ఈ భిల్లులేనాగతియని యచ్చటి జననీజనకులదెచ్చి చూపించెను. అగస్త్యుడువారితో నిట్లనియెను: ఓరీ! ఈతనివల్ల మీరు సహితముత్కృష్టవంతు లగుదురు. ఈతనినా ప్రియశిష్యునొనర్చి మీకులగౌరవము గాపాడుకొనుడనియెను. ఆతని జ్ఞానోపదేశమున భిల్లులు మతిమంతులై మునిపుంగవా ఈతని సర్వభారము మీయదియే ఎట్లు వృద్ధిజేయుదురోయని యొప్పజెప్పి విష్ణువర్ధనుని లాలించి సెలవుగొని తమనెలవులకు బోయిరి.

అగస్త్యుడా బాలకుని యోగబుద్ధిని జపతపోమహిమచే గని మెచ్చెను. మహాదంశాసంభూతమగు కాళీగుప్తమంత్రముపదేశించెను. అందువల విష్ణుదత్తుడు పంచవిధశక్తుల నిగ్రహించి యింద్రియనిగ్రహముగల్గి ప్రసన్నతాసంస్కారమున నారితేరి మంత్రశాస్త్రమున కుశాగ్రబుద్ధియయ్యెను. ఇట్లు తపోనియతి నుండుటయు నొక్కదినమున నాతని దృష్టి నొక్కమిథునము జూపట్టెను. దానినిసోక నిచ్చబుట్టి విష్ణుదత్తుడు దానివెంబడించిపోవుటయు నాశాబద్ధతేలోకేయని యామృగమదృశ్యమై యాతావున నొకసుందరాంగి కోరివరించు రతీదేవి యవతారమోయని మోహముప్పతిల్ల నాతనికి లోచనగోచరమయ్యెను.

ప్రాయుడైన రాజకుమారుడా లతాంగిని కామించిపోయి ఓ సురూపవతీ! ఈచిత్రమేమి! లేడివెట్లు కురంగలోచనవైతివి? అని! ప్రేమపూర్వకముగా వేడుటయు నామె లజ్జాన్వితయై యామెయిట్లనియె

మనోహరా! నేనిందిరయను నాకాగను మాజన జనకులిందే యున్నా రు. వారి యనుమతిపై వివాహముకావచ్చును. వారిం దోడ్తెచ్చు పర్యంతమిట సైపుమని తనరూపము పన్నగముగా మార్చి యందలి వృక్షమూలమునగల్గిన వాల్మీకము జొచ్చుటయు శీఘ్రమే నిప్పులుగ్రక్కుచు నందుండి యొకపన్నగము బయలువెడలెను, పుణ్యమునకుబో పాపమెదురయ్యెనేమో దీనిని జంపకున్న గత్యంతరమేమి? అని యోజించునంతలో నది మనుష్యభాషణముల నిట్లనియె! ఓహో! మహాత్మా భయమువద్దు. ఇదినాశాపము. కాళీసహస్రము నేర్చియున్నవారిం గాంచిన నాశాపమోక్షమగునని వేచియుంటిని నీమహత్వమున నేఁడు నాజన్మపావనమైనది.

అని దీనముగా వేడుపన్నగము నుగాంచి విష్ణుదత్తుఁ డెంతకార్యమని కాళీసహస్రస్తోత్రమెంతటి ప్రభావమున శాపము వదలి దివ్యరూపముంగాంచిన పన్నగము! ఆర్యా! నేను శాపహీనుడనైన నాగేంద్రుడను. నారాజ్యమేల బోవలయును. ఈచక్కనిచుక్క యింద్ర నాతనయ. ఈమెను వివాహమై మాఖ్యాతినిల్పుము. అని నభోమార్గమున బోవుటయు విష్ణుదత్తుఁడా ప్రకృతి పరమసాత్త్వికంబుగా నింద్ర బెడ్డి యాడి యారణ్యమున నొకకుటీరమును నిర్మించుకొని భార్యాసహితుండై యిష్టదైవతమగు కాళికాదేవిని జపించుచు యోగమగ్నుఁడై కాలమువుచ్చుచుండెను. ఇంద్రవలని యనుకూలదాంపత్యమున కత్తమామలగు భిల్లులు గురువగు సత్యమహామునియు విష్ణుదత్తుని బహుధాశ్లాఘించుచుండిరి వారియన్యోన్యమున కంతులేదు.

ఇటయొద్ద కాంభోజుఁడు ఎచ్చటిజాతకమా! కర్మమా! ప్రియపుత్త్రిందేమయ్యెనో పాపమా అని బెంగపెట్టుకొని దినమొకయుగముగా కష్టమున గడపునంతలో నొక్కశుభలగ్నమున త్రిలోకవేదియగు నారదమహాముని యాన్ర్పపాలునకతిథిగావచ్చెను. కాంభోజుఁడాతని నుచిత

సత్కారంబులదీర్చి యాశీర్వాదమంది సుఖాసీనుఁడై నపిమ్మట కుశల ప్రశ్నమూలమున నమ్మహాత్మునితో దనసంసారకష్టములు వెడలఁగక్కు టయు నారదమహాముని పరిహసించుచు ఓయీ జాతకము వృథయగు నా. ఎఱింగియు నజ్ఞానివేరువేల నైమిశారణ్యమున నీపుత్రుడుపంచము ద్రాసిద్ధుఁడై రాజ్యాంకచిహ్నములతో సుఖమై యున్నవాఁడు. అదినా దెల్పు శుభవార్త. అని యత్తరక్షణను యాకాశమార్గమున కంతర్ధాన మయ్యెను.

కాంభోజుడంతహర్షించి సేనాసమేతముగా తరలి యరణ్యప్రాం తమునకుబోయి తనరాకవృత్తాంతమామూలాగ్రముగా నివేదించినంత నగస్త్యమహాముని యోగనిద్రావిసర్జుడైన విష్ణుదత్తుని యింద్రాదేవిని మేల్కొల్పెను. వారిరువురు మునీంద్రాజ్ఞను శిరసావహించి జననీజనకులకు ప్రణమిల్లిరి. కాంభోజుడు తనయుద్దేశ్యముదెలియజెప్పుటయు వృద్ధజన నీజనకులనైయున్న రాజ్యభారము మాన్పుట పుత్రధర్మమనియెంచి విష్ణుదత్తుడు భార్యాసహితుడై భిల్లయాత్రికలవెంటగొని బ్రహ్మాండ మైన వేడుకలమధ్యదేశము బ్రవేశించెను. ఒకశుభముహూర్తమున నింద్రాదేవిసహితముగా విష్ణుదత్తునకు బట్టాభిషేకమహోత్సవమగు టయు గాంభోజుడు రాజకార్యములవీడి పరమార్థసిద్ధికై వానప్రస్థు డయ్యెను. అగస్త్యకపోక్తమగు పంచముద్రాభిషేకుడై కాళీప్రసన్నత నేర్పి యుహామున నరివిజయము బరమున మోక్షసిద్ధిగాంచి విష్ణుదత్తు డిలాతలము బహుకాలము లోకరంజనముగా నేకచ్ఛత్రాధిపతియై యేలెను. దైవయోగమిట్టిదేగదా!

పుష్పశరచక్రవర్తి కథ



తొల్లి భూదేవికి అలంకారమువలెజెల్లు మాళవదేశమునకు ధర్మపాలుండను సార్థకనాముఁడు ప్రభువుగానుండెను. ఆయనపట్టపుదేవేరి సుగుణరాసియగు విమలాదేవి పుత్త్రసంతానమునకై బహునోము లొనర్చునంతలో దైవవిశేషమున విమలాదేవి గర్భవతియైనది. ఆసంతోషమున రాజదంపతులు మిక్కిలి విలాసముగానుండిరి, ఇదేసమయము గ్రహించి శత్రురాజులు మాళవదేశముపై యకారణముగాదండెత్తివచ్చుటయు నిష్టోపభోగముల మునిఁగియున్న ధర్మపాలుఁడా వైరిక్రియను చారులవల్ల గ్రహించి పోరుమాని రహస్యబిలద్వారంబున దాను ప్రియభార్యయు నరణ్యములకు పారిపోయి ప్రాణములు దక్కించుకొనిరి.

రాజ్యము శత్రుస్వాధీనమయ్యెను. ఆకష్టకాలమందే యొక మగశిశువుద్భవించెను. గోరుచుట్టుపై రోకటిపోటని నిర్భాగ్యదశలో బుట్టుటయు నాబాలకున కుగ్గుపాలుకూడ కరవయ్యెను. శిశువు పాలు లేక గోలపెట్టుచుండెను. అన్నాతురులై రాజదంపతు లరణ్యమునం బడి కందమూలాదిఫలముల సంగ్రహింపపోయిరి. అంతనాచేరువనవృక్షమును జెనక మెక్కుచున్న గజేంద్రమొండాపొరుసున బాలునిగాంచి కృపగల్గి వానినితనతుండాగ్రమునహత్తిపట్టి పోయిపోయి జనవాసమగు నొకగొల్లపల్లెలో నాబాలకుని పదిలముగా డించి యదృశ్యంబాయెను. పార్థా! కొఱ్ఱగింజంత సుకృతమున్న కోటిలాభప్రాప్తిగాకమానునా!

ఆపల్లెలో పుత్రహీనుఁడయి దేవునిగూర్చి తపించుచునొక్క యాదవుండా బాలుని దైవదత్తముగాగొని యింటికిం గొంపోయి యల్లారుముద్దుగాసాకి యాతని యపురూపలావణ్యాదిలక్షణ చిహ్నముల కలరి యాతనికి పుష్పశరుఁడను సార్థకనామమిచ్చి పెంచుటయు నతడు

గొల్లల మనంబునకెక్కునట్లు వినయవినీతులునై వారియాజ్ఞానుసారము గొల్లమంద మేపుచును వారికిఁ బెన్నుగఁ బెండ్లగాపు డయ్యెను.

ఇట్లాలమందల మేపుచు పుష్పశరుఁడు తోడిబాలురఁ గూడి యరణ్యమార్గముఁ బట్టి పెక్కు దవ్వేగి యలసి విశ్రమించెను. సాయంసమయమగుటయుఁ గాపులు మేలుకొన దయ్యెను. కానిమంద యనా ప్రకారమింటిమార్గముఁ బట్టి సురక్షితముగా వచ్చెను. పుత్రుఁడేల రాడయ్యెనో గత్యంతరము గానక గొల్లవారు బహుక్లేశపడి విచారించిరి కాని వ్యర్థమయ్యెను. అప్పుడొక నాగకన్యక పదియారింటికోటి సౌందర్యాకారుని వరునిగా సంగ్రహించి తన ప్రియుడగు కాంతుండాతని యనేనాల్తుగా నెత్తి యాకాశమార్గమున నాగలోకమునకుఁ గొంపోయి తూఁగుటుయ్యెలలో నుండి తనగాంధర్వవివాహము త్రివిధ నాగములు వశగతెత్తి యూడ నద్భుతముగా గానమొనర్చుచుండె. ఆ కులికిడిని పుష్పశరుఁడు మేల్కాంచి చూచెనుగదా! అతనినాకొండ్రు భ్రాంతికి పట్టుదగ్గములు లేవు అతనికంగారు గాంచి దేవాంగన మృదుమనోహరముల పిల్కెను. ప్రియనాథా! నిన్నేలచిన కాంతను, గంధర్వను నందానాపత్నిగా నన్నేల యేల నుపేక్షింతువు? నేను నీ నాగాగ్ర్యగాటియే పొందఁబోవునని యానపయించి ప్రేమనభి సంభవల హాలి చిప్పైకొంటయు పుష్పశరుఁడు సహితము మన్మథానాథ సన్నుతుండై కీర్తనమురచి యామెగూడి యిష్టోపభోగంబుల ననుభవించుచుండెను ఇట్లు కొంతకాలము జరుగగా నంతలో యదృష్టమునఁ బొందిన పుష్పశరునిపై యసూయచే తోడికాంతలకు గుసగుసలు పొడచూపెను. ఒకనాడేకాంతముగా నున్న తరి యాపన్నగాంగనలు పుష్పశరునిపై యీర్ష్యదీర్చుకొను ప్రకారము బలమునఁబట్టి యధోలోకమునకు నెట్టివైచిరి. ఉభయభ్రష్టత్వము పడిన వ్యసనమని పుష్పశరుఁడు తలక్రిందుగా నొక పర్వతాగ్రమున ప్రాణావశిష్టముగా బడియుండెను అది ఋష్యశృంగమహర్షి యాశ్రమము.

దిక్కులేని మానవనిస్మృత్రాంతము మహాముని తన దివ్యజ్ఞానశక్తిచే గాంచిన తనే గంభీరముగను యాత్రికులతో నిట్లనియెను. ఓయీ! అర్భకా! పూర్వకర్మానుసారముగ నీ సంసారము మారినది. గతంనాస్తి నీవు రాజపుత్రుడవైతివి. భగవానుని వశమునకు యాదవాన్వయమును సహితము పెంపుగాంచే గాంధర్వవివాహమ్ము నేటికెట్లు సదసుబుట్టుదవైతివి. కాలగతి తప్పని సంసారము దుఃఖము. నాయూత్రిమ దానమగు పిపీలికాది బ్రహ్మపర్యంతము సదసద్విచింతనేగాక మహిమాన్వితమగు నైహించి తెకూడదు. కావున నీవును ప్రియశిష్యుడవై సంసారక్లేశనాశనమగు నాదివ్యము ప్రబోధచేయుమంచుమను. అని యాజ్ఞాపించునంతలో ప్రాగ్జ్ఞాన సంపన్నుడై పుష్పశరుండాముని పాదములకు లేచి నమస్కరించి మహాజ్ఞానా తిరుగనేర్చు మహాభాగ్యము దయచేయించి నన్ను కృతార్థునిజేయుమని ప్రార్థించెను. ఆ బుష్యశ్రేష్ఠుండాతని శుద్ధాంతఃకరణుడౌనని యోగముగనాలోచించి గాంచి సన్నిహితుని 'ఓయీ' ఇది తారకమంత్రము. టీహాకాష్ఠపురులకు గొప్పదిప్పుడు పరజన్మ సాధించు దివ్యమంత్రము. ఇది శుద్ధాంతఃకరణుడవై ప్రణవాత్మకమగు నోంకారసహితముగా జపించి జన్మమేకాదు. దైవికమును సహితము సాధించనేర్తువు ' పొమ్ము అని తారకమును బోధించి దేశమొసగి యిదే ఐహికాముష్మికసుఖములున్న తావు గందువుగాని వేగిరింపుమని యాశీర్వదించి పుష్పశరు నామహాముని యాత్రికులను గడపించెను. తారకమహాత్మ్యముచే నను కొన్నంతలో పుష్పశరుండింద్రలోకము గాంచెను అచట తన తల్లిదండ్రులు, గొల్లదంపతులు కేళివిలాసముగా నెనుకైరి. తన భార్యయగు సుందరవల్లిమాత్రము బహు విచారముగా గాన్పించెను. పుష్పశరుండిది కలయో నిక్కువమో యెఱుంగం జాలక నెట్టయెదుట మహేంద్రునితో ముప్పదిమూడుకోట్ల దేవతలు సేవింపవిలాసవిభ్రమంబువలన

త్యద్భుతముగానుండుట దేవేంద్రుడుగా గ్రహించి నమస్కరించి ద్రవో
ర్త్తమా! ఇంగలి చిత్రార్థమేమి? అనుటయు గంధర్వపతి హాస్యముగా
పుష్పశరా! ఇది మంత్రప్రభావము? నన్నేల నీవు గౌరివల్ల నీయర్థము
గ్రహింపుమని యాజ్ఞాపించెను. అంత తల్లిదండ్రులిట్లనిరి. తనయా సి
న్నడవిలో గోల్పోయి దిక్కుమాలి మతిభ్రష్టులమై విరక్తిచే సన్న్య
సించి మహాత్మ నియతిచే సిందర్లోకముసాధించి మాకర్మఫలముగా
నిన్ను గాంచుభాగ్యమబ్బినది. సార్థకజన్ములమైతిమి, అని హర్షముతో
గౌగలించుకొనిరి. గొల్ల దంపతు లన్నా! నీవానాడు రాకుండుటచే
మాకు ప్రాణదుర్లభముతోంచి దత్తపుత్రశోకము భరింపలేక నేను భా
ర్యయు నాప్రాంతమున కాళిదేవాలయమున బలిపీఠమునంబడియొక్క
పెట్టున కత్తికెరయైతిమి. మాసంకల్పసిద్ధివల్ల నిన్ను గాంచుభాగ్యము నే
డు గన్నుల కరవుదీరగ గలైను. అని ప్రేమారముద్దాడి కన్నీరుగ్రించిరి. మం
దారవల్లినంతు వచ్చినది. ఆమె నిజనాథుని పునర్దర్శనంబున హర్షపుల
కితగాత్రయై బిగియార గౌగలించే తన్నుగూర్చి చెలులొనర్చిన యప
రాధమునకు మన్నింపమని ప్రార్థించి పుష్పశరునియనుమతిపై యింద్రా
దిదేవతలు పితృవ్యులు బహూకరింప నొక్కదినంబున వివాహమై సుఖ
సంపదలనుండిరి. అంతనింద్రుడు వారిగాంచి యిట్లనియె మీరెల్లరు తపో
భిన్నముచే నిట్లు పరమపదము గాంచిరి. కాని మైహికభోగసంపూర్తి
కాలేదు. కావున నిహలోక సౌఖ్యములు గొందురు వెడలుడని యా
నతిచ్చుట యారాజదంపతులు వృద్ధులాదిగా మహాపుణ్యాత్ములు భూ
లోకమునకు విమానారూఢులై వచ్చిరి. పుష్పశరుడు మందారవల్లియు
ననోన్యానురాగముల సాటిలేనికీర్తిసంపదల నిలయమైభూమిలోకమె
ల్ల పాలించి పిమ్మట తారకోపసంహారమునజేసి పారలౌకిక స్వర్గసుఖ
ములంది నేటికిని తన్మహత్త్వమున లోకవిఖ్యాతింగాంచిరి. అనపని పా
ర్థుండు బావా! ఇదియంతయు మీకాలోలేదా! మంత్రిమెల్ల గోప్యము

జేతురుగాని మీకృపార్థినైన నాకైన యీతెరవువకాంక్షించి బ్రోవుం డని హాస్యమాడుటయు నరనారాయణులు నాటిరేయి విశ్రమార్థము పోయిరి.

దివాకరమహారాజు కథ.

తొల్లి యిలాతలమున కలంకారమైన పాండ్యదేశమున్నది. వివేకవర్ధనుడను మహారాజు దేవేరియగు గుణవల్లితోంగూడి ప్రజాహితముగా రాజ్యమేలుచుండెను కాని పుత్రులులేనికొరత నెమ్మనమున బాధింప భార్యయగు గుణగల్లి నృపాలునిజేరి! నాథా! పూర్వము సంతానార్థము పుత్రకామేష్టి నొనర్పలేదా! ఆ నమష్టిఁచేయుదమని గట్టిగా ప్రేరేపించెను. వివేకవర్ధనుడిష్టబ్రాహ్మణయుక్తముగా నావ్రతము సంకల్పించి సాంగముచేసినంత నీశ్వరుండు మెచ్చి పాయసాన్నమిచ్చిన నారగించి గుణవల్లి గర్భముడాల్చి సవ్యముగా సుఖప్రసవమై దివ్యతేజోమూర్తియగు నొక్క పుత్రునింగాంచెను. సూర్యోపాసనమునం గన్న సంతానమగుటచే దివాకరుడని యన్వర్థముంచి జాతకర్మాది విధ్యుక్తములొనర్చి యల్లారుముద్దుగా ప్రాణప్రదముగా బెంచుటయు రాజకుమారుడు సహజవిద్యాభిలాషిగావున నిజసూక్ష్మబుద్ధి వినియోగించి యనతికాలముననే వేదవేదాంగములు ధనుర్విద్యాసహితముగా నేర్చి దోర్దర్పమున నాటి నృపాలురలో పేరెన్నికంగాంచి తల్లిదండ్రుల కన్నులపండువయ్యెను.

చేరదేశాధీశ్వరుం డనంతవర్మయను నృపాలుండు ద్వితీయరూపసంపన్నయగు గర్పూరమంజరియనుగాంచి యామె యుక్తవయస్కురాలగుటచే స్వయంవరముం జాటించెను. ఆశుభలేఖార్థముల గ్రహించి

రాజమర్యాదకై దివాకరుండు సహితముఁబోనుద్యోగించెను. లేని సంతానముగుటచే వివేకవర్ధనుఁడు సభయముల నిజకుమారుని వలదని మందలించెను. అయినను నిజవిద్యాకౌశలముఁజూపవిదేమిరాదపోదనుని నిశ్చయించి దివాకరముందు స్వయంవరమునకేగెను. ఒక మత్స్యయంత్రము పన్నిదముగానొడ్డిరి. రాజన్యులాశోధ కాగలేక వికలులై పోయిరి. దివాకరుఁడు మేటిమగని గదాయను ధైర్యమున బాణమెక్కుపెట్టి దైవవశమున విఫలమనోరథుండయ్యెను. ఆతనివిచారమునకంతు లేదయ్యెను

"అయ్యో! తండ్రియాజ్ఞను మీరిన పాతకము! ఇచ్చట గర్వభంగము. పై దప్పులానన్యపుంజమగు కర్పూరమంజరి చేజిక్కదయ్యె ఇక ఎమోమొత్తి యింటిపొంత పోదునని భిన్నమనస్కుండై సన్న్యసించి వెడగువోలె చెట్టుపుట్టలమెట్టి యారణ్యమున బొబ్బ్రిద్దుపుచ్చుచుండెను. అచ్చట మహామంత్రవేత్తయగు భాస్కరభట్టారకుండా బాల్యచేష్టలు గ్రహించి మెల్లగా జేగబిలిచి యుదంతమంతయు వినిబోయి బాల్యవైరాగ్యమేల అనుభవానంద ముపదేశించి సన్నునాప్రియశిష్యునిగా నొనర్చుకొందును. రమ్మని తనయాశ్రమముజేర్చి కాయసిద్ధినిచ్చి నపిమ్మట నిట్లనియె జీవాత్మపరమాత్మయను భేదబుద్ధిలేదు. నేనుతారతమ్యలమాని సర్వం విష్ణుమయం జగత్తని గ్రహించిన వాడవేనిచిదానందయోగివైతివి. అత్మానందమే పరమసుఖమీా రహస్యముగ్రహించివిచారముడిగి దైవదత్తముగు ధర్మకార్యములదలకొని నిగ్రహింపుము. అని సెలవిచ్చిపంపెను.

దివాకరుండా మంత్రమహత్త్వమున నచిరకాలమున నొకమహావృక్షము జేరుటయు నందొక్క సర్పము మాని పై బ్రాకి కొమ్మలందలి నానావిధపక్షిజాలమును సంహరింపనుండుటయు నహింసాపరమోధర్మం అని దివాకరుండా పన్నగముపు డాసెను. ఆవిషజంతువు కరవా

లము విరిచి నిజపౌరుషముచే రాజకుమారుని కరచుటయు నతడు స్వ హాతతప్పి క్రిందబడి యసువులు గోరంగెను. పైనున్న పక్షులీయవస్థం గాంచి 'అయ్యో! పుణ్యమునకుబో పాపమెదురైనది. ఈమహాత్ముని బ్రదికించినగాని నిద్రాహారములిచ్చగింపము. అని తల్లిదండ్రులువచ్చిన వరకు శపథమొనర్చియుండినవి

పెద్దగండభేరుండములు వచ్చుసరికి పిల్లలన్నియు హర్షముమీఱి మృతకళేబరముం జుట్టుముట్టి విచారించుటంగాంచి నెమ్మదిమీఱ సర్వ వృత్తాంతమెఱింగి వానినోదార్చి ధైర్యముంజెప్పి వృద్ధగరుడాలు తిన్న గా మాల్యవంతమునకేగసి యచ్చటి మృతసంజీవినీ వేరునుగొని తెచ్చి తత్రాభావంబున బడియున్న దివాకరుని బ్రదికించి యతడు తెప్పరిల్లిన పిదప మహాత్మా! నీయుపకారమునకిది ప్రతిగాదు. కావున నొండువర మిచ్చెదము కోరుమని బలవంతముజేసెను.

అంత రాజకుమారుడు ఇట్లనియె! హితదైవతములారా అశ్లేని చేరుచు పుత్రిక కర్పూరమంజరిని వివాహమొనర్చినయుపకారముకంబొం దు. లేకున్న నాకీనైపరీక్ష్యముగత్యము లేకుండెడిది. అటులయు నాశకు నపక్షులమిత్రముగ బ్రొక్కపక్షులతో సంప్రతించి ఆహా సర్వ మార్గశ్యసిద్ధులకు సిద్ధివినాయకుండే కారకుండగును. కావున ఖేదో వాచోపహతుండనున్న గణేశియును మంత్రమున సిద్ధి నొసంగితిమి. కావుననిప్పుడు జయము కరతలామలకమని హెచ్చరించి దివాకరుని మూపున దాల్చి వాయుగమనంబునజేర రాజ్యపట్నవీధుల దించుట యుంజూపగా చిత్రగమనముగాంచి యత్యద్భుతపడిన దివాకరుండు పురి వీధినున్న జేగంటమ్రోయుంచుటయు గర్పూరమంజరి భర్తమొగమువా చియున్న దీనవయాన్వన, నవమన్మథాకారునిగాంచినంతన సుప్పొంగి చేబట్టి మత్స్యయంత్రమును జూపుటయు గణేశమంత్రప్రభావంబునసత డావిల్లు జూపరు బ్రహ్మానందపడు నిల్లువ చుటయునీడేరెనముగువయువివా

హితయింటనున్నదను తలవంపు బాపుకొన్నందుకు చేరుడావెంటనే దివాకరుని బహూకరించి యల్లుంగా నంగీకరించెను. కర్పూరమంజరి వినయాత్ముండగు నిష్టవరుని మెడలో పుష్పహారవైచుటయు వృద్ధగరుడాలుసహితమా యుత్తమ తరుణమున నూత్నదంపతుల నాశీర్వదించెను. పిమ్మట వధూవరుల మితకిట్నములతో తరలి గరుడునారోహించి చేరుని యాశీర్వాదముపై వచ్చి యాకాశవీధులవెంబడి పాండ్యదేశము వచ్చి చేరిరి. సుతహీనుండనని పాండ్యుడు గుణవల్లియు ప్రాణావశిష్టులుగానున్న వారినూత్న వధూవరులంగాంచి ప్రాణములేచివచ్చి యానందబాష్పములు విడచిరి. పురజనుల యానందమునకు మేరలేదు. కర్పూరమంజరి ప్రియభర్తయంక సీమడిగ్గి యనుమతిపైని యత్తమామలకు నమస్కరించినది. గరుటాలు సాష్టాంగ దండములుపెట్టెను. ఆ యాహ్లాదమధ్యమున నొక్కయుత్తమతరుణమున దివాకర కర్పూరమంజరులకు బ్రహ్మాండముగా పట్టాభిషేక మహోత్సవము జరిగెను. దివాకరుండు బ్రత్యుపకార బుద్ధియగు గరుటాలునకు నిజోపదేశానుసారముగా చిదానందయోగము ధారవోసెను. గరుటాలు సంతసించి గణేశమంత్రోపదేశమున వృద్ధరాజదంపతుల కమృతవాక్సిద్ధినిచ్చి వెడలెను. ఇట్టి యద్వైతసిద్ధివల్లనేకదా పార్థా! జన్మతరించి దివాకరుండాచంద్రార్కము బేరెన్నికగాంచు చక్రవర్తియయ్యెను.

జయాంక మహారాజు కథ.

మున్ను త్రిలోకపూజ్యమగు గంగాతీర్థముననున్న పవిత్రక్షేత్రమగు వంగదేశమును చిత్రకేశు మహారాజు ప్రజానురంజకముగా నేలుచుండెను. ఆయనకు చతుర్వేదములట్లు, తామ్ర, చిత్రి, హంస,

విజయధ్వజులను నల్వురు పుత్రు లమితవిద్యాపారగులుండిరి. రాజు వృద్ధుండై నందున పౌత్రార్థియై తన పుత్రులకు తగు సంబంధములొనర్చి జీవితములోనే వారి సంతానమును గాంచనెంచి మొదటి మువ్వురుని యొప్పించి పెండ్లికార్యములొనర్చి కృతార్థుండయ్యెను. నాల్గవ సుతుండు జయాంకుండు కడు పిన్నవాడు. ఎందరెందరికాంతల చిత్రపటములంజూపిన నచ్చక పెదవి విరచుటయుం దగు సుందరాంగి లభింపకున్న నాజన్మాంతము బ్రహ్మచర్య మొనర్తునని ఘోరప్రతిజ్ఞ బట్టెను. ఇదేమి కర్మమా అని వృద్ధరాజు బెంగపెట్టుకొన్నంత నేమి కార్య మున్నది.

ఇట్లుండ దవ్వులమళయాళదేశమునుండి యొక జాలకుండు వచ్చి ద్వారముకడ వేచియుండి యనుజ్ఞనొంది తన కనికట్టువిద్య జూపింప మొదలుపెట్టెను. ఆమోళీచూచుటకెల్లరు పిచ్చేసిరి. జయాంకుండు శృంగారాభిలాషి గాన మున్ముందేవేచియుండెను. ఆగారడీవాడు రాజాంగరము మాయంజేసి మామిడిపండులో జూపెను. మంత్రిప్రాణము వారించి గ్రమ్మరి సజీవునొనర్చెను. రత్నము కప్పలుజేసెను. తెరపై రత్నద్వీపవాసియగు గంధర్వస్త్రీనిం జూపించి మెప్పించి బహుధనంబులు బహుమానముందెను. మందేమున్న జయాంకుండా తెరబొమ్మను గామించి తండ్రీ! ఈసుందరి నిజమేయైన వరించితీరెదను. లేకున్న మోహావేశమున బ్రాణత్యాగ మొనర్తునని రచ్చకెట్టుటయు నృపాలుండు జాలరి నెన్నివిధముల నాకాంతవిషయమై ప్రశ్నింప వాడు! అహో! నావిద్యలెల్ల నింద్రజాలములు మాయలనుకొందురా! మంత్రక్రియాశక్తి ప్రభావమునంగాని యా రత్నద్వీపకాంతను సాధింప నలవి కాదు. అని చెప్పుటయు రాజకుమారుని మందలించి ఓయీ! ఆకాశమున మేడ నిర్మించునట్లీయుసాధ్యము చేలకోరెదవు. నాయాజ్ఞ శిరసావహించ లేని దోషము పాలవుదుమునుమ్మా! అని బహిరంగముగా చివాట్లు

పెట్టి వెడలిపోయెను. కాని జయాంతునకామె యెట్టయెదుట వెక్కిరింపుగా మనస్సునకెక్కి యుండుటచే నామెను సాధింతును. లేకున్న నాత్మహత్యయే శరణ్యమని నిశ్చయించి యీ నగరేయి బిల్లు వదలి తెల్లవారుటకు ముందు దవ్వులఘోరారణ్యముఁ జేరుకొనియెను. అచ్చటి ప్రకృతి విలాసమాతని శోకహృదయము నోదార్చి క్రొత్త యూహ కల్పించినది. అచ్చటనే యొక దేవాలయమున్నది. అందు కాళికాదేవిని దర్శింపఁబోయిన జయాంతునకు మనస్సు మారినది. భక్తిచేఁ గాక ప్రాణత్యాగమున నెట్టి ఘట్టముల సాధింతునను పౌరుషము గల్గి నిజత్యాగబుద్ధిచే నశనము మాని యాదేవి ప్రసన్నహృదయమగు పర్యంతమా దేవి సమ్ముఖముననే నిద్రాహారములు మాని తదేకదీక్షతో కాళీజప మొనర్చుచుండెను. అతఁడు భక్తివిజృంభించి యాత్మార్పణమునకు చేతఁ గత్తి నెత్తి పొడుచుకొనఁబోవునంతలో దేవిప్రసన్నమైనది. ఆమె కోరినవరములిచ్చుటయు నొక శబ్దమా ప్రాంగణంబున వినవచ్చెను. ఎవిరా! అని జయాంతుఁడేగి చూచెను. అచ్చటనొక దివ్యాశ్వము దాని మెడలో నొకరాగిరేకు గానవచ్చుట శోధింపఁగా నిట్లున్నది. ఓయీ! నీవు కాళికాష్టమున సిద్ధుండవై 'నమోనారాయణా' యను నారాయణాష్టాక్షరీ పునశ్చరణ మొనర్చినందున నశ్విని దేవతలీసాధనమంప్రియమగు నశ్వసిద్ధి నొసంగిరి. ఇది నీ శోభనార్థమైం దిగ్విజయమొసంగునని యున్నందున జయాంతుఁడు వెంటనే యశ్వము నధిరోహించెను. ఆ దివ్యాశ్వము వాయువేగంబున రత్నద్వీపము జేర్చుటయు నచ్చట నొకరక్కసి గుఱ్ఱుపట్టి సింహద్వారమునం బండి యుండెను. ఇతఁడు సాహసించి కోటలోఁ జేరుసరికి తొల్లింటి తెరకాంత యప్సరోకాంత యిట్లు సాక్షాత్కరించెను. జయాంతుఁడుట్టిపడు మోహము నాపుకొని యామెతో నోయింతీ! నీకీ యవస్థయేల. నన్నుఁ జేపట్టి కృతార్థునొనర్చి పట్టమహిషివై పాలింపఁ జెల్లదేయని దీర్ఘముగా

ప్రేమార వర్ణించుటయు నామె యిట్లనియె. ఓహో! రాజపుత్రు పెండ్లిలో మనోవృత్తి ఘోరమని! ఈ రాక్షసి నిన్నునన్ను హరింపక వీడిన వివాహమంత వేగక! ఈ చెరఁబాపు నుపాయ మాలోచింపుము. నే నలూచియను దివ్యాంగననే మాతల్లి తిలోత్తమ బ్రహ్మఁడను తపోరాశిగానున్న యొక్క బ్రాహ్మణుని రమించి నన్గాంచి యచ్చట వీడిపోయినది. నీయుత్తమజన్మకీ ప్రాయశ్చిత్తమైనది. ఇతఁడునయో విలోసినను నను కామించి చెరఁబెట్టి నేఁడు రేపట బలాత్కరింపనున్నా డు. నాయిష్టములేనివానువుఁ దప్పించి నన్నేల నీవసమర్థుండవల్లొనర్చిన పుణ్యముంట్లుకొమ్మని రహస్యముగా నలూచి జయాంకుని బహుదీన ముగా వేఁడెను.

ఆతండు మనస్సు కరఁగి కాంతా! ఆరాక్షసి ప్రాణమెచ్చటను న్నదో తెలియుము. నేనీపెట్టులో నాతని చర్యలంగాంచ దాగియుందు ననుటయు నామె వల్లెయనినంతలో రాక్షసి మేల్కాంచి యులూచిం గాంచి రేపుగాదా మనవివాహముఁ దగు సన్నాహము లొనరింపుము. అని హెచ్చరించుటయు రాజకుమారుని యుపదేశము వంతున నామె విచారము నటించుచు! ప్రియనాథా! నేనెట్లు తప్పించుకొందును. ఎప్ప టికి భవదీయురాలనే! కాని నాగొప్పతనమునకే మొటరితనమా! మీ రెచ్చటికి పోయి ఎచ్చటనుపత్తురో బహు భయముగానున్నదే! కావున మీరాజీవమెచ్చటనున్నదో ఆరహస్యము జెప్పినను మనస్సు దృఢముగా నుందునని టక్కులొయ్యారముగా బల్కుటయు వాస్తమనుకొని రాక్షసి! ఏమే! అబలా! ఎంతయల్పప్రాణమనుకొంటివా! జంబూద్వీప మెచ్చటఒకవృక్షమునబంగారుబరిణలోవిహరించుసుఖమెన్నదునచ్చనో నాటితో నా ప్రాణముచెల్లు. నేను మహా మంత్రవేత్తనుగదా! పోతుటీగ యైన నారాజ్యమునఁజేరి ప్రాణముతో బోఁజాలదని రజ్జులు బల్కి పోవుట యుమంజసమునన్న యీగరూపమున నీసంభాషణ మెల్లన

జయాంతుఁడాలించి తల యూఁచుచున్నాఁడు.

రాక్షసుఁడు తనదారిని పోయెను. జయాంకుఁడులూచిం గాంచి కాంతామతీ! కష్టములు కాపురముండవు. నేను త్వరితముగావచ్చి నిన్నువరింతునానతిమ్మని ప్రేమాభివందనమంది మేఘరంజిగుఱ్ఱమెక్కి జంబూద్వీపము గరిజేరునంతట నచ్చటొకచిలుక మృతకళేబరము గాన్పించెను. ఆహా! వజ్రింవజ్రీ నభిద్యతి' అని చిలుక చిలుకనుసాధించును. అని తనపరకాయప్రవేశప్రభావంబున నాచిలుకలోఁజేరి రివ్వున వటాగ్రంబునకెగయుటయు నాఁడు చిలుక తననాథుఁడెందుండి వచ్చెనోయని హర్షించి కోటరంబునకు నమ్మకముగా జేరనిచ్చుటయు జయాంకుఁడు శపథమ్మునసాకగా నాచిలుక గుర్రిళ్ళను రేజరేజములు చేయునంత నచట రక్కసుఁడు గిజగిజతన్నుకొని గ్రుడ్లువెలి విగతజీవుఁడయ్యెను. జయాంకుఁడిష్టోపభోగంబుల ననుభవింప నుద్యుక్తుఁడై యులూచి సహితముగా నిజనివాసమునకరుగుటయు వృద్ధులగు జననీజనకులు భ్రాతృవియోగమున శోకించుచున్నదమ్ములు జయాంకునిఁ గాని పునర్జన్మగా భావించి సంతసించి యొక్క శుభముహూర్తంబునను నూత్నవధూవరులకు లౌకికలాంఛనముగు శుభశోభనాదులు యథావిధిగా నొనర్చినపిమ్మట జయాంకునిం గాంచి! ఓయీ! ఆత్మనాత్మని నిర్భిన్నమగు నీద్వైతతారకయోగసంలబ్ధమైన పౌరుషజ్ఞాన సంపన్నుండవీవ దైవతభార్యాయుక్తుండవై పట్టభద్రుండవుగమ్మని యొప్పించి నేలభారముపైనుంచుటయు జయాంకుఁడు మంత్రశక్తి తాత్పర్యమతిర్మై ధర్మయుక్తముగా ప్రియభార్య యులూచిసహితముగా వంగదేశమేకాక సర్వభూమిచక్రమునేలి పరంగున దివ్యసంకీర్తనందె ఓయీ! అర్జునా! సాహసంధమతామపి' అని ధర్మజ్ఞానశక్తిగల్గిన భర్తృఁడెన్నడీశ్వరనుగ్రహపాత్రుండుగదా! కావున దైవికవైరాగ్యమే సుస్థిరకీర్తిసంపన్నతకాలవాలమైనది.

మోహనచక్రవర్తికథ.

తొల్లి భూమికమూర్ధ భూషణమగు నేపాళదేశమును రత్న మన్మరను మహేశ్వరుండు పాలించెను. ఆయనరాణి భక్తిపరురాలు. ప్రమిలాదేవి యీశ్వరోపాసనమున నొక్క దివ్యాత్మ్యుని సుపుత్రునిగా పరముగాంచెను. ఆయనపేరు మోహనుడు. అతడు బాల్యమాది బహుప్రజ్ఞాని వినయసంపన్నుండు. సకలశాస్త్రవేది అతనికి చిన్ననాటనే వివాహమొనర్పయే కైకసంతునయను రాజనీతి దొరంగంజేయ రాజు నిశ్చయించి యనేక ప్రయత్నములొనర్చెను. మోహనునకు స్త్రీగోష్టి యన్న ద్వేషు. పెద్ద తలనొప్పి! నెయ్యయిన నాతని స్త్రీలోలునొనర్పకున్న వంశపారంపర్యమునకు భంగముగుగదాయని విచారించి రాజొక యుపాయమాలోచించెను. ఆరాజ్యమున శృంగారవేశ్యయని పేరొన్నకగన్న మృణాళినియను వన్నెలాడిని రప్పించి ఓసీ! నీశృంగారాత్రశమున మాకుమారుని హర్షింపజేసి స్త్రీవశీకరణమొనర్చెదవా బహుమానరింతునని వాగ్ధత్తమిచ్చుటయు నాటక్కులాడి గాయకుని రహస్యముగా జేరిసభను ప్రార్థించి మెల్లమెల్లన రాగములనుండి సితారునెపమున సరాగములతో దగె. విరక్తుండగు రాజపుత్రుడా పచ్చిశృంగారమొల్లక! ఓసీ! ఇది దృఢచిత్తము కూచా చల్యముగాదు నీయూలు సాగిరా బాలుడువుగాసిపోకుని కోపించి తటున సితారులాగి భూమిపై గొట్టుటయునది ముక్కముక్కలై పోయెను. మృణాళిని నచ్చిన కార్యభగ్నమైనది. అంతట సైపనేర్చనే; చివాలున ఓయీ! రాజునీయు, పురుషుననియు మాబికమింత చేముట్టి సరసమా; బహుమానము పోయెనే! నాజీవనోపాధియగు సితారున కేమిచెప్పెదవు- సిరాసముర్యాద కాపా

దుకొమ్మా! అని ధూర్తచిత్తముగాబల్క సహజకోమల హృదయుండై
రాజకుమారుఁ డోసీ! నీయందమునకై గాదు. నాయవివేకమునకై
యీముద్దుటుంగరమీ చిత్తరువునకు బ్రతివేతనమిచ్చితి. నన్ను క్షమింపు
మని దయామతియై వేడుటయు మృణాళిని రాజుతో నేచేసినప్రతిజ్ఞ
చెల్లించి యతనినొప్పింప జాలకపోతినికదా! ఈమానవకాయ బుట్టికే
వజ్రపుటుంగరమొక బహూకృతికాన నీవేళనున్నాఁడో యతడు మరికని
పింప రాదని నిజలాభమునకు హర్షించి వేరొకతావునకు బోయెను.

పోగానే విదర్భదేశము చేరెను. ఆనృపాలునికొక్కప్రియపుత్రి
కకలదు. ఆమెపేరు శశిరేఖ ఆమె సంగీతవిద్యాంసురాలు కళానైపు
ణ్యమతుల సతులరీతుల బహూకరించుచుండును. ఈవృత్తాంతమెరింగిన
మృణాళిని రాజాజ్ఞనంది యంతఃపురంబుజేరి నిజగానవిన్నాణమున శశి
రేఖను హర్షింపజేయుటయు నామె ఓసీ! నీకేమికావలె ననుగ్రహింతు
ననగా నిట్లనియె! అమ్మా నేనేమి యర్థింతును. వేశ్యనుగదా. నాచిత్తా
రు వైరాగ్యమూర్తియగు నేపాలుడు వృథాకోపించి యత్తునియ లొన
ర్చెను. నాటినుండి నాకు చిత్తారు సరియైనది లభింపక మొండిచేయిలా
నేమియు దోపదయ్యెను. మీచిత్తారు దయచేసి మన్నింపుడు. రాజుల
కు రాజులేమగదా నిగ్రహానుగ్రహ యుక్తులుగాన మాదిమాకిచ్చుట
మడిమాన్యములట్లని హర్షింతునని యనేకవిధముల బడివేడెను. మో
హనరాచకుమారుడు వైరాగ్యసంపన్నుడను పురుషశబ్దము విన్నంతనే
నవలావణ్యవతి యగు శశిరేఖకింత శృంగారము తొలకెత్తుటయు నేతత్
వృత్తాంతము సాంతముగా నెరుంగ నుత్సహించి మృణాళినీ ఈచిత్తారు
రాజయోగ్యమైనది. అయిన మాటదప్పుట నుచితముసుట నిచ్చుచుం
టివి. కాని నీవేమిబహుమాన మియ్యగలవు అని వేళాకోళముగా నడుగు
టయుగ్రహించి మృణాళిని యిట్లనియె. రాచపట్టీ నేనేడ బహూకరించు
టేడ. సిగ్గుచేటు అయిన మోహానునిచే నాపోయిన చిత్తారు మీదయా

వివేకము గ్రమ్మరి వచ్చెంగాన నప్పటి బహుమానమును నిరత్యాంగు లీయుఁడమే తిరిగి మీకిచ్చు చిత్తారుమూల్యము దీనికి గ్రహించుమెన్న టికైన శ్రేయోదాయకమే. ఈయంగుళి నేనుగాను నాసరసునైన మాట్ట నర్హతలేనిది అని పలదన్న బిరాను తీసియిచ్చి చిత్తారుతో సద్య శ్శ్యమై పోయెను. అంతనట నేపాలురాజు కుమారు వ్రేలియుంగరము ధగద్ధగలు గానక ప్రశ్నింప నాతఁడిట్లనె. అయ్యో నేను పరమసన్యాసిని. భార్యలేల. రాజ్యవైభోగములేల అని మొఱపెట్టగా సమలోష్టకాంచనునకు వెర్రి చేతిగాయివలె నీయమూల్యవస్తువేల? దయ్యము ముందు బిడ్డలు బ్రదుకదురా ఆయంగుళి నాడే మృణాలి కంగతమైనది. నాచేయిదాటి యడిగి లాభమేమి? అని వెక్కిరించినట్లు ననుత్తరమిచ్చిన సుతుని నిర్భాగ్యమునకు నొంచి ఓయీ తులసికోటలో గంజాయి మొక్కవలె పూర్వోత్తరంబగు నుత్తమవంశమున జెట్టుచెడు కాలమున కుక్కమూతిపిండేయుని నీవిద్ధళిల్లి నాకొంపచేటు దెచ్చుచున్నావు. అయ్యో నావంశ నాశంకరుఁడవై బ్రహ్మచారివైతివే ఆయంగుళి గల్గినవాఁడే మనవంశోద్ధారకుండగు నని పూర్వము మయబ్రహ్మ వరమిచ్చియుండెను ఆహా వేశ్యాసంతానమె ధర్మాసనమగు నేపాళసింహాసన మధిష్టించి పరిపాలించునది. అని సుతుని బహుధానిందించి గతంనాస్తియని స్మశానవైరాగ్య మూనినట్లు మిన్నకుండెను.

మోహనుండంతకుమున్నె పూర్తివిరాగియై సంతలో నాపట్నమున నొకయువతీలలామ పద్మనారేంద్ర పాత్రియము యోగినివచ్చి దుర్గాలయములోనున్న మునిమఠములో లోకము మెచ్చునట్లు సార్థముగా వైరాగ్యోపదేశ మొసఁగుచున్నదన్న శుభవార్త రాజకుమారుని చెవిని బడెను. పోయి దర్శించి ధర్మసందేహనివృత్తియైన లెస్సనియెంచి రాజను గర్వంబులేక పాదబాలయైపోయి యామెకు తన్నెరింగించి యాజ్ఞపై సుఖాసీనుండై నచ్చిన వృత్తాంతమామూలుగ్రముగాని వేదించి ఓమహా

శక్తిసంపన్నా! లోకార్థమున సంసారమే శ్రేయమీసన్న్యాస సముత్తమ మొనిర్దేశించుట వైరాగ్యచర్చగదా కావున నభిప్రాయమేమని తర్కించియడుగుటయు నాయోగిని సాభిప్రాయముగా నద్వైతహో భేదాద్వైతవ్వ వందని పురుషార్థసిద్ధికి గతినిదానముగదా కర్మారంభములకెల్ల సాంసారికమే యుత్తమము. కర్మభ్రష్టమె యధోగతికంటె గృహస్థాశ్రమమే యుత్తరోత్తరాభిమతము. అభేద్యప్రేమతత్వమునకు భక్తితారుణ్యమున కీగృహచిద్విలాసమే జ్ఞానాత్మ. అట్టిది సాకల్యసంసిద్ధమగు న గాంగి భావము గల్గియుండవలెను అనుకూల దాంపత్యసౌఖ్యమే గృహస్థాశ్రమమునకు ప్రతిషిద్ధోపయుక్తముగు వైరాగ్యము

అనుటయు నాసదుత్తరమునకు దగు ప్రత్యుక్తి, అంతకుమించు వాక్చాతుర్యము. దానికే పీటమగు రూపవిలాసము గ్రీసిడజాడల గట్టివైరాగ్యమునిన మోహానుని దృఢచిత్తసహితమొకర్కొపును భ్రమింపజేసెను. ఆతడహో! ప్రతిజ్ఞాభంగమైనట్లున్నదే చూచిరమ్మనఁ గాల్చివచ్చినట్లు ప్రసంగవశమున నెమ్మదిగా సంసారబంధము గన్న గంతకాలి పగ్గముగానున్నదే అని విచారించేయు యోగిసీ వైరాగ్యసుప ?నకు తుదినింక గతిర్నాస్తియని బహు మోదితయగు సంతిగజేబట్ట జన్మాంతరించునా యేమి! అని ప్రశ్నించుటయు శశిరేఖ నెమ్మిగముసహితము మూలమట్టముగా చలించినది. అయిన సోపదేశమునం గాని మృషాభిలాషల కానిశ్చలచిత్తము వశీకరణముగాదని యామె ప్రశ్నగా నమ్మియున్నందున నిట్లు తార్కాణించెను.

రాజకుమారా తత్త్వార్థసిద్ధుండనగు దునని యాడియుంటివే అప్రతిస్వగతిర్నాస్తియనిగదా పూర్వము జనక రాము. దశరథ, అంబరీషాది రాజముఖ్యులు వివాహితులై సంసార సుఖదుఃఖముల సానబెట్టిన హృదయపేటినేగదా యీశ్వరకైంకర్యమొసర్చి జన్మరాహిత్యము నందిరి. ఇల్లుగెల్చి రచ్చకెక్కవలెంగదా! పూర్వానుభవములేని శుష్క

వేదాంతగోష్ఠి నెట్టి మోక్షప్రాప్తి నమ్ముచు సత్పురుషసహకారి కాని రిత్తనేల ఫలము పొందనేర్తునే! కావున భక్తియోగమునకు పరాకార ప్రేమార్చన సాఫల్యమాత్రయును సత్పురుషాధారమే కల్పవృక్షము అనుభవహేతువులని వృథాకార్యములకంటె మూర్ఖత్వమే యుత్తమఫలదాయకము. నిష్ఫలోపాసకులకు ద్వేషహీనాత్మకవేదాంతమేల! జ్ఞానికి బ్రహ్మానందమగును. అది గృహస్థాశ్రమస్థ [illegible] యోగ్యమని బహుధా నాక్రోశాక్రోశించుటయు మోహా [illegible] గము నేర్చుకొనుచుండెను. యోగిని సహజాబలస్వభావయు [illegible] వేశయగుటచే చల్లకువచ్చియుం తదాహనేల సని తెగించి యొట్టకేలకు [illegible] ! ఓహో! మహారాజా! వైరాగ్యప్రపత్తికి [illegible] ! ఇదేనా ప్రతీక్షించు పౌరుషమేకదా! ఇదే [illegible] ! [illegible] దశరీరప్రతిభా విశేషములు [illegible] లాభమేమి అనాకూలదాంపత్యమునకు [illegible] వేచియున్న [illegible] నలువింతయు గాథవైరాగ్యదారాస్థలో ముంచి మాయకల్పించినది. ఇకనే సహింపజాల! [illegible] దాసకలత్రనైన [illegible] నామరూపదేశ కల్పనమాత్రమైన నా [illegible] బోధనం తలో మోహానుమంత్రించియు [illegible] అహో [illegible] లనూ నాయనో బలములకి [illegible] యగ్నిపరీక్ష [illegible] యోగికి [illegible] గావసం తముని [illegible] అ [illegible] మోహాతిరస్కార మొనర్చిన [illegible] శక్తిలేక స్త్రీసాహసము జేసి రంతుబట్టి, నాప్రాణేశ్వరా నాసరాకరించినంత [illegible] చూతుముగాసయ్యె అని దుఃఖాతిరేకమున దుర్గామూర్తిల్లి ధ్యానించుచు [illegible] పాగ్ని జలంబుల బ్రాణత్యాగ మొనర్చుకో సంసిద్ధమైనంత నావైపు తపా ఘోరము సహింపనేరక శక్తిలేక ప్రత్యక్షమై [illegible] నుప్రబోధ మహాత్మ్యపా [illegible] కర్మమే నన్ను వేగిం [illegible] యునాసుని బోధ

చునేసమా కానివా శ్రీరాజకుమారా నీబింకములామె లావు గ్రహింప జాలకున్న తాతకు దగ్గునేర్పవలెనా హనుమంతుని ముందు కుప్పిగంతులా దైవసాక్షికమైన చిత్రలక్షణమునం గదాపరమార్థమబ్బును నోరు నవ్వుచూ నొసలు వెక్కిరింపనేల వైరాగ్యసంపన్నుండవేయిట్లు మాటికి నబలల నాటపాటునపీడింతురువో ? హింసాపరమోధర్మః కదా ఇప్పు చిత్తము శివునిపైని భక్తి భామలపైనింగాకున్న యీమెట్టవేదాంతము లేల దైవతముల మోసగించుట ద్రోహముకాదా ఈమెయెడనోహో ఎంతమమకారము జాల్చితివి మరియు మాతృవాత్సల్యమందుహా నీయం గుళిగ్రహించిన భార్యనిన్ను పరీక్షింపవచ్చిన యుత్తమాయుల్లాలగు యోగినియు నిగ్రహింపుము కావుననే యామెగునమొక్క ప్రథమప్రే మార్థిదృష్టుల నీకఠోరవైరాగ్యచిత్తమున హితమాకర్షింపబడి చంచల తనొందదా కావున నీలోచకాంతను కులకాంతను శశిరేఖ నీదగుభార్య గాస్వీకరింపుము. ఈముగ్ధాంగ లక్ష్మీవిలాసమునంగదా నాశ్రీయోదంచిత దివ్యదర్శనభాగ్యమబ్బె నింతనీ జన్మతరింపంజాలదా కావున భక్తి యోగవైఖరిగా నీమెనీయాధీనమొనర్చితిని అని శసిరేఖా మోహనుల నాశీర్వదించి మర్గయాదృశ్యమయ్యెను.

ఆయోగిని విదర్భాధీశ్వరుని ప్రియపుత్రిక శశిరేఖయని యెరింగి వైరాగ్యసంపన్నుని సాంసారికునిగా నేలుకొన్న సుందరాంగి విశేష మహాత్మ్యమును గొనియాడుటయు నేపాలుండుసహిత మనుకూలదాంపత్యము దానితో పాటమూల్య వరప్రసాగము రత్నంగుళిపరిలభించుటయు మహాశ్రీయోదాయములని బ్రహ్మానందపడు చుండగా విదర్భాధీశ్వరుండీశుభార్థములు చారులు మూలంబుగా నెఱింగి గజతురగరథాదులతో సద్భటులతో తరలివచ్చి యొకశుభలగ్నంబున స్వరాజ్యమున నేనూత్నదంపతులకు మేరమీరిన రాజవైభోగములతో వివాహమహోత్సవము విధ్యుక్తవిధానంబుల నిర్వర్తించుటయు శశిరేఖామోహనుల

నిరంతరానోన్యన్యమనస్కులై యాత్మబోధామృతసారులై మేదినీతలము బహుకాలమేలి జనానందముగానే తత్పరము శాశ్వతస్వర్గసౌఖ్యములనుభవించియున్నారు. పాఠకా స్వార్థచింతావేళమున భాగ్యమేయగును కావున తత్వార్థపరాయణులకుచిత ప్రేమానుబంధమే మోక్షప్రాప్తి యయ్యెను.



చంద్రకీర్తిమహారాజుకథ.

తొల్లి లోకవిఖ్యాతమై పేరెన్నికగన్న యంగరాజ్యమొండువిఖ్యాతి చారిత్రముంగాంచెను. జయదేవ మహారాజు శత్రుభీకరుండై ధర్మంబు నాల్గుపాదముల ప్రవర్తిల్ల దేవబ్రాహ్మణ గురుప్రోక్తముగా ప్రజానురంజకముగా రాజ్యపాలన మొనర్చుచుండెను. పెద్దకాలమైన పిమ్మట నారాజేంద్రునకొక్క కొమరుండు బుత్రికయు గర్భపావనముగా సంభవిల్లిరి. రాజకొమరుని పేరు చంద్రకీర్తి. బాలిక నళినీదేవి ఈబాలబాలికలిర్వురు తల్లిదండ్రుల కుభయనేత్రములట్లు ప్రేమమయజ్యోతులై దినదిన ప్రవర్ధమానులై కీయిష్టబాల్యక్రీడల ననుభవించు చున్నారు నృపాలుండా యిర్వురియభ్యున్నతకిచ్చమెచ్చి యొక సద్గురుప్రవరు వారిరువురకు వేదవేదాంగములు, గీర్వాణభాష సంగీతశాస్త్రములు కూలంకషముగా నేర్పించుటయు. 'విద్యావిహీనపశుః' అను పౌరుషజ్ఞానమెరిగి రాజు బాల లావిద్యాన్వితులై దుష్కరమున సమాన ప్రజ్ఞత్వము గల్గి బాల్యలోకమున నమిత విఖ్యాతినిగాంచి మించిరి.

ఇట్లుండ బ్రహ్మమానసపుత్రుండును, త్రిలోకసంచారియు, నా

న విద్యాసంపన్నుండునగు నారదమహాముని తన భూలోక సంచారము చాలించి సత్యలోకమార్గమును బట్టిన భోమార్గమునబోవుచుండెను. సకలదేవతాప్రభువగు నింద్రుని సభాస్థానమున నిష్ట నాట్యకర్త్రులలో ముఖ్యము వలపులచెలియయినయారంభ తన ముర్యాశ్రిమ సంచారముచు సంగ్రహించి మానివృత్తుల గర్హించు నెపమున నిద్రిలోకము దారిసింబట్టి పోవుచుండుటయు నానారాజచందుర్విందును నీదేవవేశ్యయు గగనమార్గంబున నొక్కచో ప్రదేశమున తటస్థించిరి.

ఒండొరులగూర్చి భూలోకవార్తలవిషయమై కుశలప్రశ్నలు వచ్చుటయు నారదమహాముని తననిజకొండీయములకు నైజముగా నో దేవతాకాంతా! అహా! స్త్రీయందముని విశ్రమీగుట దెంతయు హాస్యాస్పదమే! అంగదేశపు రాకొమరుఁడు చంద్రకీర్తి నిజముగా కాముండనం జెల్లదే! సురమాని గంధర్వులెల్ల నాయందచందములముందు దిగదుడుపు. అతఁడే ముల్లోకమున సొగసుకాండ్రలో పేరెన్నిక గాంచువాడని నిర్భయముగా నొత్తిపల్కెను! అందమునకెల్ల యెల్లయై యింద్రుని వలపించి నిజసౌందర్యవిశేషమున నినుప కచ్చడముల బిగియించిన మునివర్యుల దృఢచిత్తముల సహితము తృణప్రాయముగా గాలిపాటుగా వీటబుచ్చి విభ్రాంతిగల్గించి వ్రతాభంగమొనర్చెనను పేర్గాంచిన ప్రేమరాశి సౌందర్యఖని రంభయూ యొకటావికట కపటనాటకము సొంపు తన తనవంపు కొత్తిపొడుపుగా గ్రహించి యామానివర్యునకు సాష్టాంగములిచ్చి! ఆర్యా! సజాతి విజాతమభేదము లనువుగా నిట్లు వక్కాణింతురు గాక స్త్రీప్రకృతిస్వరూపమేయగుట శృంగారము తయు గన్నట్టి భాగ్యమేకాదా! కాదందురా! ఇటు కళింగాధీనుని ముద్దులపట్టి చంద్రికాంతసోయగమునుముందు రతీ పార్వతులు సహితము దివిటీముందు దీపము. ఆరూపవిభ్రమసంపదల కెంతయు నామెంజూచి పరమేష్ఠి తక్క స్త్రీలోకమునకందము కొసరువెట్టియున్నాఁడు. నాఁగాంచిన కన్నులు గావందురా. అనెను. నారదుండుమాని మహా విద్యావేత్త

యోగసంపన్నుడు పైమిక్కిలి వయోవృద్ధు. తాబట్టినపంతేటికి మూడే కాళ్ళని దీర్ఘవాదమునకుం గడంగెను. స్త్రీబుద్ధిం జేసి పైపెచ్చు సహజ వేశ్యాకులమకుటయు గర్వయెల్లున్న తన యౌవనంబు గాంచిన వారైన తన వాదమొప్పుకొందురని ధైర్యంబున రంభయు నారదమునితో సిడి వాదమునకు దూకెను, ఇట్లిరువురు విశేషములతో నారంభించి నామ వాచక సర్వనామవిశేషణములన్నియు ముగించునంతకు మిగుల హోరాహో రవులుకొనుటయు తుదికి సూక్ష్మాంశములు హెచ్చి నారదమహామునిని శాంతస్వభావమే వలయునగత్యము నతనికోపము వాగ్వాటికిఁగాం గని యడ్డదిడ్డబేరమాగుటచే కోపించి నుద్ధతుడై దిగనేమోయని నా పగలగు ఖేచరులు చాటుచాటున నక్కి చూచుచున్నారు. కలహ శౌండుడు సార్థకాఖ్యుడేగదా యొకని సంధకాను చేయును. యుభయ కపితలగు మన్ననార్హులను దిరస్కరించి నాధుండగు నిమంత్రదు గ ర్జనకరానివియౌవనప్రాప్తమైన నాకన్నుచూచినవుట్టివారు పలుకు ననేక సహచరానుగమ్యము కు పైబడి వెంటనే వారున్నతావులకుఁ బోయిచూచె ను గదా వారిరువురు చట్టిపుత్రాల వలె కుండాలకుపట్టుకొనుచుండెను. అం తనిందు మునిచంద్రుడు దిక్యునిలాడి! ఏమి! స్వర్గలోక వేశ్యవు, సహజ స్త్రీస్వభావమునకు నీవంటిమెలాడిపై దంపతి నాగుపిచ్చికపై బ్రహ్మా స్త్రమని ఉత్తనూరకే నామనుకలుగొరికి బాధించు సామెతమునకు 'కుడిమింగుదానికి పింగములెక్క' పాటలునేర్చిన మొంటితనము ముందు నిరాసాధువాదములు సహింపబడునా సుందరాంగియు రంభా నీసహజాల్పబుద్ధిపోవునే మహాతపసంపన్నులను భవ్యులన్ని నీకంటికెంత నలుసుగానున్నారనియే నెట్లనని ప్రశ్నించుచున్నావు. కాముక్యప్రి త్యతపరిమాణములేని యిట్టిమాటలనాడ తప్పే కావున చంద్రకీర్తిచా ద్రమసులనొక్కచోగూర్చియుంచి నదిపోత్తుము నందరును జడముగా గాలితోనట్లుజేసి వాదిపందగునాయని నిర్ణయించి వెడలిపోయెను. ఇరు

పురమునకుఁ గొంచి వెళ్లిరి.

నారద మహాముని నిజకామోపశాంతికై యున్న చంద్రకీర్తి నిమిత్తే కిఁ జిరహాస్యముగాఁ గొనితెచ్చి యింద్రలోకమున నొకదివ్యమందిరమున నునిచి యా మందిరములో సుకుమారాంగులతో నిల్చియాడుచుండెను రంభయును నదిగని యా సమ్మోహనీకట్టుజేసి యామె మోహనార్యము గొనితెచ్చిన చంద్రకీర్తి పక్క పాన్పుపై బండజేసి యుండు మిరాగానంబు దేవతారాజునాయుల్లో దేవగాంధర్వముల గానలాగంబు లంచి విశేషములు నిశ్చయించుము. నెమ్మది నడిగి సల్పి సామ్రాన్యమునంగీకరించి శతకోటులుడాయి ద్వారి నాటకోకము, ప్రకీర్ణము నేర్తయుండు వారిపోలికల్లు యున్నవి. అట్టి సహాయసౌందర్య సంపన్నుల విడనీకు న్యాయముగాదు. కావున నొంటరిగా పిదుకు ధర్మములు చెప్పి వెడలిపోయెను. నీచరసమూహాముమాద్రించి గారియున్నర నొంటరిగా విడిచూడమె దేపోయెరి. నారదుండు రంభయు నాచిత్రము వీక్షించిరి.

ఇట్లు సకలభోగ్యంబున గొన్నికాలంబు సిద్ధించగా మనోజ్ఞ స్పర్శనకర్షణంబున ము నా చంద్రకీర్తి స్త్రీల చూడమనుగదా అనేకమాదినముల తూగుటుయ్యెల విహృద్ద్విషములు, అప్సరోభామినుల గాంధర్వవిశేషములు నొత్తుగిలి గాంచెనో పక్క నప్పరూపానిణా లావణ్యవతియగు సుందరాంగి. ఈ పతి మేముని విభమించియు. నీవ్యాజసుఖసంపర్కము నశ్వథాజేయు టేటికాన్యాగాను. కావున మన్మథుని యాతురమున్నైన చాపికొస క్రుతార్థుండ నయ్యెదగాక ని కౌతుకంబున నాయన్నులమిష్టను బిగియార గౌగిట ముకోంబోవుటయు దవ్వులలేచియున్న నారదమహాముని నెమ్మనమున అహో ఈసంపర్కదోషమున నామె కన్యాత్వమునకు భంగము చేకూరును ఇప్పుడా యిర్వురికిం గర్మసాక్షియైన పాదిత్యమునాది కదా కావున నిట్టియకృత్యమేల అని యభిమంత్రింపగా చంద్రకీర్తియు దలెరుగక నిద్రాముద్రిత నేత్రుడై యథాప్రకారమా యొడిలో

బా[illegible]యుండె[illegible]

ఈవిధముగాన చేష్టి[illegible]లు [illegible]ములుకులకు కొంతవడి మేల్కొంచి నాదరిమతి మూర్ఛి[illegible]ననే[illegible] [illegible] మో[illegible]గా [illegible]చేయుగదా ఆయు ప్రా[illegible] [illegible]దిమున [illegible] [illegible]ప్పై[illegible] జగ[illegible]గా[illegible]ములపర్య కనున కోటిమన్మథుం[illegible] [illegible] [illegible]వ్వైన రూపముతో సుఖసింహాసనస్థుండు [illegible] [illegible]గా[illegible] ని[illegible]న మో[illegible] [illegible] [illegible]లేక [illegible] నావిలాసవంతుని మోహించి [illegible]నిత్యమకరంబున [illegible] [illegible]యాంగులి[illegible]సి మార్చుటయు నా[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]యు [illegible]న్నా[illegible]గదా అని మేల్కొ[illegible] [illegible] స [illegible] [illegible]రు[illegible] చేష్టితములింతయూ విలాసవతుల [illegible]లి సంగ్ర[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]టయూ ఆమె [illegible] [illegible] [illegible] [illegible] [illegible]రు[illegible] [illegible] గాబోలు... అనిమా[illegible] [illegible] మో[illegible] [illegible] [illegible] [illegible] [illegible]ముచంద్రమతి మోహావమునరిగట్టు [illegible] [illegible] [illegible] [illegible] రంభ చటాలున నామె [illegible] [illegible]ంచెను. ఆమె [illegible] [illegible] రంభామె[illegible] గ్రహించి [illegible]య్య[illegible]గా వదలముగ [illegible]మె రాజ్యము చేర్చి తెలి[illegible] తిరిగి [illegible] [illegible] [illegible] చేరుకొనెను.

నారద మహాముని [illegible] [illegible] [illegible] [illegible]భో[illegible]ని బోవు [illegible] . పో[illegible]పాటున [illegible]మార్గము[illegible] మో[illegible]గాం[illegible] రాజకుమా [illegible] [illegible]విచ్చిచూచెనుగదా త్రో[illegible]టిక [illegible] [illegible]నంతటి చిత[illegible]ము బో[illegible] [illegible] కిందు [illegible]గా[illegible]ము[illegible] భూ[illegible]ముసంగలి మహా సముద్రము డు ఘోరారణ్యము[illegible] [illegible] [illegible]. దృష్టిపైకె సారింప గా[illegible] [illegible] [illegible]ంచు [illegible]లు [illegible] [illegible] [illegible]లనభోవీథి. [illegible] [illegible] [illegible] [illegible] రామయు[illegible] [illegible]త్రమైన వాయువ్యమెట్టు [illegible] [illegible]ము[illegible] హ[illegible]లిగా [illegible] జనమాలి[illegible]యు [illegible]గ[illegible]ము[illegible] [illegible] [illegible] నారదమహాముని పసిగట్టుకొని [illegible] భుజముపై

గ్రహించి సప్తస్వరములు మేళవించి బోటగొట్టి పోరుపట్టిన బిడ్డనాదువ న గొంపోవుచున్నాఁడు. చంద్రకీర్తి భయాశ్చర్యములు లోఁగ్రమ్మఁగా నమస్కరించి! మునీంద్రా! ఇదేమి పాపము! మున్నొకప్పుడు వేఁడుక పతింగూర్చి శయ్యకజేర్చియుపలాలించిన దయాసంపన్నతయే యది యంతయు మాయఁజేసి యిప్పట నన్ను దిక్కుమాలినపుంతను పట్టించు చున్నారు. ఆసుందరాంగి నొలచియుంటివో లేదో! ఇంతమయస్కాంతమట్లు నామనమామె హృదయము వైపై యున్నయొల్లఁగన్న దే నాసంసార మెడఁబాపుటకు మునులకు సర్వలోకజ్ఞాన సంపన్నులకు నాపాటిమూఢాత్ముఁడు జెప్పవలయు న్యాయమే మీకిట్లు శోభించుట భావ్యమే! నిగ్రహానుగ్రహసమాయసమర్థుల పుట్టిల్లుగదా తమ దయాచేష్టితములు గావుననన్ను మన్నించిన భాగ్యముఁబొందెద. మిమ్మే ముమ్మాటికి ప్రార్థింతునని కడుదీనముగా వేఁడు చంద్రకీర్తినింగాంచి నారదుఁడు నెమ్మనమున నహహా నాపొరపాటునంగాక నీయర్థమార్గమున దెలిపివచ్చునే అయినను నీనిమారార్చుట కర్తవ్యము అనియెంచి ప్రకాశముగా నోయీ! రాజపుత్రా! ఉన్నయదార్థము చూపజాల అయి నగతజలసేతు బంధనమేల? వర్తిస్తుతార్థముల జాగ్రత్తంగొంటయే ముత్తమకార్యము. కావున నావలసి నాయుపకారార్థమొక్కవాఁ మిచ్చెదన. అన్యథా భావింపక కోరుమనియెను.

అంత యదనుగదాయని సంతసించి చంద్రకీర్తి యిట్లనియె మహామునీ! మీవరము సత్యముగదా! దయగల్గి యీనాఁడు నేకలలోఁగాంచిన ముద్దులాడి నాభార్యయగు నట్లనుజ్ఞనిచ్చి నన్నేలుడనుటయు నారదుండిట్లనియె రాజకుమారా గా రత్నములవదలి గులకరాళ్ళ నేరికొన్నట్లు మోక్షార్థమగు మహోపకారమునెల్ల నీవరముగా నిత్తుననుచుండ నీయల్పముకై గదా యింతదీర్ఘాలోచన చేసితివి? మతో జ్ఞానినని యు దూ ప్రష్టి నేర్చియున్న విజ్ఞానాత్ముండవనియు భ్రమించి యుందునే! లేకసామాన్య

మానవున్లు ఈపట్టినపీడ మహాబ్రహ్మచర్య ఎన్నటికిపోయిబంధము లు పెరుగునాయని వేదించు మూఢునిమాడ్కి రాజచంద్రముండవు, యోగినర్ధించి యీమాత్రము కన్యార్థముగువివాహముకోరునది? కాని మ్ము తిరిగియోజించుకొమ్ము అనుటయు బర్యాలోచించి నృపకుమా రుండు ఇట్లనియె. మునిపుంగవా? ఇహలోకసౌఖ్యము లకేమి? నిశ్చిం తానమగు జన్మరాహిత్యమట్టులయిన యుపదేశించి నన్ను కృతార్థ నింగా నొనర్చిమీవరము సార్థకమొనర్పుడు, అని దీనశరణ్యుండై పరి పరివిధముల పాదాక్రాంతుండై చంద్రకీర్తి వేడెను.

అంత నారదమహాముని యాతనిని మహోహర్షమున నెత్తి యా శీర్వదించి, ఇప్పుడుగా నోపట్టి నాశిష్యర్కసౌఖ్యమందనేర్తువు సంసా రమంతయు విషపూరితము. తేనెరాసినకత్తి యొరగడ్డిక స్విచరావి ఇందు క్లేశపాశములేపట్టి గట్టికుఇఘుచుండ జీవిక్లేషశముగో సీగవలె యైహికా ర్థము లగు పాపరోగభోగము లను నూతకొయ్యలమధ్య డోలాంధోళిత మైస్థిరచిత్తమేద యుక్కిరిబిక్కిరిగా గిజగిజతన్నుకొని వేడి సంగలమున పేలాపుగింజల్లు వేగినుస్తైనది. అంతశ్శత్రువులను మదమాత్సర్యము లు నశించినంగాక బాహ్యటోపములంతరింపవు. సర్వశత్రునాశనముంగ గాని పూర్తి విజయమబ్బదు. కావున నాయాశ్రియము పేక్షించి నిరీక్షిం చిననిన్ను వృధాపోనిచ్చుట గురువునకు న్యాయముకానేరదు. నీవునా గాస్త్రము ను వరముగా నంగీకరింపుము. దీన నిహాపరముక్తిసాధనమగు న. బరోపకారమునంగాని యైహికములును భక్తిజ్ఞానములంగాని పర మార్థమును సులభసాధ్యములుగావు. అని యాశీర్వదించి నాగాస్త్ర మిచ్చినంతస చంద్రకీర్తి గ్రహించి లోకపరిక్రుతింగాంచి నారదోపదేశం బగు బ్రహ్మజ్ఞానమును స్వానుభవము జేసికో నరణ్యమార్గములంబట్టి దవ్వోగుచు 'అయ్యో చంద్రిమతీ' అని మధ్యమధ్య ప్రియభామిని నిందలపోయుచు నేగుచుండెను.

ఇట్లుండ నింటియొద్ద తల్లిదండ్రులతోపాటు సహోదరియగు సోదరినళినీదేవి యున్నవచ్చుభాగ్యమునంగానక తల్లిదండ్రులు వివాహమునకై యత్నించిన నిరాకరించి మహాయోగినియై యొంటరిగా దైవముపై భారముంచి యెందోపోయి వైరాగ్యమునఁ గాలము బుచ్చుచున్నది. ఎట్టకేలకు కళింగపట్నమును జేరి భిక్షాటనమొనర్చుచు నక్కడి భక్తులకిష్టార్థమెరింగి బ్రహ్మోపాసనముపదేశించి మెప్పునందియుండెను. అంత చంద్రకీర్తి సహితమాపట్నము చేరియుండెను. దేశమంతయు నిహపరముల నిర్ణయించు మహాఘోరసంగ్రామమున మునిగితేలుచున్నది. రాజు దిక్కుఁగానక సదవ్యక్తియైన వీలులేక విచారించుచుండెను. నళినీయోగిని వశమైన జ్ఞానాత్ములెల్లరు నశ్వరంబులగు నప్రకృతిసర్గము నాదియను నహంభావము విడకొని యెట్టకేలకు మాలతించి వృథాజన్ములుగా నేల? అని దారుణఘోరాత్ములవీడి వైరాగ్యగోష్ఠిలో నుండి యెల్లమాలిన కలతలకిచ్చగింపసాగిరి. దురంతకులు శత్రువులంజేరి దేశపీడ నొనర్చుచుండిరి. ఇట్టి చాపబ్రదుకులమధ్య చంద్రకీర్తి విచారించి యీ యోగినీప్రభావమిట్టిదిగదా! తదర్థమెట్టిదో గ్రహింతమని పోయి యామెతో సంభాషించుచునంతట మాటపోలిక ననుసరించి యూహించినంత సహజవిచారమొక్కుమ్మడి పొర్లిపారినట్లనుకొనియెను. ఆహా! ఎట్టి చుట్టరికమున్నదని నిష్కారణమీమె యెగాంచినంత నింతవిచారమెత్తుకొనివచ్చుచున్నదే! పూర్వసంబంధముండియున్నది. ఎటులయిన నారదోపదేశానుసారమునే వచ్చినకార్యము నిర్వహింపకతప్పదు. కావుననీవు జ్ఞానోపదేశానుసారము జన్మసాహిత్యంబన నెట్టిదియో నిర్ణయించెదనని పోయి యోగినీ మీశిష్యులప్రాపున నిహపరతారకంబగు సత్త్రజన్మసాఫల్యమెట్టిదో వినగోరెదనని ప్రశ్నించుటయు నాయోగిని నెమ్మనమున చంద్రకీర్తి నిజసోదరుండుగా నిర్ణయించి! ఆత్మాప్త్యనుభవముగా నిష్టకామ్యమే పరమార్థమైనది. పరోపకారార్థమిదం

శరీరం "లోకోపకారమగు పేర్మివిజయమునంగాని పరతత్వచింత సాంగము కానేరదు. అట్టి యభిలాషనే యీశ్వరత్వమనుచున్నాము. రాజపౌరుషమే క్షాత్రధర్మము. ధర్మకార్యారంభమే శుభసమయము దైవభావమైనది. అని నిశ్చయార్థముగా సెలవిచ్చెను. అంత చంద్రకీర్తి! అబలా: కాళింగులదుర్గతి సంసారబాధితుల మూఢభావమట్లు క్లేశబద్ధమైనది. ఇచ్చట ప్రేమాంకురమునకు వాడియున్నదికాదా! దైవాజ్ఞ యెట్టిదనిప్రశ్నింప నామహర్షించి అన్నా! కర్మపరిపక్వమున కాత్మశోధ కావలయు. అట్టి పరీక్షార్థమై దైవకల్పితమైన మానవకర్మమునొనర్చినదే యుత్తమగతి. కాన శత్రువిజయమే ప్రధానాంశమని హెచ్చరించి సర్వవిధములం జేయూతనిచ్చుటయుం బరమార్థచింతలోనున్న శిష్యవర్గమెల్ల చంద్రకీర్తినాయకత్వమున నొక్కుమ్మడి కళింగునిశత్రువుల నిర్మూలించు సమరసన్నాహులై 'ధర్మమే వజయితే' అను వీరనాదములతో దాకి వరులంజుట్టుముట్టి దగ్విజయము గాంచిరి. కళింగుండీ బైరాగులేడ! ఈయువతియునదేడ! వీరాంగముదాల్చి గెల్చుటేడ! ఆ ఘనోపాయము నిమిత్తములేదే యొక్క నాగాస్త్రముననే యీ యువకుండింత ఘనకార్యమొనర్చెనే! ఈయోగిని సున్నితవేషమే శత్రుభీకరమయ్యెనే! ఇది దైవాదేశమే! అని నిశ్చయించి యీయిర్వురింగాంచి ఆహా! నేను దైవతములని నిశ్చయింపవలయునేగాని వక్కాణింపని ప్రత్యుపకారచింతలేనియీ సాహాయ్యమేడ! అని యెంతో శ్లాఘించుచుటయుం జంద్రకీర్తి మహారాజుతో నాథా! ఈవిజయము మీకుమార్తదే? అర్థాంగులెట్లు కార్యభారము వహింపనేర్తురు. కాదన్న నీవీరవనితను ప్రశ్నింపు మెరుంగుదురనుటయు యోగిని సోదరునింగాంచి యానందబాష్పములు విడుచుచూ! చంద్రకీర్తి! అన్నా నాదర్శన భాగ్యమే నన్నిట్టి సాహసకార్యమున దింపినది. నాసమ్మోహనాస్త్రప్రయోగమొక దివ్యాత్ముని వరదత్తమైనది. నీనాగాస్త్రమున శత్రువి

జయము ప్రాప్తమైనది. కావున నీయభీప్సితమునకై యాపేక్షింపనేల? మహారాజా! నీ ప్రియపుత్రిక యిదివరలో దైవసాక్షిగా నాసోదరుని వరించి యంగుళీయకమిచ్చియే యున్నదికదా! ఈవిజయసందర్భమున వివాహమొనర్చుట కేటి సందేహము. అన్యోన్యానురాగబద్ధులై యున్న చంద్రకీర్తి చంద్రమతులకు నేడే యుత్సవము గావింతము. అంగరాజ్యమునందలి మాపితృవ్యులెంతయు హర్షింతురని యుత్సహించెను. కళింగుడా యుద్దేశమునకు మెచ్చి యంగభూపాలునకు వెంటనే శుభలేఖార్థములంపుటయు నొక్క శుభముహూర్తమున చంద్రకీర్తి చంద్రమతులకుఁ బట్టాభిషేకమహోత్సవముతో పాటు దిగ్విజయపూర్తియు లోకమునఁ జాటింపనయ్యెను. నళినీదేవి బ్రహ్మజ్ఞానసంపన్నయై గోల్కొవకయఖండవిద్యావైదుష్యముఁగల్గి పరిపాలనాధర్మములలో నన్నకు చేయూతయై వైరాగ్యసంపన్నయగు చిరకీర్తినందినది. కళింగుఁడు నిఖ్యాతి ధర్మపాలనాబద్ధుఁడై సత్యసంధుఁడై సర్వజననస్వభావముతో వసుంధర నేలి పరమున జ్ఞానాత్మస్వరూపమగు మోక్షపదవీభాగ్యముం గాంచెను. పార్థా! ఈశ్వరప్రోక్తమగు మహాజ్ఞానసంపన్నతచే నాత్మవిశ్వాసము దానివల్ల నింద్రియవ్యాప్తి ఆప్రేమ తాత్పర్యమున నభేదదృష్టియు నాయనుభవ సంకల్పమున బ్రహ్మజ్ఞానమును ఆసాధనమున నాత్మానాత్మరాహిత్యమును తోస్తోన వచ్చుటయుఁ గ్రియార్థము సాంసారిక స్వానుభవ సిద్ధాంతముమూలముననే శాశ్వతకీర్తిసంపన్నత సులభసాధ్యమైన తెరంగెరింగియుంటివే! అని ప్రోచ్చరించెను. అంత శ్రీకృష్ణునిం గాంచి పార్థుడు! ఓహో! సర్వంవిష్ణుమయం జగత్తనియు రాజానుమతేధర్మః " అనియు భారమెప్పి తమ గుణాత్రో త్రేజమే బాహ్యాంతర్గతక్లేశవినాశనమైన భక్తిభావము గ్రహించి తుదకాశ్వాసత్త్వమునే పొంది 'నదీనాంసాగరోగతిః' అని జీవి తన స్థిరసూక్ష్మరూపము నందియున్నదికదా! దేవా! ఈశ్వరచిద్విలాసములకెల్లదైవానుగ్రహమే

పునాది. కావుననేకదా! బావా! తమ దివ్యజ్ఞానసంపద నాశించి యీ నాలోకవిపత్తు బాపుకో నిశ్చయించితిని. అని బహువినయముగా చెప్పుటయు నాడాలస్యమైనది. నరనారాయణులిద్దరు నిష్టాగోష్ఠి నొనర్చుచు మృదుతల్పముల నాశ్రయించి హాయిగా నిద్రపోయిరి. పార్థుండా రేయి చంద్రగంపతుల ప్రణయానుబంధమై చిత్రఘట్టమునే యాత్మానుభవమొనర్చుకొనుచు దైవకృపకెచ్చెరువందుచుండు కలువరింప తెరలలో నలుకుచు తిరిగి శ్రీకృష్ణుని చెంగుటనే గాంచి లోకధర్మమే కదా యని యులుకుమాని వేగుటయు నంతదశమమహోదయకు లోకశ్రీయోభిలాషయగు భగవానుడు మాత్రమిహాపరచింతతో వేగయ్యెను.



మార్తిమంతమహారాజుకథ.



అర్జునుడట్లు నారాయణ బోధామృతమునుగ్రోలి నాటనాట రుచిమరగియు తృప్తిదీరక యానాడు తొలుతనే దైవమును ప్రాపించి బావా! మీవాగమృతధారలు వర్షించుట మాకౌరవదురంత పీడితములగు హృదయక్షేత్రములిటగి తరిగొన్న సారవంతమగు మనోభావములను సత్ఫలములొసంగుచున్నవి. పరపీడాపరిశోధితములగు దీనాత్ములకమృతప్రాయమగు భవదీయోపదేశమే నాపరమార్థసిద్ధమైనది. కావున నాయెడ వాత్సల్యమంగీకరించి నేడు సహితము దివ్యగాథనొక్కదానిని

మావనైవిధికృతచర్యల దరింపయత్నించు దానినుద్దేశించి వక్కాణింప వేయని సోద్దేశముగాబల్క మాధవుండూహించి యిట్లనియెను.

పూర్వము భరతఖండమున కలంకారమై దివ్యతేజోవంతమయిన పట్టణరాజ మొండున్నది. దానిపేరు ఘూర్జరము ఆమహారాజ్యమునకనన్య సాధారణగుణోపేతుండగు మణిమంతుండను చక్రవర్తి యేలికయైయుండెను అతను ధర్మపాలనాబద్ధుడై ప్రజానురంజకముగా రాజ్యపాలనమొనర్చుచుండెను. జనుల బిడ్డలవలె దయారసదృష్టితో గాంచి పోరాటములు ఈతిబాధలులేక సురక్షితముగా రాజ్యచక్రము ద్రిప్పనుండుటయు రాజానుమతేధర్మః, అనితమయేలికయే దైవముగానమ్మి జనులు నృపాలునిసమ్మి యతని యాజ్ఞాబద్ధులై ప్రేమానువర్తనములతోసుఖులై యుండిరి. దైవతాతుల్యమయిన యిందిరాదేవి యానృపాలుని పట్టపుదేవి ఆమె పతివ్రత. భర్తమాటజవదాటక రాజ్యగర్వములేక సర్వసమ్మతముగా నెల్లవిధముల భర్తృసేవాతత్పరమయియుంటయు నామె గర్భపావనముగా నొక్క పుత్రుండు జన్మించెను. ఆతనికి మూర్తిమంతుండను నామధేయమిడి యల్లారుముద్దుగాం బెంచుచుండిరి. వంశపావనమగుం బుట్టినగుటచే నాబాలకునకు నాజన్మాదివిద్యుక్త కర్మకలాపములు యథావిధిగా నిర్వర్తించుటయు నాబాలుండు రాజోచిత మర్యాదల నారితేరి వయసునకు మించిన విద్యాప్రపత్తి నేర్చి యప్పటికి పంచవర్షప్రాయుండయ్యెను. అంత తానొకటి తలంచిన దైవమన్యథా తలపోయుట కాలమహిమమైనది.

నృపాలుడంతకంతకు రోగపీడితుండై తుదకు వైద్యమునకు మించిన మహావ్యాధచే నవసానము ప్రాప్తించు గష్టదశకు వచ్చెను. దిక్కుమాలిన బాలకుని పెంచి పెద్దజేసి దిద్దువా రెవ్వరాయనను విచారము హెచ్చినది అంత నొక్కనాడా మణిమంతనృపాలుండిక మరణము నిశ్చయించి తన సోదరుండగు క్రూరసేనుని తనశయ్యకు రప్పించి దీనా

నుండై వారితో నిట్లనియె. ఓయీ! నాతర్వాత రాజ్యభారము దాల్ప నర్హుండవు. నాదుస్థితి నాకొమారుడు మూర్తిమంతునిబాల్యమును అంతకు పై క్షేమమారసి వర్తింపవలయు మహారాజ్యభారమును నీవె యెరుంగుదువుగదా? ఈబాలునిని కులమర్యాదల పాటించి విద్యాబుద్ధుల దర్పించి వంశముద్ధరించుటకు నీవయర్హుండవుగదా! కావున నీదుగో ఈయొంబాత్రియుపుకూ నీయధీనమైనది. నీటముంచినం బాలముంచిన నీదె భారమని మూర్తిమంతుని మోముగాంచి కన్నీరు కాల్వలై పార నాతని మృదుహస్తమును బట్టి పినతండ్రిచేతిలోనుంచి యొప్పగింతం జేయుటయు నింత నిధనశమునిం గారిధర్వ మొందెను. ఇందిరయుభర్త్ర మరణమునం దక్కిన రాజ్యశేషమునకంటె మీదుమిక్కిలి విచారించెను. వైధవ్యవ్యధాభారముకంటె నుత్తమ నారీమణికి మగనితోపాటు మరణించుటయే స్వర్గతుల్యమని నిశ్చయించి నృపాలుని మృతకళేబరముపై వలదని ప్రజాఘోషలు వినుచున్నం జెవిబెట్టి నిజశరీరము నాయగ్నికి ఆహుతిగానిచ్చి సహగమనమొనర్చి నీగసనితాలక్షణమునుం జూపించి భారతనారీమణుల పాతివ్రత్యవిశేషమున కుత్తర సాక్ష్యమిచ్చినది.

మూర్తిమంతుండిట్లు దిక్కుమాలుటయు గూరసేనుడు మొదటికే స్వార్థకనాముడగుటచే నీబాలకునెట్లయిన తుదముట్టించి తాస్వతంత్రముగా రాజ్యమేలనుద్దేశించెను. రాజుతలంచిన దెబ్బలకు కొదవగల్గునా? అట్లాలోచించుటయే యాలస్యముగా క్రియారూపమునకు దేతెందరించెను. ఒక్కనాడు కొందరితలారుల రహస్యముగారప్పించి వారితోనిట్లనియె ఓరీ ఇదిపూర్వరాజాజ్ఞ కాదుసుమా జాగ్రత మీరు రెండవకంటివానికెరుండకుండ నీబాలకునిగొంపోయి యందే చంపితీరవలయును. ఈరాజ్యము నాహస్తగతమయినదిమ్మట మీకెట్టి ప్రత్యుపకారమగునో యూహించుకొనుడు అట్లుచేయకేని యీరాజ్యమేకాదుగ

దా మీామాసిప్రాణములపై యాశావేశమయిన యుండదని చెప్పెదను. అనుటయు వల్లెయని తలారులా నోరులేని బాలకునియొక్క యర్ధరాత్రి వేళ నంతఃపురమునుండి రప్పించి తెల్లవారుసరికొక మహారణ్యమును జేరి ప్రొద్దెక్కుటయు నొక్కవటవృక్షచ్ఛాయనుజేరి యచ్చట బాలకుని డించి రహస్యముగా తమలోతామిట్లు వితర్కించుకొనుచుండిరి. ఓహో సూర్యాదస్తుండగు నన్నియపమృత్యువాతంబడుటయు నీటిదొంగ నీశ్వరుడు బట్టలేడని యీక్రూరుండెట్టి దురంతము దలపెట్టెను రా ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డను జ్ఞాతివైరమునజేసి చంపి తానీ భూమీపట్టమేలవలెనంట ఈపాపమునన మొడిగట్టవలెనంట. మహాఫలమనుభవించి తాను మహానిర్వ్యాహకునట్లు లోకమేలునంట ఏటిచిత్రము పాపమీదురంతదింత నెరుగక ఈ బాలకుండాటవశమువున మనల జేతులుకాళ్ళు జుట్టి ముద్దుపళ్ళులువేయుచున్నాడు అని వితర్కించుకొనుచున్నారు. ఆవృక్షముపైన నొక్కకిరాతుండు గుహుడనువాడుండెను. ఆతడీ పలుకులాలించి అయ్యో వీరింకసైచిన నీబాలకుని తుదముట్టించుట నిశ్చయము. ఈదురంతమువినియు నేనెట్లుసహింతును. మానుషున్న యవశ్యాచరణీయముగుటచే ధిక్కరించి జంపిదీరుదురు. కావున నుపాయమొండుకలదు. అని తటాలున నావృక్షశాఖలమధ్యనుండి పిట్టపిడుగువలె నాగుంపునందునంబడెను. ఆనిర్జనారణ్యముననా పిడుగుపాటుగా నివైరగంధ తలారులు బ్రదుకుజీవుడా ఇదిదయ్యమో, భూతమో. వనమృగమో, ఏదియో మనలను దిగమింగవచ్చియున్నది. మనప్రాణములు దక్కినచాలును. అని పికాపికలై వెనుకగాంచక పిక్కబలముజూపించి రాజ్యముజేరిరి. క్రూరసేనునిబొప్పించి వందనపూర్వకముగా మహారాజా తమసమ్మతివంతున నాబాలకునింతుదముట్టించివచ్చితిమి అని నమ్మబల్కి యాదురాత్ముని మన్నన పాత్రులైరి.

ఇచ్చట గుహుండువేది దిక్కులుగాంచునంతలో నాబాలహంతకు లదే వాయువేగంబులం బోయిరి. అతఁడాబాలునియెత్తి కౌఁగిలించుకొని ఫలపుష్పము లిచ్చి లాలించుచు నేడ్పుమాన్పి మెల్లగా తన కుటీరమునకుఁ జేర్చెను. ఇంటి బంధుగులెల్లను భార్యయు నాబాలకుని విశేషములక్షణములంగాంచి గర్వించి యిది సుదినము. ఈబాలకుం డిటనుండుట మహాభాగ్యమే మనయదృష్టమున మనదేవతయే యిట్లు మారురూపముదాల్చి యవతరించి మనపాలబడి యున్నది ఈపెంపున మనజన్మ తరించునని తమ పూర్వవృత్తులగు జంతుహింస మాని జ్ఞానార్జనమగు ఫలపుష్పములకై కొని దైవతముల నారాధించుచు బాలకుని మూర్తిమంతుండౌను జననీజనకుల విచారముడిఁగి గుహుని కన్నతండ్రిగా భావించి ప్రేమించి యాతని యాజ్ఞానుసారము ప్రొద్దుననే వనమునకుఁబోయి కట్టెలుదెచ్చి కోరిన ఫలములిచ్చి వారి మందలఁగాసి యిష్టమువచ్చినట్లు వారనల్ప సంతోషసాగరంబున ముంచి యెత్తుచుండెను వారు పుత్రప్రీతిచే మెరుంగక యీబాలకుని దైవముగా సపురూపముగా పెంచి పెద్దవానిని జేయుచున్నారు. ఒకనాఁడు మహాముని యగు నత్రి యరణ్యమార్గమును బట్టి పోవుచు నలసి యోదేవిశ్రమింప నెంచెను. అంత గుహుని కూరిల్లు దృగ్గోచరమైనది. ఆమహాత్ముఁడు గుహునియిల్లుజేరుటయు నాతండు భయసంభ్రమంబుల వేచి యెదురేగి కొనివచ్చి యొక వటపత్రముపై సుఖాసీనుఁజేసి నిర్మలోదకముల, పాదప్రక్షాళనమొనర్చి విశ్రమించినతర్వాత నాతిథ్యమునకై ప్రార్థించి యమ్మహాత్ముని యాజ్ఞానుసారముగా నిష్టకందమూలఫలంబున భోజనమొనఁగి సంతృప్తిపరచెను. అత్రి తన భోజనార్థము ఫలములం దెచ్చిన యీబాలకునిఁ దేఱపారజూచి మెల్లన గుహునితో నిట్లనియె. ఆహా కులపవిత్రమైన యీబాలకునిగాంచినంత నాజన్మసహితము తరించినది ఇతండు దివ్యాత్ముఁడగుమహామహుండగుఁగాక సామా

న్నాఁడే. ఈశుభలక్షణములం గాంచ నశేషమహీచక్రము నేలంజాలు నావిశాలమెట్టయెనుట దృగ్గోచరమయ్యెడిది. గుహా! నాతపోవిశేష మున నీబాలకుని పూర్వజన్మ కాలఫలముల వక్కాణింప నేర్తునుగదా అని బహురీతుల నుగ్గడించు నత్రిమహామునింగాంచి గుహుఁడయ్యా! నాయదృష్టమునకిట్టి సంతానమా! అయినను పెద్దలవాక్కులు వృథ యగునెట్లు! ఈతండు మీయాశీర్వాదబలమున నాకరణ్యములలో లభించెను. తల్లిదండ్రులనెరుంగని పసిగందు బాలహంతకుల పాల్పడ కుండ పాలిండ్రు గుడుపఁదప్పించి యిటఁజేర్చి పుత్త్రప్రేమతో సాకుచున్నా ను, అదియే నదృష్టాతిశయము పూసగుచ్చినట్లు చెప్పుటయు నమ్మహా ముని హర్ష పులకిత శరీరుండై యాబాలకునుద్దేశించి 'ఓయీ! బాలకా నిన్ను గాంచినంత నామనమున దయారసముప్పొంగుచున్నది. ఇది నీయ దృష్టమేయని విశ్వసించి నాపాలిపుఁగోరి శిష్యవాత్సల్యమునను౦డును. బ్రహ్మవేద్యంబగు మహావిద్య నీకుచితార్థముసుబోధమగునట్లు దానమి చ్చెదను. అనుటయు గుహుండు మునికినమస్కరించి! ఆర్యా! మహా జ్ఞానులు కరుణించిన బాలుండేకాదు. ఈసర్వభూతసంచయముఁ ధరింప నేర్చు విద్యావిశేషములు నేర్చియుందురు. 'విరిరామోకాలోద్ధుదురు ఈబాలకుని మీయధీనమొనర్చియున్నాను. ఈతని బ్రహ్మజ్ఞానసంపన్ను నిగా నొనర్చుటకు తమరే తను గురువులు. అని యుగ్గడించి యెన్ని యో బుద్ధులుచెప్పి మూర్తిమంతుని మునికొప్పజెప్పి యరణ్యవాస మున దానిష్టదేవతముల మ్రొక్కుకొనుచుండెను.

అత్రి బాలకుబవెంటగొని యాశ్రమము జేర్చి! ఇట్లనియె! ఓయీ! ఈమాయసంసారమతిదారుణవికారహేతువు భాగ్యభోగ్య ములన్ని నొనిమిషమాత్రములు. పోసీ యీజన్మమన్ననో యుత్తికల్ల. జాతస్యమరణం ధ్రువమ్. దుష్టాత్ములు పుట్టినోనిచెదలట్లుపుట్టి గిట్టి యనామకులై యున్నారు. మహాతపోనియతినున్న మాబోంట్లస్వార్థ

త్యాగులై పరమార్థచింతలోనుండి లోకానుభవమునేర్చి యొక్కతరు
లోపాయమునకే యీశ్వరోపాసనఁజేయుచున్నారు ఈసర్వప్రకృతియు
మరణబాధనుండి తొలఁగి శాశ్వతానందమునొందు నుపాయము నిర్ణ
యించుటయే తపోమార్గమైనది అట్టిది శేషమీశ్వరత్తమైనది. కాన
నట్టి జన్మరాహిత్యోపాయము నిశ్చయించుటయే పౌరుషమునకు
మూలమైనది. పుత్రా! అట్టిజీవరహస్యమె నీకుపదేశింతును. అది
తత్కారణమను కర్మవిధానమున నిమిడియున్నది: అది యాత్మను తేజ
మొసంగువరకువేది. ఆవిధానమున బ్రహ్మాండమంతయు విజ్ఞానాత్మమై
యత్మనాత్మమై సూత్రానాత్మ విచక్షణమూని శాశ్వతానందమే
మోక్షప్రాప్తినొసంగెను. కావున దైవతతర్పణాదుల నిహపరముల సా
ధింపుము అని బోధించుటయు మూర్తిమంతుండా యుపదేశముల విను
ర్శించుకొనుచు నరణ్యమార్గమునబడి తిరిగి గుహుని యింటికిజేరుకొని
యతని మన్ననలకు పాత్రుండై పితృసేవంనాతనిం బరితృప్తునొనర్చుచు
నిష్కాయత్తచిత్తుండై దైవాదేశమగుతర్పణమంత్రమును తోడిమునుల
తో చర్చించి పరిసన్నతజేసికొనుచు విజ్ఞానాభివృద్ధి నొందుచుండెను.
ప్రియపుత్రుని విశేషవైరాగ్యవాదర్శముగా గొని గుహుడు కిరాత
తత్వముమాని బ్రహ్మజ్ఞానియై యీశ్వరోపాసనయందారితేరెను. సాధు
సంగము సకలార్థసాధనముగదా! పార్థా! సత్సంగత్వమున నిస్సంగత్వ
మబ్బదా?

రాజ్యమునకు మొలకయైన మూర్తిమంతుండు నశించెనుగదా!
క్రూరసేనునకు రాజ్యభీతి కలఁబోనివారణమైనది. అతడు జన్మతహామ
హాదుష్టుడు. రాజ్యము నిరంకుశముగా నేలుచుండుటయు దుష్టాత్ముల
కు నోములపంటగా నుండెను. నోరున్నవాడిదే రాజ్యమయ్యెను. దౌ
ర్జన్యమే మెప్పుగాంచి సాధుజనకంటకముగానున్నది. క్రూరాత్ముండగు
క్రూరసేనుండు రాజ్యమునందలి లావణ్యవతులంగాంచి పిలువనంపి వల

దన్న విడువక బలవంతముగా రమించుచుండెను. రాజస్నేహితులెల్లరు నిష్టారాజ్యముగా కామపరతంత్ర చిత్తులై యబలలపాలిటి యమదూత లవలెసంచ్చలవిడి సంచరించుచున్నారు. సుగుణాత్ములగు విద్వాంసులు లా రాక్షసబాధకోర్వలేక ముఖస్తముగా విన్నవించి నిరోధింపజాలుచే వమాలి దుష్టులకు దూరమని యాఘోరరాజ్యమునువదలి దూరదేశ ముల శరణ్యులైరి. శత్రుభీతితోపాటు రాజ్యమరాజకమయ్యెను. మ దోన్మత్తుండయిన నృపాలుడు పండాగర్భములెరుంగక జ్ఞానముత్పన్నప్రా యముగానెన్నితన స్త్రీలోలంకమే యిహపరసాధనమునినమ్మి దుష్టు లకు జనపునాధిపత్యమిచ్చి నుతంత్రములీశ్వరోపాసనముగా ఘూర్జర రాజ్యాశేషము పూర్వమూలంకా పట్నముగా మార్చివేసెను. అబలా రత్నములా యమచెరఘాకకోర్వలేక సాధించుబలిమి నెరుంగక మాన ప్రాణములుదక్కన బహుపుణ్యమనియెంచి రాజదృష్టికివెరచి డాగు చున్నారు.

అటనరణ్యమున మూర్తిమంతుండొక ప్రొద్దున కిట్టెలకై పో వుటయు నంతలో నొక్కయార్తనాదము వినవచ్చెను. అతండదిగిదిగ్భ్ర మంజెంది అహో! ర్మానుష్యమే ఈపచారాలాపమేడ అనిపోయిచూ చెను. ఒక్కబండపై నారీరత్నమొకపురూపలావణ్యవతి నిడుదపిన్నెరివేణి జడలుగా సవరించి. మలినవస్త్రములుధరించి, వేడినిట్టూర్పు వెగశ్వా సించుచు కన్నీరుమున్నీరుగా నేత్రపద్మములనుండిజారు వారచీరచెరం గున నొత్తికొంచు నేమేమోతలంచుకొని వెక్కివెక్కి పిలపించుచున్నది మేఘములోని మెరపట్లు నవభర్మసలాకమువోలె బంగారుమైకాంతులు దాళధళ్యప్రభల నీన జూపరకు వనబాలయో గాంధర్వయో రతీదేవి యోయనిస్ఫురించు వన్నెలాడిగాంచిన యతులకేని భ్రమోత్పాతము గల్గ మనవయౌవ్వనునకు ఇంద్రియనిగ్రహము గల్గుటెట్లు అయినను మించివచ్చుమోహము నరికట్టి దయాళువగు మూర్తిమంతుడా యింతి

పొంతకుబోయిన పృథుమధురాలాపముల నోయింతీ మరువవో దీనిస్వరూప సంపదలకీ దురంతచింతావేశమేల? పౌరుషవంతులోదార్యమున్న పట్లను యిక్కట్లుదెల్పి తగునోదార్పు గాంచుటయే పరమధర్మము. ఆలసించిన నా నెమ్మనమున కుద్రేకముగల్గకమానదు. కావున నీవిచారహేతువేమో వినిపించి కర్తవ్యమాలోచింతువుగాక అని సాధురతిని నొక్కి యడుగుటయు నానారీరత్నము మహాత్మా అద్భుతకృపాసన్న నావిచారము కొండలకు భూమికి కొలవనగును. అయినను ప్రస్తుతాంశమే విన్నవించుటన్యాయము. నేను వీణావతియను వేశ్యకులసంజాతను. ఘూర్జరరాజ్యమునబుట్టి యేలికయగు దుష్టాత్ముడు క్రూరసేనునిం గంటంబడి యీలావణ్యమునకు శాస్తిగా విచారము గొని తెచ్చికొంటిని. మాతల్లి భిక్షావతివలె కులవృత్తిలోనుండి దుర్వ్యసనుల ప్రాపకమున నైహికాభిలాషలదేరు మహాభోగసంపదల నందనేవగించుటయే నన్నీ ఘోరకాననసీమకు గాపురముదెచ్చెను. పరంపరాయమానమగు కుల వృత్తి నేవగించి విజ్ఞానార్థమగు పాతివ్రత్యము పెంపుగా నిష్టాత్ముండగు భర్తతోగూడి సంసారసుఖములనుభవింప దీక్షబూనియుంటిని. క్రూరసేనుడి కోరకోరంజేసి నన్ను బలిమినింబట్టి భ్రమియింపజూచెను. నా కన్యాత్వమునకు భంగమగునని యెంచి వానిబారినుండి తప్పించుకొని యేగోతునీలనోబడి ప్రాణత్యాగమొనర్చ నిశ్చయించియిందువచ్చి యుంటిని. అని నిశ్చయముగా దెల్పుటయు మూర్తిమంతుండో కాంతా! విచారింపకు నిన్ను రక్షించి యీరాక్షసుని తుదముట్టించుపని నాయది. అని యభయమిచ్చునంతలో క్రూరసేనుండు దుర్మార్గులగొంతసేన గూర్చివచ్చి యీలావణ్యవతింగాంచి ఓసీ వీణావతి నీవువేశ్యవు కావా? విత్తమునకాశించి కష్టవులనేని పొత్తుజేయుతొత్తువే రాజాజ్ఞయున్న నిం తప్పుణప్రాయమా! మఱియు నిందరిపీరుల ధిక్కరించి దేశమునుండి రహస్యముగా పారివచ్చిన సాహసివి. నీముందు మారాజ్యమింత యల్పమై

నదికాదా? తప్పించుకొంటినని కులుకుచూ యీమిండగానితో నేమే
మో వెళ్ళబోసుకొనుచున్నావా? యిప్పుడెట్లు తప్పించుకొందువో చూ
చెదగాక అని హఠాత్తుగావచ్చి వీణావతిపైబడి బలిమిని గౌగలించుకొ
ప్రయత్నించెను. ఈదురంతమును విన్నకంటె దృష్టాంతరమగుటయు మూ
ర్తిమంతు డాఖండగము సహించుకోలేక బిగ్గరగానిట్లనియె ఓరీ మూ
ర్ఖా చెరంబెట్టిన రావణాసురుని కంటె ఛీశాలివికాబోలు అబల బాధిం
చిపాపమేమో గామొందువు. విజ్ఞానాత్ములకడనీ కుప్పిగంతులుసాగు
నా నీశాత్రిదర్పమున్న మగవాఁడవైన నన్నెదిర్చి నాయంభయమున
శరణార్థియైన యీలతాంగిని జెరబట్టి నిగ్రహించుకొమ్ము. అని దీర్ఘ
ముగా మంగలించి కామమున గన్నెఱుంగని వానితో న్యాయవాదము
నిష్ఫలమనియెంచి బిరాన తనకరమునమన్న పరశువనాయుధము చేసి
కూర్రసేనునితోడిసేనమదలకొనియెను. తత్ప్రాణమహామంత్రమప్పుల్లపుస
శ్వరణాకురాగా నత్రిమహామునియుపాసనావిశేషమున నాకప్పలచెనము
మొండిగొడ్డలివలె దివ్యాస్త్రమై నెరిపిరులనొక్కపెట్టుననెందుకూర్రకుల
ట్లునేలను దెగద్రివ్వెనది. కూర్రసేనుడు వైరభావమెంచియెత్తిరానందున న
దేమో విప్రశాపముగానెంచి పొంచుచుండుటయు పంగేసకుండను
మూర్తిమంతుని దివ్యాస్త్రము పెట్టుననతండు మొదలు నరికిన మహా
వృక్షమట్లు గతప్రాణుడై నేలపై దొర్లిపడెను. నృపాలునివలె తమక
ట్టి దుర్మరణమే శరణ్యమని నిశ్చయించి తోడవచ్చిన సేన బ్రాణము
లు దక్కించుకొని పారిపోయిరి. ఎవరిప్రాణములువారికి బెల్లముగదా?
దుష్టాత్ముండగు నృపాలుని బాధపోయినదన్న శుభవార్త యీసేనాప
తులే పట్టణమునకు జేరవైచిరి. అప్పుడాబాలగోపాలము పురజనులెల్ల
బారులుగట్టి యెట్టిమహాత్ముండై యుండవలయునాయోధుమన జనపీడ
నొదల్చియున్నాడు. ఎట్టివాని పురస్కరించుకొని యీకష్టంబుల నిగ్ర
హించుటయే ధర్మమనినమ్మి యొక్కపెట్టున నాప్రాంతములకువచ్చియుం

డిరి. విచ్చేసిన సాధుజనుల మూర్తిమంతుడుచితరీతుల గౌరవించి కుశలప్రశ్నలవేసి వారివల్ల రాజ్యవిశేషములన్నియు దేటతెల్లమొనర్చుకొన్నపిదప పూర్వపురాజాజ్ఞనంది జంపనుంకించిన తలారులువచ్చి అందరికినమస్కరించి, మహాప్రభువులారా!

ఈమహాత్ముడే మనప్రభువు. పూర్వమడవిలో చంపక విడిచివచ్చిన మహాపుణ్యము నేడు ఫలించినదని తమవృత్తాంతమంతయు నామహాజనులయందు వక్కాణించి తమ యపరాధమునకు మూర్తిమంతుని క్షమార్పణవేడిరి. ఈకలకలము విని యరణ్యవాసియగు గుహుండప్పటికే వచ్చియుండెను. వీణావతియు దన్ను దుష్టరాక్షసమూకలనుండి ప్రాణభద్రమొనర్చిన మహావీరుని భక్తి పాదములపైఁబడి తన్నుద్ధరింపఁ బ్రార్థించెను. ఆమహాజనులొక్కపెట్టున! ఓమహారాజా! ఇప్పుడు గెల్వకున్న వంశక్రమానుగతమైనను మీరే రాజ్యార్హులుగదా! నా దురంత చింతావేశములఁబాసి యిష్టరాజ్యభారము వహింపుఁడని యొక్కుమ్మడిఁ బాదపద్మములబడి వేడుకొనిరి. మూర్తిమంతుడు దయాంతరంగుడై యామహాజనము విన్నపమాలించి పితృసముండగు గుహునితో తన్వలచి వంశవదమైయున్న వీణావతితో తోడిజనులు జేజేలు గొట్ట నిజసామ్రాజ్యమగు ఘూర్జరదేశముఁజొచ్చి యొక్క శుభముహూర్తంబున వీణావతినిఁబరిణయమైనతోడనే పట్టాభిషేకమహోత్సవమునఁ గృతపుణ్యుండయ్యెను. అట్టి తర్పణవిశేషమున స్వకర్మానుష్ఠానివేత్తయై స్వయంకృషి నిమిత్తముగా ధర్మముఁగాపాడి యైహికార్థమగు మహాసామ్రాజ్యమును పరమార్థమగు వీణావతీపరిణయభాగ్యమును శాశ్వతబ్రహ్మకల్పమగు మహాసంతోషప్రదేశమునుగాంచిన మూర్తిమంతుని జీవితచరిత్రమెంతయు వినఁ బఠింప మహాపుణ్యదాయకముగదా! పార్థా! సాధనమున బనులు సమకూరునుగదా! కావున నాత్మవిశ్వాసమునకు మించిన యొండు బాహుపోపపత్తిగలదే! అప

సాత్త్వికోపదేశమొనర్చిన నారాయణునికి కథావిధానమున కిచ్చమెచ్చుటయు నాఁడు పెద్ద ప్రొద్దయినందున నరనారాయణులు సుఖనిద్రాయత్తులై శయనఁ జేరఁబోయిరి.



అశ్వనీకుమారుని కథ.



మున్ను జమదగ్నియను నొక మహర్షి తపోనిష్ఠాగరిష్ఠుఁడై సుహారణ్యమధ్యమున కుటీరమొకటి నిర్మించి దైవతమునుగూర్చి పరిపరి విధముల యజ్ఞాదిక్రతువులు నిర్వర్తించుచుండెను. ఆకర్మభూమింగాంచి తరించుటకనేకప్రాంతములనుండి భక్తపరాయణులెల్ల గుమిగూడి వచ్చి యమ్మహాత్ముని కర్మానుష్ఠానములం గాంచి కృతార్థులైన కతన తము పూర్వజన్మపరిపక్వమై వైరాగ్యసంపన్నతగల్గి యచ్చటనే యాముని పాదారవిందముల డెందముననిల్పి ప్రియశిష్యవర్గమై నిలిచిపోయిరి. ఇట్లు శిష్యవర్గముల మధ్య జమదగ్ని వేదశాస్త్ర పురాణేతిహాసముల పాఠములఁజెప్పుచు వైరాగ్యోపదేశమొనర్చుచు విద్యుక్తకర్మకలాపుఁడై సత్కాలక్షేపమొనర్చుచుండగా నొక్కతరి నేడనుండియో యొక దివ్యాశ్వమువచ్చి యా యాశ్రమప్రాంతమున వారియెట్టయెదుట చెంగలిడి యుడావులు చేయుచుండెను. దానిమెడలో పంచవర్ణములుగల పేటికయొండు వారిదృష్టి నాకర్షించెను. శిష్యవర్గమావింతంగాంచి యుత్సహించి గురువర్యులతో నివేదించుటయు జమదగ్ని వారి సంతోషమును జెల్లింపనోయీ! పోయి! నిరపాయముగ నావింత గ్రహించి రండని యంతేవాసుల కాజ్ఞాపించి తా నిరీక్షించి యుండెను.

గుర్వాజ్ఞ శిరసావహించి వారెల్ల నాయశ్వమును పలాయించి భ్రమింప జేసి నెమ్మదిగా మూపునున్న పెట్టెను సంగ్రహించి గ్రామమునంతలో నాదివ్యాశ్వమదృశ్యమైపోయినది. పిమ్మట వారామంజుషమువిప్పి గాంచి తిరిగదా నాంతర్గతముగానుండెను కన్నులు మిరుమిట్లుగొల్పు నొక శిశుముద్రియందిమిడియున్నది. కేరుకేరున నేడ్చుచు నామూదపు వేత్రైన నెరుంగనట్లున్న నాశిశువును దెచ్చి వారు జమదగ్ని యెదుట చాపపై బరుండఁ జేయుటయు నమ్మహాత్ముండిట్లనియె! ఓహో! విధికృతము. సంసారసంసర్గమెల్ల ఘోరనరకహేయమని యెంచి యసహ్యించి పరిత్యజించి సర్వాంగసన్యాసమైన ముదిముప్పునకు బాల పాడురోగమని తుదకీశిశువు మనపాలంబడెనే! దైవోద్దేశము నిర్వర్తింపక మాన. ఈది కృతమాలిన శోకము భరించుటకంటె వేరు విచారమే లేదు పొమ్ము అయిన నవ్యాజకృతమైన దీశ్వరాదేశముగాన వినిందప్పక పెంచెదనని నిశ్చయించి ప్రియశిష్యులతో వత్సలారా! పదిలో పనునొకండు! కానిండు! ఈదత్తపుత్రశోకమునకై క్రొత్త విచారమేల? మనము తప్పక పెంచు భాగ్యమె పుణ్యార్థమగు చర్యగానెంచుఁడు. అని యా బాలకు లాలించి యగత్యములగునట్లు ప్రాసని కోపచర్యలు నిర్వర్తించి స్వయముగా జాతకాది జన్మకర్మలు నిర్వర్తించి గుఱ్ఱముచే పట్టుబడుటచే వానికశ్వనీకుమారుండని నామధేయమిడి కన్నకుమారుని మాదిరి ప్రేమాతిశయంబులతో బెంచుటయు నాబాలకుడు తోడి శిష్యులతోపాటు దండియుగుర్వనకు జమదగ్నిమాటల శిరసావహించి వారితో సహపాఠియై యుండెను. లేబ్రాయముండగు గురుపుత్రుని వారెల్లరు సోదరభావమున నల్లారుముద్దుగా ప్రేమించి యుపచరించుట నొక్క గ్రీష్మపూర్ణిమను నాయాశ్రమవాసులెల్ల చాలరేయి విద్యాగోష్ఠి నెరపి సొలసి వెన్నెల యారుబైట నశ్వనీకుమారునితో సహా బన్నుండియుండిరి. హాయిగా నిద్రపోవుచున్నారు.

అప్పుడాకాశమార్గమునింద్రుండు విమానారూఢుఁడై పోవుచు క్రింద వెన్నెలబైట పరుండువారింగాంచి చటాలున దిగి వారందరిమధ్య భూలోకమునఁ బూర్ణచంద్రునివలె సహజ నిర్మలదేహముతో విరాజిల్లు నశ్వనీకుమారుని నెనుకి జేయఁ జని చనవుగా నాబాలకుని నాను చెక్కిళ్ళు ముద్దాడుచుండెను. అశ్వనీకుమారుఁడు మేల్కాంచి యదేమో చూచియుఁ బిగ్గరగా కెవ్వున కేకవేయుటయు నిదేటివింత యని మా యలజడికి దవ్వులవారుసహితము మేల్కాంచి వచ్చుటయు జమదగ్ని యాదివ్యసుందరవిగ్రహునినిమేషనేత్రములతో నశ్వేత స్ఫురద్రూపముతో వేయికన్నుల బాహ్యంధర్మ్యము పీస నింద్రుండుగా గుర్తించి నందరి నమస్కరించి! సమస్తదేవతానేతా! ఇంద్రప్రభో! యజ్ఞశేషముల నారగించుటకైన గునియు దేవాదిదేవతలు మా యాశ్రమమున కుత్తవచ్చుట మాభాగ్యముకదా! మాకన్నులు కరవు దీరెను. మాపూర్వకృత పాపపుకొండలెల్ల తము దర్శనభాగ్యంబున పటాపంచలైనవి. మీదివ్యపాదస్పర్శచే మాయాశ్రమమే పరమతీర్థమైనది. ఊరకరాకు మహాత్ముని సాక్షాత్తుకైవల్యదాతలిందేటికి విచ్చేసి యుందురో మాయైహికదుర్దోష కఠోరములగు శ్రుతులువిని గ్రహింప నుత్సహించుచున్నవని శిష్యసహితముగా దీనముగావేడుటయు దేవతాపతి యిట్లనియె. ఓమునిపుంగవా! ఇది యుభయ శ్రేయోకరమైన కార్యమగుటచే నీవిట్లు నన్నుగ్గడింపఁజెల్లదు. నాపుత్రుని నేను పలావించుటొక భ్రాతియా! తిరిగి వీనింగాంచుతండ్రికీడుగా గారాబముఁ జేయు కేవల వైరాగ్యసాంసారికునకు నీకింత చిన్నతనమేల? అని యూరడించుటయు జమదగ్ని యించుక యోజించి యింద్రునితో నిట్లనియె. ఓశచీకళత్రా! నాదివ్యజ్ఞానమింత కానకున్నది. ఇందలి గూఢార్థము వివరించి మాసందేహము బాపి కృతార్థు జేయుండనిక డుదీనముగా వేడుచుండెను. అంతజమదగ్ని నుద్దేశించి యింద్రుండిట్లువిస్పష్టముగా వక్కాణింపఁ జొచ్చెను.

తొల్లి భూదేవి కంఠమున కమూల్యాలంకారమగు మహారాష్ట్ర రాజ్యముండెను. అందు లక్ష్మణశర్మయను బ్రాహ్మణుం డొకడుండెను. అతడు నిగమాంతవేది. సర్వశాస్త్రపారంగతుండు. ధర్మకార్యానుష్ఠానతత్పరుండు. సకలసద్గుణోపేతుండు భక్తిజ్ఞానసంపన్నుడు. నిరతాన్నదాత. మహాతపశ్శాలి. అతడీశ్వరునిగూర్చి మహోపాసనజేయగా దైవదత్తంబగు నొకపుత్రిక కులపవిత్రముగా నుద్భవిల్లెను. బ్రహ్మకార్యాచరణధురీణుండగావున నామెకు సావిత్రియను పూతనామధేయముంచి కన్నులపండువుగా నల్లారుముద్దుగా బెంచుచుండుటయు నానా రీలలాను దినదినవర్ధమానమై యందముకంటె విశేష విద్యాసంపన్నురాలై సావిత్రీవ్రతానుష్ఠానతత్పరచిత్తయై నోముపట్టి యుద్యాపన మొనర్చుటయు సావిత్రీదేవి ప్రత్యక్షమై ఆమెతో కుమారీ నీభక్తితాత్పర్యములకిచ్చమెచ్చితి. నీకీయుల నసాధ్యములెవ్వియు లేనట్లు వరమిచ్చితి సంతృప్తవుగమ్ము. నీయిష్టముచొప్పున నిందుండుగాని దేవతలెవ్వరయిన ప్రత్యక్షమగుట నిశ్చయము. ఉపాసనకింతకంటె నుత్తరమగుసిద్ధి యేమికలదూ? అని వరమిచ్చి సావిత్రిదేవి యదృశ్యమైనది.

ఒక్కనాడు సావిత్రి పూలతోటలో పూజార్థమై ఫలపుష్పముల సంగ్రహింపబోయి యింతలో సావిత్రీవరము జ్ఞప్తికిదెచ్చుకొని ఓహో ఈమంత్రబలమెట్టిదియో పరీక్షించెదగాకని నిశ్చయించి నెమ్మనమున దేవేంద్రుడిప్పుడుండునా అని స్మరించునంతలో పరాక్రముండనగు నేను దివ్యకాంచనరథంబుపై రివ్వునవచ్చి యామెమ్రోలవ్రాలుటయునాసుందరాంగి లజ్జాన్వితవదనయై డాకొన్నది. షోడశాబ్దయగు వేజవ్వని జగన్మోహనాకారమునకు భ్రమసినేను ఎలనాగా! నీవు నన్నేల కోరితివి నాకార్యమేమని ప్రశ్నించుటయు సమత్తరమీయక నవ్వుకొని మిన్నకుండెను. వచ్చిన సుప్రసన్నత వృధగానేరదు గానేనామెను సంకల్పమాత్రమున లాలించుటయు నాబాల సద్యోగర్భముదాల్చెను.

అంతనేను విమానారూఢుండనయి త్రుటిలో నదృశ్యమయితిని. అట్లు భవదీయంబగు గర్భంబుదాల్చి మగశిశువునుగాంచుటయు దల్లిదండ్రులుగాంచి విప్రలోకులామె వర్తనమును హూనించి పరిపరివిధముల నెగ్గాడికులములలో వెలిబెట్టుటయు నాయన్నలమిన్న పేనికంటకము సహింపజాలక 'లోకులో కాకులో' యని నారిబాధనివారించుకొనుటకయి నా బాలునొక యరణ్యమునడించి తానురిపోసికొని బలవన్మరణము నొందెను.

ఈవృత్తాంతమెంతయు గర్ణకఠోరముగా నారదమహామునివలన విని ప్రాణవిదారకమై 'అహో దైవతమున్నె ప్రాణరక్షణయందు' నానెపమునగదా యొకశుద్ధాత్మురాలు దుర్మరణనొందుటయు మదీయపుత్రుండు దిక్కులేకపోయెనని విచారించినేను దేవదూతలంబుత్తెంచి యాశిశువునురప్పించి వానింగాంచి యాశీర్వదించి యింకనహంకానుభూతియుండుటచే నారదమహాముని యాజ్ఞానుసారము వానినొక రత్నపేటిలోనమర్చి దివ్యాశ్వముమూపుననుంచి యిహలోకమునకుడిగ్గజేసితి. నాకుమారునకిట్లునీవు మహర్షివన్నట్లు దత్తతతండ్రివయియున్నావు. కావున నీనాసంబంధమెట్లు వృధపోవును. నీమహోపకార మీశ్వాగార్థనుయి నానెన్నునమురంజించినది. ఇతండు నావరమునమేదినీతలమెల్ల నేకచ్ఛత్రాధిపతియై యేలగలడు. మరియు మీకుర్వాజ్ఞయైన నీవత్సకొక దివ్యమంత్రోపదేశమొనర్తును. అని యనుజ్ఞాతుండై అశ్వనీకుమారునకు గన్నతండ్రి యింద్రుడు రహస్యభేదమగు శత్రుమారణ ప్రక్రియనుప సలహాపూర్వకంబుగా దెల్లమొనర్చి యాశీర్వదించి నిజనివాసమునుగూర్చి పోవుటయు నశ్వనీకుమారునిపెంపున నింద్రాదిదేవతలు సాక్షాత్కరించిరిగదాయని శిష్యులతోపాటు జమదగ్నిసహిత ముగర్వించుచుండెను.

ఇట్లు షోడశాబ్దములు జమదగ్ని శుశ్రూషలొనర్చుటయు నింద్రి కుమారునియెడ బ్రసన్నుడై యమ్మహాముని! ఓ! రాజకుమారా! మా జనకుండొసంగు వరమెంతయు నైహికపరమైనది. ఈశ్వరాంశా సంభూతుండవై సర్వభూమీవలయము నేలు పంక్తుగల్గి పరమార్థశూన్యమగుట గంధములేని గనకసుమమై జన్మసార్థక్యమొందనేర్వవు. కావున నాపితృవ్యతనాటిగా వై రాగ్యోపపత్తి నేర్చియు భయత్రవిశోధిం గాంతువుగాక! ఈ 'యెఱుక' తత్త్వనుసామాన్య వేదాంతసారము. బ్రహ్మాదిప్రియమను సామాన్యమగు ప్రకృతిప్రేమానుబంధమీకీలకమున ముద్రితహించియున్నది. అణిమాద్యష్టసిద్ధుల కొరకు మూలసూత్రిమగు జీవరహస్యమే యందు దాహృతమైనది. ఘనాశించు సర్వజీవకారుణ్యమొక్క శాశ్వతార్థమున నిగ్రహితంబై మా నుచక్షువులకు బ్రాంతియు విజ్ఞానచక్షువులకు బ్రహ్మాత్వమైన 'బ్రహ్మసత్యం జగన్మిథ్యం' యను భావమే దాని యంతరార్థము. ఇట్టి సర్వసంపూర్ణప్రేమ తత్త్వము గ్రహించి తాను తమతారతమ్యముల నైహికక్లేశములందక లింగభేదములందక స్త్రీక్షకస్వేచ్ఛా విహారమగు దైవసంబంధమే జీవితోద్దేశముగా బ్రవర్తించుటయే వేదాంతార్థమైనది. వైషమ్యము మూఢవిజ్ఞాపనము. చెవిటిశ్రావ్యగీతము విన ప్రకార మజ్ఞాని ప్రకృతి స్వస్వరూప ప్రభావమెరుంగక తర్కించి యాశనే గ్రహించును. గాని దానిసారాంశమగు నాత్మవస్తువును సర్వ సామాన్యాధికరణానందము ననుభవింపలేక క్లేశమునందుచున్నాడు కావున కుమారా! యైహికాముష్మికసుఖముల కొరకు యాశ జంపి ప్రేమసింపుటయే ముఖ్యకర్తవ్యము ఆనందము భయ సుఖదాయముకదా! అదియెటులంగి ప్రత్యక్షమునకై కొంతవిచారమును మాని పరోక్షమునకై కొంతత్యాగము నూపవలెను. దానికే సహనమని పేరు. ఆత్మ నిగ్రహించి పరోపకారార్థమీ యాశ్వర్గదేహదారువును దోహదముజేసి తత్ఫలితములనిరాశతో

లోకము పాలొనర్పుటయే బ్రహ్మానందమైనది. అని మెరుక రహస్య
ము నిర్వచించిన పిత్రృవృందమును మునిశ్రేష్ఠుండునగు జమదగ్ని పాద
ములకు నర్వనీకుమారుఁడు సాష్టాంగ దండప్రణామములు గావించి
యాజ్ఞబడసి యరణ్యమునకు పూజార్థమై ఫలపుష్పములను సేకరింపం
బోవుటయు నొక్క వృక్షాగ్రమున శుకము దృష్టిగోచరమయ్యెను
దానిఁబట్టి పంజరమున సాకనుత్సాహపూరితమనస్కుండై రాజపు
త్రుండు దానినెట్లయిన సాధుమార్గమునఁబట్టి బంధింపనెంచుటయు
దైవమాయయో యనునది వృక్షవృక్షమునకు దాటి తప్పించుకొను
చెట్టకేలకొక శాఖాగ్రము ననుసరించి పోవుచుండుటయు రాచకుమా
రుఁడు పట్టువదలక దానిని వెంటడించెను. చివరకాయగ్రమొక బిల
ద్వారము చేరెను. అది యంధకార బంధురమైనది. రాచకుమారుఁ
డా చిమ్మచీకట్లు దాసి పోవునంతలో జలమయించిగా నొక్కద్వీపము
దృష్టిగోచరమయ్యెను. అది వివిధప్రాకారాన్వితమై నిర్మానుష్యమై
ప్రవేశింప నసాధ్యమైయుండెను. అదిదాటునరికి లోహద్వారనిర్మితము
మైయిరి దుర్భేద్యమగు మందిర ద్వారకవాటము దారొక్కనయెను.
పిమ్మట లెక్కకు మీరు దివ్యమందిరములు నంతరాంతరములఁ బొడ
గట్టెను. అప్పటికి దారొక్కనివచ్చుశుక మదృశ్యమగుటయు రాజకు
మారుఁ డమ్మకఁపడి! ఏమీ! వచ్చినపని వృథాయైనదే ఇది మాను
గా నున్నది, శుకము పారిపోయినది. ఈ తావగ మ్యగోచరముగా
నున్నది. నిర్మానుష్యమగు నీప్రదేశ మెవ్వరిదోకదా! అయిననేమా
యెుఁ జొచ్చి కాంచెదగాకని ధైర్యముచిక్కఁబట్టి లోనినిపోవుటయు
నందొక్క దివ్యహర్మ్యప్రదేశంబున నొక్క సుందరాంగి నృత్తగీతా
విశేషంబుల నపూర్వకళాన్వైపుణ్యముఁజూపుచు నాపట్ల రాజకుమారు
ని భాగ్యదేవతయో యనకన్నులపండువందువగుటఁగు నాతఁడామె
యున్నవైపునకు దృష్టిసారించి సంతోషముగాఁ బలుకరింపఁబోయెను

ఆయన్నలమిన్న పూర్వసంతోషమునడిగి తేచి విచారించుచు లోక ప్రమోల దిగ్గున నిలిచియుండుటయు రాజకుమారుండబ్బురముదోప నామెనుగూర్చి యిట్లు తర్కించెను! ఓసుందరాంగీ! రతీదేవి యవతారమో యన నపురూపసౌందర్యమునకు నిలయమై మహా వైభోగము లనుభవింపనేర్చు నీసురూపసంపదల కీ దుర్విచారమేల? నీ యుదంతమింత నకాణించి నాయాతురము మాన్పరాదా! అని ధైర్యము చేసి పల్కుట ను నాలతాంగి భయంబుగ బారసిల్లినయె! ఓహో! తాచెడ్డకోతి వనమెల్ల చెరచెనన్నట్లు నేనాసధిక్కృతమునీ సద్గోగతి పాలయ్యి యిమ్మెల్లుప్రోత్సహింపగలను. నీరూపవిలాసములు గాంచ పౌరుషవంతులగు రాచకుమారులో యన సందేహముండుటయు వేషము గాంచ మహా వైరాగ్యసంపన్నులగు దివ్యాత్ములట్లు గాంచనయ్యెదిని మోహనాకారా నీవిప్పుడెంతవిషమావస్థలోనుంటివో యోజింపుము. ఇయ్యది రక్తాక్షి యను రాక్షసియొక్క భవనము. ఈ దుష్టాత్మురాలు బలువురిరాజన్యుల తన మృపాశుక వేశంబునం భ్రమింపజేసి యీయాగారంబునంజేర్చి వారిని కాళికానెపమునంబట్టి వధించుచుండుట వాలాయమయినది. ఈమె కాళీశయమను ఘోరతపము నర్పుచు దేవీప్రసన్నమునకై యిప్పటికి తొంబదితొమ్మిదిమంది సాధుజనములు ప్రాణాపహరణమాయ మొనర్చెను నాయట్టిరాచపట్టికే జూడ దిక్కులేదయ్యెను. నేనన్నవో కాశీరాజపుత్రికను. యజ్ఞదత్తమహారాజు నకేకైక పుత్రికనై సువర్ణముఖియను నామధేయమునందాల్చి యల్లారు ముద్దుగా బెరుగుచుండుటయు నీమాయరాక్షసి దృష్టిదోషము పరిసరించి పాపంచవర్షప్రాయమున మాతృపర్యంకసీమనుండి యెత్తి మోహన విద్యాశక్తియోగంబున గొనివచ్చి యచ్చట బంధించియున్నది. నాటినుండియు నీషోడశాబ్దములను డియు నేటికి లోకస్పృశ్యమప్పుడు గాంచితిని. నోరెత్తి సంభాషించువారు నబుసుబుచ్చు మానవముఖ

ములు నేఁడుగదా గాంచియుంటిని. ఇట్టి దీర్ఘ చెరలోనుంచియు నన్ను రక్షాక్షి ప్రాణభద్రముగాఁ బేరిమితో పెంచుచునే యున్నది.

అయిన నీదుర్మార్గము పెంపెన్నటికైన పిల్లికిచెలగాట మెలుకకు ప్రాణపోకడమే ఈకత్తితో సామెకచ్చెలలోని తారిచెన్నదు మట్టమగునాయని తప్పించు నాదీనాలాపములార్త శరణ్యుఁడా పరమేశ్వరుఁడు నేటికాలించినన్ను బ్రోవనుద్దేశించి మీయట్టి ధైర్యసంపన్నులనీతావునకు బంపినట్లు సంతసించితిని. నిన్నిచ్చటికి రప్పించిన రక్తాక్షి యప్పట్ల యుక్షశాలజొచ్చి మీమారణోపాయమాలోచించుచున్నది. కాని తమరూహించినట్లదృశ్యముకాలేదు. స్వామీ యింతకైన నావిన్నపమాలకించి. యీదుష్టరాక్షినుండి మీరుతప్పించుకొనో యట్లింతురో లేక ధైర్యమున నామెదుగంతము బాపినన్నువీడిబుచ్చ సమర్థులో కర్తవ్యమెరింగి నిశ్చయించి నన్ను కృతార్థురాలనొనర్పుడని దీనముగా బల్కుటయు నశ్వనీకుమారుండా మలామణింగాంచి యిట్లనియె. ఒహో ఎంతభయమున వాపోయెదవీ యబలాత్వమట్లనే నీరక్కసికి జంకిపోదుననుకొంటివో సుందరాంగీ యిటునిను ప్రకృతిసిద్ధమును నీచిత్తాకర్షణమునసేగాక పౌరుషీయమన్న నిట్టిపాపనుభంజించుటయేకదా? కావున సాహసికోత్తములపట్ల నీరక్కసియేకాదు వేయితలలనున్న దుష్టాత్మతనైన దార్కొని వంచించెదనని శపథమొనర్చుచున్నాను—మదీయప్రియజనకుండగు నిందుకిందొసంగిన శత్రుమారణ విద్యాప్రభావమీగాత్రించరికి మారకహేతువగుగాక! మదీయగురువరులొసంగు నెరుకయే జమదగ్నిప్రోక్తమై యిహపరసాధనమగు నీదుష్టరాక్షస సంహారకార మారణమంత్రమై పరోపకారమున జోవృతమనియుగ్రాకారుండై ఝుళుపించి కత్తినెత్తిబోవుటయు సువర్ణముఖరివ్వననచ్చి ప్రాణనాథా తమరంటిధైర్యనాయకులే యగుటనిశ్చయము అయిన వేటరిపాటపివేకమేయగును. అని వారించునంతలో రక్తాక్షి యాప్రాంతమునకువచ్చి రా

జకుమారుంగాంచి యిట్లనియె ఓయీ పుణ్యపురుషా నీయాగతంబున నాగేహము పవిత్రమయినది. మీయట్టి మహాత్ములు నాయిలవేల్పుగు కాళికాదేవి నిదర్శించి పోవుట యాచారముయినది. కావున నీకాంతా సహితముగా దేవాలయమునకుపోయి నాపూజావిధానము నించుకగాంచి నన్ను కృతార్థురాలంజేతురుగాక అని భయభక్తులుట్టిపడ బలుకులయు అతివినయం ధూర్తలక్షణం కదా యని గ్రహించి యెత్తివచ్చిన కోపమునగ్రిక్కవేసి అన్యథాశరణంనాస్తిత్వమేవశరణం మమాఅను మనుష్యాలమువచ్చెనే నేడుకానిమ్మని నెమ్మనము దృఢమొనర్చి యాశ్వనీకుమారుండామె యిష్టానుసారము కాళికాలయమునకు బోయెను.

అది యొకచిత్రమయిన గుహామధ్యప్రదేశము. ఎంతకన్నెరుంగని నిబిడాంధకారబంధురము. అందొక హోమకుండము ప్రమాగ్నియుల్లు రాత్రిందినములు రాజుచుండెను. ఎట్టయెదుట కాళీవిగ్రహముగాంచనపూర్వముగానున్నది. ఆధూపదీపార్చనము మహానివేదనాద్యాటము జూడ గర్భనిర్భేదముగానున్నది. పూజాద్రవ్యములన్నియు గొండేత్తులైన సువర్ణపాత్రముల వేర్వేరనమర్చియుండెను. అంతరక్తాక్షి రాజకుమారునిగాంచి మహాత్మా ఈయమంగళములతో దేవిదర్శన మొనర్చుట భావ్యముకాదు. ఆచెంత కోనేటిలో శుచిస్నాతులై రండు అని యాజ్ఞాపించుటయు నాతడట్లనయని పోయివచ్చెను. అప్పుడనే చిత్రముగాంచవచ్చిన సువర్ణముఖి గుండెదద్దరింప అయ్యో నాకర్మముకాల నాయభాగ్యము పెంపుగా నీదివ్యాత్ముడు నాయుపదేశమీయాద్భటముమధ్య మరచియుండడుకదా ఆదుష్టాత్మురాలి యాజ్ఞ శిరసావహించి నమ్మినఫలముగా తనగోయి తాద్రవ్వుకొనునేమోఅని నిరారిపడదొడంగెను. పిమ్మటరక్తాక్షి అర్చనావిధానమును సక్రమముగనిర్వర్తించియుద్వాసనసంకల్పకాలమున నారాజకుమారునింగాంచి సవినయముగా దేవా ఏదోమహాఘభక్తియట్లుసాంగమయినది. కావున నిష్టా

త్మతగల్గి దంష్ట్రప్రణామళిధిసల్పి దేవినలంకరించుటకర్తవ్యము. అట్లొ నర్చినపిమ్మట కాళీప్రసాదమారగించిన భాగ్యముకల్గును. అనిహెచ్చరించుటయు రక్తాక్షి మంత్రమునకు గుయుక్తికి సంతసించినట్లు పైనటించి ఓయమ్మా! పూర్వకర్మపరిపక్వమునంగాని యిట్టి విశేషభక్తి పరాయణత గలుగనేరదు. నేనల్పజ్ఞుండను. విద్యాసంపన్నుండనే గాని యనుభవ భక్తిపరాయణుండగాను. కావున నోతల్లీ! జగన్మాతయగు కాళికాదేవి కెట్లు ప్రిమాణమాచరించుటుత్తమమో జేసి జూపుము. తెలియక యీడంబరమునకు బోయి దేవికి వృథాపచారము జేయనొల్లనని రక్తాక్షికి హృదయానందముగానట్లు నమ్మ బల్కుటయు నెట్లయిన నితడు 'వంటయింటికుందేటిచందమే' కదా వెరపేలనని నిశ్చయించి రక్తాక్షి దేవియెదుట సాగిలపడి యుండెను. ఇంతటితో నామె పాపము బద్దలైనది రాజకుమారుండు చటాలున తనయొడిలో గోప్యపరచిన కరవాలము దీసి యొక్కయేటున నారాక్షసిని తుత్తునియలుగా నరుకుటయు నామె దిక్కులేక గతప్రాణయై కైవల్యపదవి నలంకరించెను. ఈకృత్యమునంగాంచు కాళికాదేవి రాజకుమారుని సాహససాత్వికారాధన కిచ్చమెచ్చి ప్రసన్నయై యిట్లనియె. ఓయీ! విజ్ఞానవశమునంగాని దేవీప్రసన్నత గాంచుట దుర్లభము. ఈరాక్షసార్చనమింతతో తుదముట్టినది. నీకేదేని వరమిచ్చెద నర్థింపుమని వాకొనుటయు రాజకుమారుండామె పాదారవిందముల కెరంగి ఓజగన్మాతా! తమ యవ్యాజ కటాక్షమే నాజన్మ తారకమయిన ఇంకేమికావలయునైన మాతృచిచ్చము చిన్ననాటి విద్యయే కాన నీరాక్షసి ప్రాలుమాలి బలిహారమిచ్చిన సాధుజనములం గమ్మరింపుమని సాష్టాంగపడి వేడుటయు కాళీతల్లి రాజకుమారా! నీపరోపకారబుద్ధికి మెచ్చి వరమిచ్చితి మరియు నాసుప్రసన్నత వృధాపోంజాలదు. కావున 'కాళీయిష్ట' కోపదేశ ముపసంహారయుక్తముగా గైకొమ్ము. దీని పునశ్చరణ మొన

ర్చి తర్పణ విధానమునఁ గృతార్థుండవైతివా! ప్రాణభయమే కలుగ
ను. విగత జీవులీమంత్రజపమున సజీవులౌదురు మాండమణి నిజహస్త
ముల జలముల భిషేకించిన నాహోమకుండమును చల్లారి మాతృగర్భమగు
టయు నందుండి కిరీటమాంధాతలగు తొంబదితొమ్మండ్రు రాజులు
బయలువెడలి దేవీదర్శనభాగ్యంబున జన్మతరించెరాయని హర్షించుచు
నాలోకజననింగూర్చి వివిధస్తవములొనర్చి తల్లిచుట్టు పిల్లలట్లు దేవీ
మధ్యమున భజనలు సల్పుటయు గౌరీదేవి విశేష సంతోషమున వారి
నెల్లర యథావిధిగా నాశీర్వదించి యంతర్ధానమయ్యెను.

అట్లు సజీవులయిన రాజులతో నొక్కరుండు సువర్ణముఖిని జేరి
బిగియార కౌగలించి ముంగురులు దువ్వి ముద్దాడి! అయ్యో! నా
కర్మముకాల! నిన్ను గాంచు భాగ్యమెన్నటికిఁ గల్గెనో తల్లీ! పంచవర్ష
వయసున మమ్ముల వీడియిప్పటికిగదా గ్రమ్మఱగాంచనచ్చితివి. అని
యానందబాష్పముల విడుచుటయు నచ్చటివారెల్ల రద్భుతానందచే
తస్కులయిరి. అంత నావృద్ధరాజమ్మా! నేను కృతార్థుండనయితినిగదా
మన ప్రాణదాతయైన యమ్మహాత్ము నుచితరీతి సత్కరించుటెట్లులో య
గమ్యముగా నున్నదగుటయుఁ దక్కుంగల నృపాలశేఖరులెల్లరు తోడు
గా నిల్లని యెత్తెత్తి నక్కాణించిరి. కాశీకేశ్వరా! ఈదివ్యాంగన మన
ముక్తిదాత్రి. ఇతఁడు గన్నతండ్రి. వీరిరువురింగూర్చుట మహా విశేషోక్త
మగు దైవతాకార్యమగును. అందులకీనంగీకరించి మా చనవు పాలిం
పు మనుటయు నాపెద్దలకెల్ల వినయుండై యశ్వసేనుమారుండిట్లనియె.
ఆహా! నృపాలులారా! వీనికింత చింత సేయంతగునా! మే మన్యోనాను
రాగబద్ధచేతస్కులమై యుండుటయు మీరాక మాకు ప్రత్యక్ష దైవ
ప్రసన్నతాదేశముగా బహుమానపురస్సరముగా నున్నది. మీదర్శన
భాగ్యంబున మాయుభయులజన్మ తరించినదనుటయు మిగుల రాజ
న్యులారా! రాజోత్తమా! మేమీనరకకూపమునబడియు లోకా

నుభవమెఱింగిన సర్వార్థపరిత్యాగులను మాకుత్తరజన్మసాఫల్య మి
చ్చిన వరధాతవిమహీపాలనభారము తమునీవిజ్ఞానాత్మపరముగా ధార
వోసియున్నాము. జనవాక్యంతుకర్తవ్యమనిఇదిమీరంగీకరింపకతప్పదని
తొంబదితొమ్మండ్రు భూపాలురుసమరు రాజ్యసన్యాసమిచ్చి
తపోనిష్ఠతో జీవితాశేషము సత్కాలక్షేపమొనర్చుటకు శపథబద్ధులైరి
అశ్వసేనకుమారుడట్లు దేవేంద్రవైభోగముతో సువర్ణముఖియు తండ్రి
యు నిష్టబంధువర్గములు సామంతనృపాలురు బలసికొల్వ నరణ్యమార్గ
మున బోవుచు నచ్చటదండ్రితో సమానుండెను. గురువునగు జమద
గ్నిగారాశ్రమము బ్రవేశించియమ్మహాత్మునకు వినయవినమ్రోత్తమాం
గుండై వందిరుటయు నాఋషిపుంగవుడా నూత్న వధూవరుల మన
స్పూర్తిగా నాశీర్వదించిబ్రోచి యిట్లనియెను వత్సా దైవపితృవాక్య
ములెట్లురిత్తయగును. ఉత్సాహప్రభుమంత్రశక్తులత్రిమార్గులట్ల శో
భాయమానుండవగు పరిపక్వస్వభావుండవుగన్న తండ్రికంటె వేయిమ
డుంగుల రాజ్యప్రతిష్ఠయునగార్థబలంబులనేర్చి శాశ్వతకీర్తి నిలయుండ
వగుదువనుభావితచారిత్రమంతయు నాదివ్యజ్ఞానమున నింతమున్నె గ్రి
హించియుంటిని నీశుభంబుపెంపున నాజన్మసహితమేక నాళాగలంబ
ద్వయమని' యుభయతాతరంచియున్నది. అని యాశీర్వదించిభావజ్ఞుం
డై వీడిబుచ్చుటయు నశ్వసేనకుమారుండు తొలుదొల్త కాశీపురముజేరి
నాడొక శోభనముహూర్తమున సువర్ణముఖీ దేవినిపరిణయమగుటయు
దైవతాలోకమునుండి దేవదుందుభులు భూనభోవిశ్రుతముగా మంగ
ళధ్వానములు సలుపుచుండ దివ్యాంగనల నుశ్రుతముగా గాంధర్వమే
ళములు దాండవించి దివ్యసుగంధ పుష్పవర్షముల నారాజదంపతుల పై
విరజల్లుటయు నొక్కపెట్టున దేవబ్రాహ్మణాశీర్వాదమధ్యమున నశ్వ
సేనకుమార సువర్ణముఖులను గళ్యాణోత్సవము నకేమగా బట్టాభిషేకో
త్సవము నిర్వర్తింపబడుటయు సాధుపేదలాబాలగోపాల మాశుభము

హూర్తమున బ్రహ్మానందసంపూరితచేతస్కులై యుట్టిపాకమేష్టితరాజ్యము నేక శతవర్షములు నిరాంతరాయమానముగా వర్ధిల్లుగాకయని దేవునిప్రార్థించుచు నిజనిలయములకేగిరి. అట్టి మహాసిద్ధునినంది యశ్వనీకుమార చక్రవర్తి యిష్టభార్యాసమేతుండై యామహీమండలను దివ్యశతవర్షంబులు జనానందముగా విధ్యుక్తధర్మమార్గానల బియై యేలి పరమున శాశ్వతానంద సంధాయకమైన మోక్షపదవీ పట్టభద్రుండయ్యెను. పార్థివా దైవాదేశమున్న మానవత్వమిహపర తారకసాధనమౌనుగదా అట్టి పరమానందమేల భక్తితాత్పర్యయుతిపై సంగ్రహింపరాదని హెచ్చరించునంతలో పెద్దప్రొద్దయినందున నరనారాయణులిర్వురు నన్యోన్యహస్తసంకలితులై బ్రహ్మానందముతో శయ్యాగారము జేరిరి.

కమలాప్త మహారాజు కథ



అట్లు పండ్రెండవ సాయంసమయమగుటయు బొంపడవమధ్యముడు నారాయణునికి సాష్టాంగపడి దేవదేవా! గురుతుల్యుండవు వేడుక నెచ్చలివి కడుగూర్చుబంధుగుండవిట్లు త్రైమూర్త్యాత్మకుండగు మహానుభావుని ప్రాపకమునగదా యిట్టిదివ్యవైరాగ్యోపదేశ మంత్రమిహపర సాధనమును జన్మపావనమునేర్చియుంటిని. ఇంక శేషించిన వైరాగ్యలక్షణంబున నచలపూర్ణోపదేశమొనర్తునని నిన్నవాగ్దత్తమిచ్చియున్నారుకదా ఆస్వర్గసోపానమంత్రముసహితముగదా విధానముగా జమత్కరించి నామూఢవిజ్ఞానమునకు గాఢముగా వాత్తునట్లుజేసి నాయల్పశిష్య

వాత్సల్యమును సమూలజ్ఞానోత్తేజమై శాశ్వతబ్రహ్మకల్పముగా వికాశ మొందురీతి ననుగ్రహింపవేయని వాత్సల్యపూర్వకముగా నర్థించిన మేనమరంది భక్తిజ్ఞానముల కలరి నారాయణుడిట్లు వాక్రుచ్చె. ఓయీ ఎరింగియుమాయలోపడెదవేల నీవైరాగ్యతత్త్వమాత్మావాత్మవిచక్షణ దక్షమై యింకను పరిపక్వముగానట్లున్నది. ఈపున్నమురేయికాక సశి ష్టాచారసంపన్నమై యద్వైతసిద్ధిదాయకంబైన గాథావృత్తాంతముపరి చయమొనర్చుచున్నాను సావధానమతివై యున్న నందలిదివ్యార్థము సన్నిహితాముష్మికసుఖములేగాక సురాసురల కలభ్యమైన యమృత కాయసిద్ధినొందగిలవు దైవమానవాతీతమైన యీప్రకరణమును సాం తముగా మనోముద్రజేసికొన్న నీవైరాగ్యశక్తి యుపాయ గిరతిలా ములకముగను. ఈసదాబ్రహ్మరహస్యముపని యాచరించికృతార్థుండవ గుము. అని సుబోధకముగా బుల్కుటయు నీక్రిందివృత్తాంతమువినియిం పదొడంగెను.

పూర్వము విద్యానిలయమనుని పేరొందినయుజ్జయినీనగరరాజముం డెను. రాజసింహుండా సామ్రాజ్యాధిపతియై జనహితార్థముగా ధర్మ పరిపాలనమొనర్చుచుండును, ఆయునకు సౌదామినియను తేజోవతిప్రియ భార్యయైయున్నది. భార్యాభర్తలనోన్యప్రేమానురక్తి యుక్తముగా బహుకాలసంసారసుఖములనుభవించుటయు గొంతకాలమున బుత్రి సంతానమును గాంచిరి. కాని సౌదామిని ప్రసవముయినతోడనే యిహ లోకమునువీడు నభాగ్యముగల్గుటచే నృపాలుండు మిగులవిచారించి యామాతృహీనమైన శిశువునే తల్లిమారుగా ప్రేమించి యాతనికి క మలాకరుండను నామధేయముంచెను. విచారించియులబ్ధిలేదనిసరిబుచ్చు కొని యాబాలుని కడురక్తితో ప్రాణప్రదముగా గాంచిపెంచుచుండు టయు గమలాకరుండు శుక్లపక్షచంద్రునివలె దినదిన ప్రవర్ధమానమై తండ్రియాజ్ఞానుసారము విద్యావేత్తలయను రాగమునకు బాత్రుడై నా

రిభోధానాధనముగానత్యల్పకాలములోనే వేదవేదాంగముల ధనుర్విద్యా విశేషంబుల నుత్తీర్ణుడై సకలవిద్యాకోవిదుండన్న నోయనునంతటి కళా వైదుష్యము నేర్చి ప్రాప్తయౌవనుండై యుండెను.

రాజునకెల్లవిధముల సంతోషదాయకమే యయ్యెను వృద్ధాప్యము వసంట తోడివిన్కిలేమి ద్వితీయవివాహమున కుద్యుక్తుండై నిజకామ వాంఛాభిముఖుండై యొకతేజస్వినిని సుందరాంగిని యిందుముఖిని వివాహమయ్యెను. ఆమెయు విద్యావినయాది సంపన్నయై యాశతవృద్ధుతో కొంతకాలము సంసారము జరిపెను. కాని కాకిముక్కునకు దొండపండ నికాటికి కాలుజాపియున్న యసమానదశలో బెండ్లియగుట నామెకా శిప కామోపభోగంబు విడేయ సాధనముగాక లోలోనదిగులు హెచ్చ జొచ్చెను. ఇంతలో వృద్ధనృపాలుడు గాంధ్యంతరమున బరదేశవాసిగా నలవచ్చె రాజ్యభారమంతయు వినయశీలుండను సచివాగ్రణికి స్వాధీన మొనర్చి ప్రియభార్య యంతిపురికేగి సుందరీ నేను గ్రమ్మరి వచ్చునంత దాక జాగరూకురాలవై యుండుము. సచివాగ్రణి నీయిష్టార్థలరసి వర్తిం చునట్లుత్తరువుజేసియుంటినని యొప్పజెప్పి కార్యాతురుండై రాజసింహు డేగెను.

ఇందుముఖి జీర్ణవ్యాధి నాడు బహిర్గతమైనది. ఆస్వేచ్ఛావిహా రాలోచనమున వెన్నెలరేయి దలంపులలోనామె కామత్వము రేకెత్తి నది. అహో పాపకర్మమా ఈరాజ్యవిశేషమునకాశించిగదా నాతలిదం డ్రులీ గుదిబండ దగిలించియున్నారు. ఇది విగ్రహపుష్టి నైవేద్యనష్టి యని చూపుకు మెరవుగాని సుఖసంసారమునకగ్గివుంతయైనది. నాయా వ్యాసవిలాసములకీడైనట్లోనరేయియైన సిష్టాలాపములా, కామభోగము లా, శృంగారమయప్రసంగములా! అన్నియుసుడిగియావృద్ధుడెట్లునన్ను రమింపనేర్చునా? సామాన్యస్త్రీజన్మము నెత్తి యిట్లు విరహాగ్ని పాలవు చుంటినే!

ఈతఁడు నామమాత్రమున కలంకారగవిద్యార్థియున్నట్లు సన్నెదో నిర్ణీ
త ప్రీతిగా రాజచిహ్నమగు గ్రైగండగా వలచినట్లున్నది. ఇట్టినిరర్థక
సంసారమునకంటె నాకీక నరకమెద్ది? అఖండ బ్రహ్మచారిణినై యున్న
మన్ని యుండనే! దీనికంతయు ధనాశాపీడితులగు జననీ జనకులే కార
కులు. వారి యపరాధమే నన్నిట్లు కామగ్ని నెపమున లేచుచున్నది.
'నాస్త్రీస్వాతంత్ర్య మర్హసి' అను నిర్ణయమునకుఁబోయిన పురాణ
వేద్యమగు సావిత్రి, సీతాదమయంతులు మున్నగు నారీరత్నములేల
పురుషాతీతమగు గౌరవములనందినాపతివ్రతాశిరోమణులని విఖ్యాతము
గాంచియున్నారు. అవును వారిస్వేచ్ఛానుమతుల స్వయంవర విధాన
మున ననుకూలదాంపత్యసుఖముల నందియుండుటచే వారికామాతుర
త యుడిగి పేరెన్నిక వచ్చినది. లేకున్న నాయట్టి యథార్థకాపుర
మే అయిన నీమారుని కూరాత్ముని భంజించిగాని నేను వేరాలోచన
నొనర్చను. ప్రకృతిసిద్ధమగు సర్వసామాన్యమగు విషయవాంఛ నరిఁ
గట్ట త్రిమూర్తులకేని వారి యర్ధాంగులకేని మునిపుంగవులకేని యూ
ర్ధ్వలోకవాసులకేని సాధ్యమెనగదా! నాప్రార్థమునకై విచారించు
ట కంటె ప్రాప్తజ్ఞానమున సాధించినదే విజ్ఞానము. అని నిశ్చయించి
యూనదురేయి నిద్రనొల్లమనొక చేటికరప్పించి రహస్యముగా 'నోసీ'
నీవన్యథా తలంపక వెంటనే కములాకరుని మందిరముఁజొచ్చి మీతల్లి
పీడకలంగాంచి భయమందుచున్నది. త్వరగావచ్చి యామె బాధ మా
న్పుమని కోరుమా అని యాజ్ఞాపించుటయు నా దాసిరాజమందిరముఁ
బ్రవేశించి సుఖనిద్రానక్తుండైన రాజకుమారుని మేల్కొల్పి యా సం
దేశ మెఱింగించుటయు నాతండు హడలిపోయి వెంటనే యిందుముఖి
సమ్ముఖమ్ము జేరంజనుటయు నీన్యవధానమున దురంచింతావేశ పరవశ
యై యున్న యిందుముఖి మృదుతల్పముపరచి, దివ్యసుగంధములనంది
అమూల్యభూషణాలంకృతయై, శుచిస్నానమొనర్చి రంభోర్వశుల

ధిక్కరించు కామవేగమున నెదురై వచ్చి యాబాలకు నొక దివ్యాస
నాసీనుఁజేయుటయుఁ నాతండు తల్లింగాంచి వర్తమానార్థములు యథా
ర్థములన్ని యేకాంతమున నామెతో పల్కసియెను. అమ్మా! అశోకపురీ
జనంబులీ దివ్యరాజ్యంబున విచారహీనులై నిర్భయముగా గుండెలపైఁ
జేయివైచుకొని నిద్రించుచుండగా మాయమ్మగారికే యిట్టిదుస్స్వప్నమేల
రావలెనా? ఈస్వల్పమాత్రమునకై మీరేల జడియవలయును. కావున
విచారముడిఁగి యుండుడు. అగత్యమైన భూతవైద్యులఁ బిలువనంపెద
నని యుపశాంతివాక్కుల బలుకుచుండుటయు నామె దురుద్దేశము దే్ర
కించిన కతమునఁ జేటికకు సైగజేసినంతలో నామె పోయి సువారము
లన్నియు బంధించుటయు రాచకుమారుండు శుద్ధాంతమున బందీకృతు
డయ్యెను. ఇఁక నిజేచ్ఛానుసారముగా కామపాదోపచర్యలఁ బరితృప్త
యౌ నిశ్చయమున నిందుముఖి లజ్జమాని కమలాకరునితో ఓ! జగ
దేకసుందరా! పీడకలయా! ఈవృద్ధపీడెన్నాళ్ళకు గట్టెక్కునాయని బాధ
పడుచున్నదానను. నాయెలజవ్వనము ప్రాపుగా నీకామసౌఖ్యములిచ్చి
నన్నేలుకొందువని నమ్మి మరుబాధకోర్వలేక కోరి వర్తమానించి యు
న్నాను. నాయిష్టభాగ్యము నేడు దక్కెనుగదా యను సంతోషించు
చున్నదానను. పీడాపిశాచమని భూతవైద్యునిబిలువనంపెదవో! వన్నె
కాడా! నీకామమంత్రోపచన్నితాదృష్టి నాయపురూపతారుణ్యము
పై ప్రయోగించి వినియోగించి నా కామపీడాపరిహారమొనర్తువుగాకని
దిగ్గున లేచి యాతనిని బిగియార గాగలింపయత్నించె. అంత రాజ
కుమారుడు విస్మరించుచూ తల్లీ! ఇట్టి దుర్ణయ మెందే గనివిని యు
న్నామా! ఇది చిత్రాంగివృత్తాంతమని స్వప్నించుచుంటినో నన్ను
పరీక్షింపనో, రాగతనమో ధీమసమో తెలియనేరకున్నాను. నాప్రియ
జననినను ధర్మపత్నివై, సకలరాజ్యభోగములు నేర్పిన యంతటికన్న
వరుసనున్న నన్ను వృథాప్రయత్నమున మాయజేయజూచుట దేటి

న్యాయము. విద్యాసంపన్నలు, సాంసారికులు, భర్తృసేవానిరత లెన్న డైన నిట్టి తుచ్ఛమగు నల్పమగు మారుతోరికలు గోరిక్కియుండిరే తల్లీ! అన్న నాచనవు మన్నించి నను వీడిపుచ్చిన పుణ్యమునంబొమ్ము. అని దిగాలునలేచి వెడలిపో ప్రయత్నించెను అకటా! ద్వారములన్నియు బంధీకృతమయ్యెను. ఒంటరిగాఁ జేజిక్కిన సుందరాంగు నాయనస్థలో గూడకున్న పాణిపదారమని యెంచియిందుముఖి యుద్రేకమున నాతని కరముగ్రహించి శయ్యకుఁబార్పఁబోయెను! ఆహా! ఏమినీతి ప్రబోధ. ఇంత విద్యాపారంగతబుద్ధిగల్గిన తద్రివివాహాసమయమున నేలజెప్పనయితివి. అందిన జుట్టు లేకున్న కాళ్ళుగదా! ఈమగబింకములన్నియు స్త్రీ తనంతట వలచుటయే తెచ్చిపెట్టిన ముప్పు. నీతండ్రి వలదన్న నీతిపరుడేమైన నా మనమున్న ఊని సన్నల చేపట్టియుండను. మరియు వలచియున్నన భాస్యమున నీకెంతపాపమో యెఱుంగకున్నావు. వలదని వారింప నసాధ్యమగునే! ఈద్వారకవాటములు దాటినవే సాహసమున నాపలికి పోజాలుదుప్ప కష్టసుఖము లాలోచించి నామన్నన నాలకించిన సరి. లేకున్న నామానప్రాణములట్లు నన్ను కంటుహింసకు గురిసేయు నీనీతిని ప్రేలకొట్టను. ఈరహస్యము బహిర్భేద్యముఅని దరిజేరి యెుట్టుపెట్టంబోవుటయుఁ జింతాకులచిత్తుండై రాజకుమారుండామె చేయి విదలించి నమస్కరించి యెుకమోరల సవినయముగా నిలచి! మాతా! ఈదురంతము నాప్రాణాంతమైనసరే! ఆపుణ్యపాపములెటులో పరిహరించుగాక! ఈతుచ్ఛరహస్యములు నీవు నేను మాతండ్రియు జనలోకమెరుంగకున్న సర్వసాక్షి యగు నారమేశ్వరుని ముందు తుదిపరీక్షాకాలమున గండన షరతు లేకుండ జేయ సరికి సాధ్యము. కాన జననీ! ఆత్మవంచనము, గౌరభంగము, నీతిభగ్నము నగు తుచ్ఛసుఖమునకై యిట్టి దురంతము సాధింపకుము. ధనము పోయిన వచ్చునుగాని మానహాని గ్రిమ్మరింప సాధ్యమా! నన్ననుగ్రి

హించి నీయిష్టమువచ్చువ్రున వర్తింపుము. దైవముపై భారముంచి యిన్నిఁటనే సహించుకొందునుగాక కోరవలసిన దురంత కామచింత నొల్లనని ధైర్యముగా వాక్రుచ్చుటయు నింక నభయంబుల దన యభీప్సితము నెరవేరు వెరవుదోపక యిందుముఖి తోకత్రొక్కిన మన కపు పాముగతిఁ గోపోద్రిక్తమనస్కయై దిగ్గునలేచి గగ్గోలుపెట్టుచూ! అమ్మో! అయ్యో! ఎంతమోసము! ఈకామాంధుఁడు నన్నొంటరిపాటుగా నింత రంతుజేయనుండెనో! ఎవరువారూ! రండు! రక్షింపుఁడు పట్టి శిక్షింపుఁడు. అని రాజభవనమదురునట్లు దీర్ఘవిలాపము లొనర్చుటయు నాయర్ధనురేయి నార్తాలాపములు భయకరిపితాత్ములై రాజభటులొక్కుమ్మడి నాధ్వని వినియున్నచోటునకు వచ్చుటయు నచ్చట దిగ్భ్రమజెంది కాలు చేతులాడక రాజకుమారుఁడు నిలిచియుండెను. అంతయిందుముఖి యాతని రాజభటులకుజూపి! ఓరీ! మీరు దైవమట్లు విచ్చేసి నన్ను గాపాడినారు. లేకున్న నీకండకావరుఁడు నామానప్రాణములు దక్కించియుండునా! ఆహా! మహారాజా! ఈకచ్చెలవ్రాని పాము నిట్లు నాప్రాణమునకుఁ బగపట్టిపోయితివా? వీనిని తగురీతి శిక్షించి బుద్ధిచేర్పకున్న ' తల్లిచెవులు తెంపినవానికి పినతల్లి చెవులొందమా! రాజమాతయన్న కన్నెరుంగనివాడు లోకమువాండ్రనెగ్గనిచ్చునా! వీనిముఖముంగాంచిన సర్వపాపములబ్బును గొనిపొండు. బందీకృతునిగావించి వచ్చెదరా ' ప్రాణములతోనుండును లేదని యశ్రద్ధచేయుదురా రేపు నామరణవృత్తాంతమే మీయిష్టరాజ్యప్రాప్తియగునని గోలుగోలున నేడ్చుఁ బట్టపుదేవినూరడించి రాజభటులు నిర్దోషియనక రాజకుమారునింబట్టి వెంటనే బందీకృతునిం గావించిరి. అప్పుడు దుష్టమత్తకాశిని తన మానము దక్కెంగదాయని హర్షించునట్లు రాజభటులను సత్కరించెను. రాజసింహుఁ డింటికివచ్చునంతలో నీదుర్వార్త చెవినిబడుటయు నాదలియథార్థము నరయుటకై సత్వర

యంతఃపురమునకుంబోయి గాంచెనుగదా యెంతయు చింతాక్రాంతమై
యుండెను. దాసదాసీజనములు దేవేరిచుట్టుమూగి యోదార్చుచుండు
టయు నామె వికలచిత్తయైనట్లు దురంతచింత వెడలబోయుచు మలిన
వస్త్రములగట్టి నృపాలునికట్టెదుట గడుశోచనీయముగా నాపోయెను.
ఆవృద్ధుడు గర్తవ్యమెరుంగక నిజచేలాంచలమున నామెదుఃఖము జల్లు
నాపి నెమ్మదిగా నంకతలమున జేర్చి యుపలాలించుటయు నాయువిద వె
క్కి వెక్కి యేడ్చుచుండెను. దాసీజనములా విన్నవృత్తాంతమంతయు బూ
సగ్రుచ్చినట్లు రాజునకు దెల్పినపిదప నిందుముఖివ్యసనము నటించుచు
లోలోననాతని హృదయముకీగాధ గాఢముద్రితమయ్యెగదాయని నిశ్చ
యించుటయు నిట్లు సమర్థింప మొదలిడెను. ఆర్యా సమస్తభూమీచ
క్రమునేలు భూమీశులజెట్టబట్టియు బతివ్రతాత్త్వమునకద్వితీయయని
ఖ్యాతిగన్న కులోద్భవసన్న పేరు పెంపునగర్వించు నామానప్రాణములు
కన్నకుమారుని హస్తగతమయినది మహారాజా కాకిపిల్ల కాకికిముద్దుగ
దా మనదేకదాయని యింటిదీపము ముద్దుగన్న కలకండన!
రాజసేవకులా నడురేయి యజాగ్రత్తగానున్న నాపాట్లు భగవంతున
కెరుక శుద్ధాంతకాంతాజనంబులతో అహో కలికాలమహిమ నోరాడ
కున్న — తల్లికంటె తల్లితో నాతమహాస్యమా! రాజా! నీపుత్రునిజాగ్ర
త్తపెట్టినబాగు. నేనురంతనై పంబువురినోళ్ళలోపడి యవమానమున
బ్రతుకుటకంటె నీచర్య మీముఖస్తమొనర్చునందాక ప్రాణము లుగ్గ
బట్టియుంటిని — కాదన్న నీకాః జన్మకే లేనివిచారమేల? అనిప్రాణత్యా
గమొనర్చుకో సంసిద్ధమైనట్లు ప్రకటించుటయు రాజూగార్చి అన్నుల
మిన్నా సేవకులామందబుద్ధి నిదే నీమ్రోలకు దెత్తురు. కండకావరముదీర
నట్లు శిక్షింతుజూడుమని రాజకుమారునిరప్పించుటయు నాతడువిచార
గ్రస్తుడై యుండుటయు జనకుడు తీవ్రముగామందలించి ఓయీ! మా
తృద్రోహబుద్ధి విదురంతసంజాతుడవు గావుననే తల్లింజంపిపుట్టితివి.

దైవవంచనకు జాలక సజీవయగు నీయిల్లాలిని నామోహితసిట్టి కాముం
ధతకు బోయిన దుష్కృతమున కెంతయైన పరలోకనరకమందునే యు
న్నది. రాజపుత్రుండవగుటయు గన్నకడుపుగుటయు నిన్ను వధించుట
యిక్కెంత కతనముని లోకాశేషము నాదుర్బుద్ధినిగూర్చి పరిపరివిధ
ముల దలపోయుటయు జీవహింసజేయుట మహాపాదిత్యమునినన్ను నిన్ను
తుదముట్టింపనైతిని అయిన నీవీ రాజ్యమువీడి దవ్వులనెందేని తలదా
చికొని సిగ్గుపడువున పగముచచ్చి బ్రదుకుమనుటయు నారాజకు
మారుడు నెమ్మనమున నాహా! ఈచెడిపెయెంతదురంతమైన పన్నా
గమెత్తినది. నిజమునిలకడపై తేలును. దీనిగర్వపాపియశ్చిత్తమునకా
పరమేష్ఠి దలంపకమానడు. నేనేమిమాలోడ్డిని గ్రహింపనేర్తును. ఈ
తడువృద్ధుడుగాన నాయెలనాగ మాటాడకున్నమన సీయడు. పాప
ము. అయిననీసర్వపాపపుణ్యముల కీశ్వరుండీ యుత్తరవాదియని తలం
చి తండ్రిని తల్లింగాంచి సెగాలుబోయి సెలవుగొని మన్నింపవేడి
వెంటనేయా రాజ్యమునువదలి ఘోరారణ్యాలంగూర్చి పోవుచుండెను.
కాననసీమల గ్రుమ్మరి విసిగి యొకపర్ణశాలంజేరుకొనంగా నచ్చట నొక
మహాముని సమాధిలోనుండెను. కమలాదుండాముని వేగునంత పన్వాత
మచ్చటనే ఫలపుష్పముల నిర్మలోదకముల గ్రహించి వేచియుండెను.
ఇంతలో తపస్సు పూర్తియగుటయు నాదివ్యాత్ముండు గనువిచ్చి
చూచెంగదా యెట్టయెదుట ఫలహారములతో గడు దీనముదోచు
దివ్యసుందర పురుష విగ్రహము దృష్టిగోచరమయ్యెను. అంత వశి
ష్ఠ మహాముని రాజయోగియాట నాబాలకుని భావిచిహ్నములు తన
దివ్యదృష్టివల్ల గ్రహించి ప్రకాశముగానిట్లనియె. రాజపుత్రా! లో
కాపవాదమున కింత వేదింపనేల? ఇంటిదొంగ నీశ్వరుడైన బట్టలేడు
గదా తల్లి విషముంబెట్టిన తండ్రి గర్హించినమనుట మస్తరమేయగును.
దైవాధీనంజగత్సర్వంకదా! అఖిలభూమీతల మనుభవింప నొక్క

నృపాలుండే యర్థుండైన భూమి చాపచుట్టగా నెత్తిపైం బెట్టుకో ని
మ్ము యాచకులకా బండమాత్రస్థలమునం గృతార్థంబొందమే! కావున
భాగ్యభోగ్యము నకై చింత మానుకొందువా సర్వరాజ్యభోగముల నేల
పాలుజేసి యీశ్వరతత్వమే శరణ్యముగా నేలు నాపాలుజేకొని నాప్రియ
శిష్యుండవుగమ్ము. అని సెలవిచ్చుటయు నామహామునికి నమస్కరించి
కమలాకరుండు దేవా! నాస్వృత్తాంతమెల్ల భవదీయులకు విశదమే! కా
వున సంసారక్లేశములు బాసి పరమార్థమబ్బు తెర వుపదేశించ నన్ను
తమింజేయుండని ప్రార్థించుటయు నమ్మహాముని బాలకా! మంచి దారి
లోనికే వచ్చితివి. నీకోరినట్లు సంపూర్ణతను గూర్చి విశదీకరింతును. సావ
ధాన్యుండవయితివా లోకగోష్ఠియెల్ల నీహృదయసీమ నలంకరించియుం
డును. ఈవస్తుమయ ప్రపంచమంతయు నాశాపూరితమైనందున చింతా
పర్యవసానము తారుతమ్య విభేదములెల్ల క్లేశదాయకమైనవి. లింగభేద
ము లోకమాయ. రాజ్యోపభోగంబులు ప్రాణమురనాములోక
నటన నిత్యసిద్ధమగు నీశ్వరుని చిద్విలాసమే యీప్రకృతికి విద్యుచ్ఛ
క్తి సచ్చి యందలి జీవరాసుల నెక్కించి దిగించు తెరబొమ్మవలె నున్న
దీ జగన్నాటకము. మనమెల్లరు నటించు పాత్రలముగదా! కాని మన
తత్వమా యీశ్వరునాగ్రహమగు బిందురూపమని గుర్తింపవలయు.
ఆపరమాణువు స్థూలకాయమునంజేరి యిచ్చవచ్చిన మాయామాగురుల
బడ తెగవెరుంగక మహోపద్రవము లందుచుండుటయే చావుపుట్టుక
లైనవి. జ్ఞానాత్మస్థావరమగు నీశ్వరత్వముచిద్రూపమని నిశ్చయించి దా
సని భక్తిజ్ఞాన వైరాగ్యముల నాయోగమూసల పరితప్తమొనరించి
తుదకు నీశ్వరానుగ్రహమగు తొల్లి విగ్రహమునే పొంది మోక్షమని
పించుకొనుచున్నది. ఈశ్వరమానవాక్యైక సమాధియే యచలపూర్ణ
మైనది. దీనిని గ్రహించిన నీవు సకలనిగమాంతవేది వైతివి. అనుట
యు గమలాకరుండు వశిష్ఠమహాముని ప్రబోధకు హర్షించి మిగుల

బ్రిస్తుతించెను. అంత నమ్మహాముని వత్సా! పైనుదాహృతమైనది.
పరమార్థసిద్ధి. ఇప్పుడొక ప్రాణవిద్య ననుగ్రహించుచున్నాను.
ఇది సిద్ధాత్ములకుఁగాని యొసంగఁబడదు. నీవసంపూర్ణుడవైతివా. అందుకు
తార్కారణా నీవిద్య గ్రహించితీరును! దీనినే ‘మృతసంజీవిని’ అందు
రు. పుత్రా! నీదైవతాత్పర్యమున నిది మృతులనపహితము సజీవులఁ
జేయు మహాప్రభావమున్నది. ఇది పరోపకారార్థమైన పరమహంస
క్రియ దీని నీయిష్టముచొప్పున నన్వనియోగమొనర్చి నాపేరు వన్నెకు
దెత్తువుగాకని యాశీర్వదించి పంపివేసెను
కమలాకరుండచ్చోటు కదలి పాదచారియై బహుదూరమేగు నప్పటికొక
పురబాహ్యప్రదేశమున గ్రామస్థులెల్లరు స్మశానవాటిలోఁజేరి యొకకాం
తమిస్నపైఁబడి బహుశోకించుచుండిరి. ఆతడచ్చటివారిని దర్యాప్తుచేసి
విచారింపగా వారిట్లనిరి. అయ్యా యీమె రాజకన్యక దైవవశమున హఠా
త్తుగా మరణించియున్నది. అకాలమరణమునకుఁ దాళజాలక విలపించు
చున్నాము. జాతస్యమరణం ధ్రువమింకెంతసేపు విచారించి లాభమేమని
యదేమహాగ్నిహోత్రముఁ జేసినారము. ఆహా మాన్యపాలునితోపా
టు యాకునపహితమెట్టి దుర్విచారమాసన్నమైనది. దైవమా మనియుం
దరొక్క పెట్టున గూడి పెద్దయెలుంగున విచారించుచున్నారు. కమలా
కరుండంత సంతృప్తినొందక వయోవృద్ధుగానుండి నేలకువ్రాలి పొర్లు
రాజపుంగవునింగాంచి అయ్యా! ఏలవిచారింతురు ఇందలివృత్తాంతము
నాంతముగా వినియింపుడని వేడనేమ్చవాగలేగాక ప్రత్యుత్తరమీయరే
ఏడ్చిబ్రదికించువచ్చైనను కానిందు. నేనపహాస్యకాడనని మిన్న
కుందురు నాదారినిపోదును. అసనిశ్చయార్థమున రొక్కాయించ పల్కు
టయు నమ్మహారాజిట్లనియెను. ఆర్యా మీరెవ్వరో మహానుభావులగు
టనిర్వివాదాంశము. దైవాదేశమున మానోగులుగాపి మమ్ముద్ధరింప
నిచ్చట ప్రత్యక్షమైనమహానుభావసంపూర్ణులుగావున నీవృత్తాంతమాల

కింతురుగాక నేనీమాయావంతికాపట్నము నేలు మయూరధ్వజుడను ఈ మృతయైనది నాయేకపుత్రిక పుష్పలత నేను సంతానహీనుండనై బహుకాలతపమున యిలవేల్పు నారాధించుటయు నెట్టకేలకు కామేశ్వరిప్రత్యక్షమై మహారాజా నీకొకపుత్రిక వరమిచ్చుచున్నాను. కాని యామె పెండ్లిప్రాయమునచ్చువరకు జీవించును అంతకుమున్నె మెను వరింపనెంచు నాతండిష్టపడి యగ్నిప్రవేశమొనర్చిన యామెబ్రదుకును. అనివారిసి యంతర్థానమయ్యెను. ఈపుష్పలతకుగండకాలము వచ్చిమరణించెను. రాజకుమారా పరోపకారమునకై యింతస్వార్థత్యాగమొనర్చు దాతలెందేని గలరా ఆయత్నము వృధకదాయని నిరాశచే నిట్లు కడుపుబట్టజాలక విలపించుచున్నాము. కర్తవ్యమేమయిన సెలవిచ్చి మమ్ముకృతార్థులంజేతువుగాకని కన్నీరుమున్నీరుగా విలపించునావృద్ధనృపాలునిగాంచి మదిగదరికమలాకరుండిట్లనియె. మహారాజా ఈశ్వరార్థము వృధకాదు. కామేశ్వరీవరప్రసాదము వంతుననే నీగుండము జొచ్చి యీముద్దులాడిందికించెదంగాక అనుటయు నందరు పరిపరివిధముల వద్దువద్దని మందలించిరి. కొందరీవెడగుమాటలేల అని యుపహాస్యముకూడాచేసిరి, అంతకమలాకరుండో యల్పమతులారా! ఈతుచ్ఛప్రాణములింత బెల్లమనుకొందురా! ఉత్తరక్షణమెట్లో తెలియకయుట్టి కెగురలేనమ్మస్వర్గమునకెగురునట్లింత ప్రాణములు బిగిబట్టియున్నారు నేనిరరక్షకుండను. నాప్రాణములు తృణప్రాయములుగదా మీరు మాత్రిముట్టికట్టుకొని వ్రేలాడుదురు. నేనల్పమతినిగావున నీయబలారత్నమువలె చప్పగా చచ్చిపడియుందును. మీరుజీవితాశగల్గి నాకై మాత్రము విచారింపవద్దుజుండీ అనిచూపరులనుందలించి నిజతత్త్వార్థపుగ్రాపుగా నాచితికి మృతకళేబరమునకు ముమ్మారుప్రదక్షిణమొనర్చి యగ్నిప్రవేశమొనర్పబోవునట్లు వశిష్ఠప్రోక్తమగు మృతసంజీవినీ మహామంత్రముపశ్చరణచేయుచున్నంతలోనగ్నిచప్పచల్లారినది.

రాచకుమారుండగ్నిప్రవేశమునం జెక్కుచెదర లేదు. చూపరులకు నాశ్చర్యములగునట్లు పుష్పలత దీర్ఘనిద్రనుండి యిట్లు దిగాలున కన్నులు నులుపుకొంచు లేచి యావిచారగ్రస్తమగు జనసమ్మర్దము, పీనుగుల వెంటయగు శ్మశానవాటి, హేమవస్తునంకులము, మృతార్తనాదములు ఒక్కపెట్టున ఘోరనరకానుభవమట్లు గాంచి భయసంభ్రమాక్రాంత వికలచిత్తయై నిట్టూర్పువిడిచి నిర్ఘాంతముగా దిలకించుచుండెను. కామేశ్వరీదేవి యంత ప్రత్యక్షమై వారెల్ల రానందించునట్లు వక్కాణించెను. ఓయీ! రాజకుమారా! కమలాకరా! నీవు విశుద్ధాత్ముండవు. నీమాతృద్రోహాపనింద యీయగ్నిప్రవేశమున మొదలంట దగ్ధమొందెను. ఇంక లేచి యీనావర ప్రసాదినిని. వివాహమాడి పుణ్యమునంబొమ్ము' అని యశరీరవాణితో బల్కి యదృశ్యమయ్యెను. దేవియాజ్ఞానుసారముగా కమలాకరుండు పరిజనశ్వశుర సహితముగా పుష్పవల్లితోంగూడి యుజ్జయినీరాజ్యమును గూర్చి నత్వరించి పోవుచుండెను.

ఉభయతారకమగు నీకథాభిధానమో పార్థా విన్న వ్రాసిన వారి కిహపరసౌఖ్యములు గలుగునుసుమ్మా! అని వక్కాణించునంతలో నడురేయి యగుటయు నరనారాయణులు. నిద్రాముద్రితనేత్రులై మృదుతల్పమున సుఖమునంజేరి హాయిగా మైమరచి పన్నుండిరి.

ఖాండవవన వినాశనము



మ॥ ఘనధూమధ్వజ దహ్యమానలవలీ కర్పూర పున్నాగచం
దన కాలాగురు సల్లకీతరుల యుద్యద్ధూమ ధూపానువా
సనలొప్పెంసుర భీకృతంబులగుచుం సక్రీడమానుమ్మృతా
శనవిద్యాధర సద్విమానవితతుల్ సావిత్రి వర్త్మంబునన్॥

అట్లు పదుమూఁడు దివ్యదినంబులు వైరాగ్యోద్బోధనలతో న. నారాయణుల పూర్వగాథా వినోద మందుటయు నంత శ్రీకృష్ణ పరమాత్మ పార్థునితో! నోయీ! ధనంజయ ఇష్టాగోష్ఠులతో యుగంబులు క్షణంబులుగా జెల్లెను. వృద్ధులగు మదీయ జననీజనకులు గోపాలురు శుద్ధాంతకాంతాజనంబు నాయశ్రద్ధ నన్యథా భావింతురు ఇచ్చట నింక జాగుజేయుటయు భావ్యముగాదు. ఈసమీపముననే యింద్రుని యుద్యానవాటీ ప్రదేశమున్నది. అందు హాయిగా విహరించి వత్తము రమ్ము. అని ప్రోత్సహించి విలాసార్థము పోవుచున్నంతలో వారిరువురకు నొక వృద్ధబ్రాహ్మణుండెదురై కుశలప్రశ్నలనడిగి విశేషములు వక్కాణించి యాశీర్వదించి యిట్లనియె. ఓక్షాత్రపుంగవులారా! ఆర్తత్రాణ పరాయణులారా! ఈమధ్య యజ్ఞయాగాదులన హోమినై మితిమీరిన ఘృతముగ్రోలి యజీర్ణవ్యాధిగ్రస్తుండనై యున్నారు. లోకసామాన్యములగు నెల్ల మందులు వాడి విసిగియుంటిని. ఈసమీపారణ్యమొక యోషధీనిలయమని విని నారోగ నివృత్తి యగునని నిశ్చయించి వచ్చియున్నాను. కావున నోపు బలవంతులెట్లయిన నిందలి యోషధీ నికరము సంగ్రహించి నావైద్యమున గీర్తికాములయి నాప్రాణరక్షణ మొనర్చిన పుణ్యమునంబోవరే!

అని బహువిధముల నర్థింపనారంభించుటయు దివ్యజ్ఞానియు బరాత్పరుండునగు శ్రీకృష్ణుండాతండు వహ్నిదగ్ధుండుగా గ్రహించి ఓయీ మా కడనౌషధమున్న ననుపానము నీయదేకదా కావున జంకేల అభయహస్తమిచ్చుచున్నాము. ఈవనమున నీయిచ్చవచ్చిన వనమూలికలనమూలముగ గ్రహించి నీయజీర్ణరోగము బాపుకొమ్మని యనుజ్ఞనిచ్చునంతలో దైవమా యావిధానమున వహ్నిరాజి ఖాండవవనమెల్ల నల్పకాలములోనే దగ్ధమగుచుండెను. అనేకమగు దివ్యమైన యోషధీనికరమ్ముల సుగంధవానలు భూనభోవ్యాప్తమై యాకాశమండలమున గొప్పపొగ మేఘముగ్రమ్మి పట్టపగలు చిమ్మచీకటులమధ్య పట్టపగలు చుక్కలు గానబడజొచ్చెను. వనపాలురా యగ్నిప్రాబల్యమునకోర్వలేక యింద్రునితో మొరపెట్టుటయు నతండు పుష్కలావర్తమేఘముల నాదవానలముపై విడిచెను. అంతనగ్నిహోత్రుండలిగి విశ్వరూపముందాల్చి తన్నుగాపాడుచున్న నర్జునునకు శ్వేతాశ్వములను శ్రీకృష్ణునకు శంఖచక్రములను బహూకరించి ముందుకంటెరెట్టించిన బలంబున ఖాండవవనమంతయు బగ్గముపాలొనర్చుచుండెనేగాని జలబిందువొక్కటైనా సమీపింపదయ్యెను. శ్రీకృష్ణార్జునులిద్దరు బాసటయైయుంటయునగ్నిదేవుడు ప్రబలాట్టహాసముఖాండవముదహించి నేలమట్టము జేయుటయు పుష్కలావర్తమేఘములువర్షించియార్పలేకుండుటయుసప్తజలంధరంబులునాయగ్ని ధాటకోర్వజాలకబ్రదుకుజీవుడాయని ప్రాణముదక్కించుకొని పలాయనమగుటయు నింద్రుడీశ్వరసంకల్పితముగానెంచి స్వయముగావిమానారూఢుడై వచ్చి చూచుటయు శ్రీకృష్ణార్జునులు నగ్నిదేవుండునుత్రిమూర్తులట్లు దృష్టిగోచరమయిరి. ఇంద్రుండుసహితమా మువ్వురి ప్రజ్ఞావిశేషంబులకిచ్చమెచ్చి నమస్కరించి పుత్రుండగు నర్జునునాశీర్వదించి కోరినవరంబిచ్చి పరమదైవతముల యాజ్ఞానుసారముగానింద్రుండుతిరిగి దైవతాలోకమునకుపోయెను. నరనారాయణులు యపూర్వా

ద్వితీయ సాహాయ్యమున కగ్నిహోత్రుడు బహుమానపురస్సరముగా బహువందనములాచరించి సూర్యభగవానునితో సంతర్హితుండయ్యెను. నరనారాయణులిద్దరు జూచిరమ్మన్న కాల్చినచ్చినట్లు అయినదని యొకరొకరిహాస్యములాడుచు నిందప్రస్థపురముజేరి యీవృత్తాంతము ధర్మరాజాదులకింటికడ వినేదించివారి చున్నలకుపాత్రులైరి. కృష్ణభగవానుండాగేయి వారితోగూడి యిష్టాగోష్టి సల్పి సంతుష్టుడై సాపంతి నియిష్టభోజన పరితృప్తుండై యాతిథ్యసత్కారములకు సంప్రీతుండైన పిమ్మట పంచపాండవులయు దేవేంద్రుడు ద్రౌపదీ సుభద్రలయు యోగక్షేమానంతరము భయకుశలోపరి సెలవుగొని ద్వారకాపురింజేసి వారి క్షేమసమాచారములెల్ల పూసగ్రుచ్చినట్లు దేవకీవసుదేవులకు నన్న బలరామునకు నష్టభార్యలకు విన్నవించుటయు బుత్రమిత్రభాతృమాతృభారాబంధుగణమెల్ల శ్రీమన్నారాయణుని యపూర్వదయా సంబంధమునకెల్ల బహుధాశ్లాఘించిరి. అవ్విధముగా సకలబంధుమానన సమానాదరణీయుండై శ్రీమన్నారాయణుండు శ్రీరుక్మిణీ సత్యభామల తోడను, రాధారమణితోడను, గోగోపవర్గములతోడనుగూడి సుఖలీలలం దేలుచు నెల్లరచే నగ్రపూజా సత్కారములందు చుండెను.

సంపూర్ణము.

శ్రీ ప్రభాసీ ప్రెస్, రాజమండ్రి.

తమ్మారావు అండ్ సన్సువారి కొన్నిప్రచురణములు.

బసవపురాణం	2	0	0	ప్రభులింగలీల	1	0	0
చెన్నబసవపురాణం	1	0	0	సానందోపాఖ్యానం	1	0	0
బ్రహ్మోత్తరఖండం	1	0	0	స్కాందపురాణం	2	0	0

—: కథలు :—

భట్టివిక్రమార్కునికథలు	1	0	0	శుకసప్తతికథలు	0	4	0
డిటో చిన్నది	0	8	0	గులోబకావలికథలు	0	8	0
మహాభక్తవిజయం	0	8	0	పన్నెండురాజులకథలు	0	8	0
మహాపతివ్రతకథలు	0	8	0	అరేబియానైట్సుకథలు	0	8	0

—: నాటకములు :—

సంగీతసావిత్రి	0	12	0	జయంతజయపాల	0	12	0
సంగీతకృష్ణలీల	0	12	0	లంకాదహనం	0	8	0
సంగీతహరిశ్చంద్ర	0	12	0	కాంతామణి	0	12	0
శ్రీకృష్ణతులాభారం	0	12	0	పద్మవ్యూహం	0	12	0

—: చరిత్రలు :—

మహాకవి కాళిదాస్	1	4	0	శ్రీనాధచరిత్ర	0	12	0
భోజకాళిదాస్	1	0	0	తెనాలిరామలింగచరిత్ర	0	12	0
శ్రీరామవనవాసం	0	12	0	వేములవాడ భీమకవి	0	12	0
పాండవాజ్ఞాతవాసం	0	12	0	బమ్మెరపోతరాజుచరిత్ర	0	12	0

వలయువారు: **కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,**

సంస్కృతాంధ్ర బుక్కుడిపో, **రాజమండ్రి.**

14293